289

విశ్వసాహిత్యమాల ౩౨

ప్రతీకార జ్వాలలు

(వి. పావెలెంకో.)



విశ్వసాహిత్యమాల
ముంగండ (వయా) అంబాజీపేట,
తూర్పుగోదావరిజిల్లా.

అనువాదం
కృష్ణమోహన్.

అవంతీప్రెస్, ముంగండ.

సెప్టెంబరు 1943

వెల ౧_౨ అణాలు.

అక్టోబరు నెల. రాత్రి చాలపొద్దుపోయింది. మార్గస్థుడొకడు 'యెమిలోవ్కా' పరిసరారణ్యంలోని అడవికాపలాదారు యింటితలుపు తట్టేడు. అంత రాత్రివేళ సాధారణంగా యితరులెవరూ అక్కడికివచ్చే అలవాటు లేకపోవడంచేత లోపలనుంచి వెంటనే సమాధానం రాలేదు. కాని ఆ తలుపు తట్టడం, దగ్గరలోనేవున్న కుక్క మొరగడంవరస చూస్తే ఆ మార్గస్థుడు ఆ ప్రాంతానికిపరిచయస్థుడులాగే తోస్తుంది. అడవికాపలాదారు తుపాకీకోసం తడుముకుంటూ నెమ్మదిగా తలుపుదగ్గిరికి వచ్చేడు.

" ఎవరువారు ? "

" నాన్నా, తలుపుతియ్యి. నేను, పావెల్ని "

" ఎక్కడనుంచి వస్తున్నావు ? " అన్నాడు అడవికాపలాదారు లోపలినుంచి తలుపుతియ్యకుండానే.

" జైలులోనుంచి తప్పించుకుని వస్తున్నాను నాన్నా. ముందు తలుపు తియ్యి. మంచులోతడిసి ముద్దయిపోయేను " అన్నాడు పావెల్.

తండ్రి తలుపుతీసేడు.

" పిశాచంలా నిశిరాత్రిలు తిరగడం కట్టిపెట్టు. ఎవరో అనుకుని కంగారుపడ్డాను " అన్నాడు కొడుకు లోపలికివస్తూంటే.

చలిగాలి రయ్యిమని లోపలికివచ్చింది. పావెల్ చీకట్లో బల్లదగ్గిరికి తడుముకుంటూ వెళుతూ " క్లాకెట్ కాకుండా యింత చీకటిగావుంది నాన్నా ! దీపం వెలిగించు పనివుంది " అన్నాడు.

" ఆఖరి కేసు విషయం మానుకోకూడదు ! "

"అబ్బా! ఎంత తొందరగా తెముల్చుకొంటే అంత మంచిది. పోనివ్వు"

"ఏమైనా చిక్కుల్లో పడ్డామా ?"

"ఆ — అటువంటిదే జరిగింది. నీచేత వాళ్ళ కొంపంతా దిగజారిపోయింది. కోడార్ — ఏమైనావుంటారా ! ఎవరూ వచ్చి మాకు మనసుకైనా ఏమీ చెప్పలేరా?"

"ఎవరో నలుగురు ఈ న్యాయ యుద్ధంలోకి చేరమంటూ నన్ను దోవ సాగించమన్నారు. చూపిస్తాను అంతే. ఇంక దూరమూ రాలేను"

"యుద్ధానికా! వాళ్ళవెనక నువ్వు, నేను కూడా యిప్పుడు అక్కడికే వెళ్ళాలి" పావెల్ బూట్లు విప్పుతూ ఒక్క నిట్టూర్పు విడిచేడు.

అడవికాపలావాడు చిన్న దీపం వెలిగించేడు. "కొంచెం టీ తాగుతావా ! నటాలియాను పిలుస్తాను"

"వొద్దు లేపకు. నీతో మాట్లాడాలి" పావెల్ కోటు, గుడ్డలు అన్నీ తీసేసి నిలుచున్నాడు. 23 సం॥లు వుంటాయి. పొడుగు మనిషి. పల్చటి గడ్డం పెరిగిపోయివుంది.

మంచి పొడ్డు — పొడుగుగా, కండలుతిరిగివున్న అడవికాపలావాడు పెద్ద కొడుకుని ఏకాగ్రతగా పరిశీలనగా చూస్తూ నిలబడ్డాడు.

"నాన్నా ! మనం ప్రమాదంలో చిక్కుకున్నాము" అన్నాడు పావెల్ పళ్ళు కొరుకుతూ. "అలెగ్జాండర్ ఇవానొవిచ్ కొలోట్విన్ చచ్చిపోయేడు"

"కొలోట్విన్ ! అలెగ్జాండర్ ఇవానొవిచ్ !" అన్నాడు అడవి కాపలావాడు ఆశ్చర్యంగా. అటువంటివాడు చావడం అసంభవం అన్నట్లు.

"మైకేల్ ఇవానొవిచ్ సిప్నికోవ్, నికోలాయ్ బోష్నికోవ్‌లు కూడా పోయేరు. కర్నోవ్ మాత్రం జర్మనుల చేతుల్లోనుంచి ఎల్లాగో తప్పించుకుని పారిపోయివచ్చేడు"

"అల్లాంటివాడు పోయినా యిబ్బందిలేదు. పాపం ఆ ముగ్గురు పోవడమే విచారకరమైన విషయం. నీ విషయం ఏమిటి ! వాళ్ళతోపాటు నువ్వు కూడా యుద్ధంచేసేవా ! అదంతా స్వయంగా చూసేవా నువ్వు !"

సొరోకిన్ శెలవిచ్చేశాడు.

"మేమందరం వున్నాము. ఇక్కడ మొత్తం 40 మందికి 15 మందిం మాత్రం మిగిలేము. ఎవరికి తోచిన దారిన వాళ్ళం పారిపోయి వచ్చేము. గ్రామాలా దేశ ప్రదేశం అంతా కలుసుకుంటాము"

"ఇప్పుడు కెప్టెను ఎవరు?"

"పారిపోయి రావడానికి కెప్టెను ఎందుకు? అయినా... బుర్లాక్ కెప్టెను అనుకోండి"

"బుర్లాక్ కెప్టెనా ఇప్పుడు!" అని అడవి కాపలాదారు ఆశ్చర్యంగా అడిగేడు.

"హాఁ......పటాకులు పేలిన చప్పుళ్ళు వచ్చాయి......ఆ గ్రామానికి ఇవ మోసిని ఎక్కడ పాతిపెట్టేరు?"

"పాతిపెట్టడానికి వ్యవధి ఏది! ఇక్కడే విడిచిపెట్టి వచ్చేము"

"ఆ...ఏమిటి! బ్రతికుండగానే జర్మనుల చేతుల్లో వదిలేసి వచ్చేసేరా!"

"అంతా కాదు అతను చచ్చిపోయేడన్నాను. అంతే కాని నేను చూడలేదు" అన్నాడు పావెల్.

అడవి కాపలాదారు కనుబొమలింకా ముడిపడిపోయేయి.

"ఈ ప్రదేశం మనం వదిలెయ్యాలి. ఉక్రైన్ సైన్యాలలోనుంచి దారి చేసుకుని రష్యాలో మన సైన్యాన్ని కలుసుకోవాలి. ఇంక యిక్కడ నిలబడటం అసంభవం" అన్నాడు కొడుకు.

"ఎవరు చెప్పేరు మనం యిక్కడనుంచి పారిపోవాలని!" కొడుకుని బాగా కనిపించడానికి అడవి కాపలాదారు దీపం పెద్దదిచేసేడు. "ఏమైనా అడ్డువచ్చిందా?"

"జర్మనులు వచ్చి పట్టుకుంటారు. ఇక్కడినుంచి వెంటనే పారిపోకపోతే. బోగ్డాన్‌ని, పెట్రీకోవ్‌ని పట్టుకుని నానాహింసలు పెట్టేరు. అతని వాత కుళికోవ్ పనిపడుతుంది. అదృష్టవశాత్తూ అతను పారిపోయేడు కాని"

" అయితే జర్మనులు కూపీ లాగేరంటావా ! "

" నిస్సందేహంగా "

" ఛీ...నోరుముయ్యి " అడవికాఫలాదారు బల్లమీద గుద్దేడు. కొత్తోస్టేవ్ రహస్యం అంతా చెబుతాడా ! నువ్వు ఏం మాట్లాడుతున్నావో ఎరుగుదువా ! "

" నాన్నా ! చెప్పడంలో ఆశ్చర్యం ఏముంది! " అన్నాడుపావెల్ సక్కచూపులుచూస్తూ. " అతడుకాకపోతే ఇంకొకడు చెబుతాడు. జర్మనుల చేతిలోపడ్డాక ఎల్లాంటివాడైనాసర్లే చెప్పితీరవలసిందే. వాళ్ళు ఏ క్షణంలో వచ్చినారావచ్చు. నాన్నా ! నామాట అంత చులకనగా తోసెయ్యకు. ఫిన్నుల్ని 'స్టరయా రుస్సా' కి తీసుకువచ్చేరనికూడా తెలిసింది... రెండువేలమందిని......అడవుల్లోపుట్టి పెరిగి ఆదోవలన్నీ క్షుణ్ణంగా తెలిసినవాళ్ళు. అల్లాంటివాళ్ళనుంచి దొరకకుండగా తప్పించుకోవడం అసంభవం "

" అయితే మనం ఇక్కడనుంచి వెళ్ళిపోవాలన్నది ఆజ్ఞా లేక నీబుద్ధికి తోచిందా ? "

' కమేండరుహోదాతో ఈఆజ్ఞను శుఖోవ్ యిచ్చేడు. 15 గురు మందితో మనం ఇంకా ఏదో గొరిల్లాయుద్ధం చేస్తామనుకోవడం వెర్రి. అందుకోసం ఈ విషయం నీకు తెలియజెయడానికి ముందుగావచ్చేను. మనం యింకా ఈ సామానుఅంతా సర్దుకోవాలి. ఏ రహస్యపుగొదాములు రెండు తెరిచి కావలసిన ఆహారపదార్థాలన్నీ తీసుకునిపోదాం "

" నన్నుకూడా రమ్మని ఆహ్వానిస్తున్నావన్నమాట నీతో "

" అన్నమాటే ; నువ్వు ఒక్కడవు వుండి ఏమిచెయ్యకలవు "

" దీనికి నిన్ను కాదు అనవలసింది. అగస్త్యోవ్ నాకంటపడనీ చెబుతాను. వెనవెని గడ్డంపట్టుకు దుమాడించి అడుగుతాను. ఇల్లాంటి నిశ్చయం చేసేనందుకు "

" అల్లా ఉద్రేకపడటానికి నీకు హక్కు లేదు. ఇప్పటికి శుఖోవే కమేండరు. కర్తవ్యనిర్వహణకి ముందు అలా విశ్రాంతిదాం "

"ఆ వెధవ కమేండరా! ఎవడురా వాణ్ణి కమేండరుగా చేసినవాడు! అల్లాంటి కమేండర్లని ముడ్డిమీద రెండుతన్ని మెడపట్టుకుని గెంటెయ్యాలి"

"చాలా దురుసుగా మాట్లాడుతున్నావు నాన్నా నువ్వు" అంటూ తలెత్తి అకస్మాత్తుగా ఏదోధ్వని సన్నది వినసాగేడు. వంటయింటివైపునుంచి బర బర మను చప్పుడు వినబడింది.

"ఎవరువారు, నటాలియా?"

"ఆ"

"ఇలారా, నీతో కొంచెం మాట్లాడాలి"

తెర పక్కకి తొలగించి, పొడుగుపాటి అందమైన యువతి బయటికి వచ్చి నిలబడింది. ముఖంలో కోపం పరిస్ఫుటం అవుతూంది. కాని ఉడికూడా ముఖానికొక విరోధాంకం యిచ్చింది.

"నటాలియా! ఇలారా. భర్తచేతులే యిక్కడ సిగ్గుపడటానికి" అన్నాడు ఆమె సోదరుడు పావెల్.

"బట్టలు వేసుకోలేదు. ఏదో మాట్లాడాలన్నావు ఏమిటది! ఇక్కడికే విని స్తుంది చెప్పు ఏమిటో" అంది ఆమె నిర్లక్ష్యంగా పైమీదనుంచి జారిపోతూన్న శాలువ దగ్గరగా తీసుకుంటూ.

"మరేమీ లేదులే. ఆర్కాడీ పావ్లొవిచ్ శుఖోవ్ నిన్ను ప్రేమించేడు. పెళ్ళిచేసుకుంటా నని నీతో చెప్పమన్నాడు".

"ఇప్పుడు మనం అనుకున్న శుఖోవే కదూ?" అని అడిగేడు ఆపని కాపలావాడు అనుమానంగా.

"ఆ—అతడు. ఏం—అలా అడిగేవు? అతనికి కావలసినంత డబ్బు వుంది. దేనికీ లోటులేదు. ఈ జన్మభూమిన్యాయాల్ని తప్పించుకుని మన సైనిక పటాలవెనక్కి వెళ్ళిపోతాము. అక్కడ అతను సగౌరవం చేస్తారు. కొంత కాలం సెలవుతీసుకుని నటాలియాతోగూడా మాస్కో వెడతాను. అక్కడ మన నటాలియా దర్జాగా హోటళ్ళలో తింటూ, సినిమాలుచూస్తూ సుఖంగా బ్రతకొచ్చు" అని పావెల్ పకపకానవ్వేడు, ఏదో గొప్పగామాట్లాడేడే. మకొని.

"ఏమంటావు, నటాలియా!" అన్నాడు ఆమె తండ్రి. "శఖోవ్ మీద నీకు యిష్టమేనా!"

నటాలియా మాట్లాడలేదు. తండ్రీ, కొడుకు నిశ్శబ్దంగా ఎదురు చూస్తున్నారు, సమాధానంకోసం.

"నేను ఎక్కడికీ వెళ్ళదలుచుకోలేదు. శఖోవ్ మీద నాకు ప్రేమ లేదని నేను యిదివరకే చెప్పేను నీతో. నేను ఇంకొకర్ని ప్రేమించేను. అతనికోసం ఎదురుచూస్తున్నాను. నా ప్రేమంతా ధ్వంసం అయిపోయింది. ఇక్కడినుంచి నేను యెక్కడికీ వెళ్ళను. వెళ్ళిపోతే అతడు ఎక్కడున్నా వెతుకుతాడు, నాకోసం" అంది ఆమె.

"నీకోసం వేగంగా దేవత!" పావెల్ ఆమె మాటలకి వ్యంగ్యంగా అడ్డువచ్చేడు. "నీ అందంచూసి గొడ్డలిపెట్టులా వుంది!" తన తండ్రికేసి తిరిగి మళ్ళీ అందుకున్నాడు.

"మొన్న వసంతకాలంలో యిక్కడికి వస్తుండేవాడు, వాడేనా? వాణ్ణిగురించి చాలా నే సమాలోచించి ధ్యం జరుతుంది. జర్మనులు ఆనాడే ఆ ముఠాను స్వాధీనం చేసేరు. ఒక్కమనిషి కొడుకైనా, ఆఖరికి ఒక్కకుర్రం కూడా బ్రతికి బయటపడలేదు. వాడు తిరిగి రావడం అసంభవం."

"పరిస్థితి సాక్ష్యం యిస్తుంది" అంది నటాలియా తీవ్రంగా. "ఒక్కొక్కప్పుడు ఏదో యుద్ధంలో ఒక వ్యక్తి చచ్చిపోయేడని తెలుస్తుంది. బంధువులు కూడా ఏడ్చేస్తారు. సంవత్సరం నిత్యశోకంతో గడుస్తుంటుంది. ఇలావుండగా ఒకరోజున అకస్మాత్తుగా తలుపుతోసుకొని, ఆ చచ్చిపోయేడనుకున్న వ్యక్తే లోపలికి వస్తాడు. కాదు, నాన్నా! నేను అతనికోసం నిరీక్షిస్తుంటాను" అంటూ గిర్రున వెనక్కి తిరిగి తెరవెనక మాయమయింది.

"వెర్రి ఆలోచనలు కట్టిపెట్టి శఖోవ్ ని పెళ్ళిచేసుకో" అని నచ్చచెప్ప పావెల్ మొదలెట్టేడు, కాని తండ్రి అడ్డంవచ్చి:

"నాన్నే కోపాలి-! పెళ్ళి సిద్ధింపా!" అని 'ఉఫ్' మని దీపం ఊదేసేడు. పావెల్ బల్లమీద పడుకుని, తండ్రితోటి చెప్పుకున్నాడు.

“గ్రద్దగూబ అరుపు మూడుసార్లు వినిపించినట్లయితే తలుపు తియ్యి. సాంకేతికం ‘లాంబోవ్’ ” అన్నాడు పావెల్.

తండ్రి సమాధానం యివ్వకుండా వెళ్ళి పడుకున్నాడు.

అతను కొడుకు తెలిపిన సమాచారానికి చాల ఆందోళనపడ్డాడు. జిల్లా పార్టీ కార్యదర్శి అయిన అలెగ్జాండర్ ఇవానోవిచ్ కొరొత్కోవ్ ఆధిపత్యాన పనిచేస్తున్న గొరిల్లాదళం ఆ వాల్డాయి, యిల్మెన్ సరస్సుల మధ్యప్రదేశంలో పనిచేస్తున్న దళాలన్నిటిలోను బాగా పేరొందింది.

సరస్సులతోను, అడవులతోను నిండి, పూర్వం నొవొగొరొద్ కోటలకు ఆశ్రయమైన ఈ ప్రాంతాన్ని గొరిల్లాదళం జర్మను సైన్యాలకు వ్యతిరేక కేంద్ర స్థానంగా ఏర్పాటుచేసుకుంది. కొరొత్కోవ్ జన్మస్థానంకూడా ఈ యిల్మెన్ జిల్లాయే. పుట్టినదగ్గరనుంచీ అక్కడ సరస్సులలో చేపలుపట్టడం అతని వృత్తి. ఆ అడవిదారులన్నీ అతనికి కొట్టినపిండే. అందుచేత ఆ ప్రాంతం గొరిల్లా యుద్ధం చెయ్యడానికి అతనికి చాల ఉపయోగించింది. జర్మను సైన్యాలు [illegible]లో ప్రవేశించగానే, కొరొత్కోవ్ 6 మాసాలకి సరిపోయిన సప్లయిలు 200 మందికి కావలసిన ఆయుధాలు అడవులలో 10, 12 వేరు వేరు స్థలాలలో పాతిపెట్టేడు. సమిష్టివ్యవసాయక్షేత్రపు పశువుల్ని, గుర్రాలని అడవుల లోపలికి తోలేసేడు. మంచుజోళ్ళు, స్లెడ్జి బళ్ళుకూడా భద్రపెట్టేరు. మంచులో శత్రువులకి కనిపించకుండా వుండడానికి తెల్లటి దుస్తులు సిద్ధం చేసుకున్నారు. కాని ఈ సామగ్రి అంతా యెక్కడ దాచినది అతనికి, స్నెష్కోవ్, బోగ్దనోవ్‌లకు, కొంద్రాతు యెమిలియానోవ్ అడవికాపలాదారుకు మాత్రమే తెలుసును.

జర్మనులు పట్టణాన్ని ఆక్రమించుకొన్నప్పుడు, గొరిల్లాదళాని స్నెష్కోవ్‌ని నాయకునిగా చేసి, కొరొత్కోవ్ అక్కడే వుండిపోయి రహస్య సంస్థలన్నీ నియమించి, రైలుమార్గాలపాటు జర్మను సైనికుల్ని హతమొందించి, నాజీలు ఆక్రమించేసిన ఇళ్ళు తగలబెట్టి, మందుగుండు గిడ్డంగులు పేల్చి, నానా భీభత్సం చేసేడు.

ఆఖరుకు అతను ప్రసగూరుస్తూన్న వదలి అడవులకు వెళ్ళిపోయేటప్పుడు, చిన్న రేడియో ట్రాన్స్మిటర్ కట్టు యిచ్చి, నమ్మకమైనవాళ్ళను కొంతమందిని వార్తలు తెలియచేస్తూండడానికి నియమించేడు. వీళ్ళు కొరొస్తెలీవ్‌కి రేడియోద్వారా ఫలానా జర్మనుదళం ఫలానా వైపుకి వెళుతూందని, ఫిరంగులు ఫలానాచోట వున్నాయనీ, యిన్నిటాంకులు వున్నాయనీ వార్తలందిస్తూండేవారు. కొరొస్తెలీవ్ ఆయుధపట్టు, జర్మను రక్షణలు తక్కువగా వున్నది అయిన పరిసరం చూసుకుని అకస్మాత్తుగా దాడులుచేస్తూండేవాడు. మొదట జర్మనులు యితనిని పట్టుకొన్నవానికి 5000 రూబుల్సు బహుమానం యిస్తామని ప్రకటించేరు. తరువాత 10000, ఆఖరుకి 25000 రూబుల్సు, 3 ఆవులు, 5 బస్తాల గోధుమలు యిస్తామని ప్రకటించేరు. కాని జర్మనులు ఆ కొరొస్తెలీవ్‌ను దండోపాయంచేత కాని భేదోపాయంచేత కాని పట్టుకోలేకపోయేరు. అటువంటివాడు యిప్పుడు చచ్చిపోయేడు.

తనకొడుకు చెప్పిన విషాదకరమైన యుద్ధవార్తలు, శఖోవ్‌ని సమక్షేత్రం, వీటన్నిటినీ మించి గొరిల్లాయుద్ధం మానేసి సోవియటు సైన్యాల వెనుకట్టుకు పారిపోవాలనడము, యివన్నీ ఒడేకాపలాదారుడు చాల అసంతృప్తి చేసేయి. చివరకు వీటన్నిటికి మూలకారణం యేదో తప్పటడుగు వుండని నిశ్చయించేడు. నెక్కిరిగాలేచి పావెల్ ఏం చేస్తున్నాడో అని చూసేడు.

“చవట ! నిశ్చింతగా నిద్రపోతున్నాడు” అనుకున్నాడు క్రోధంతో. కొరొస్తెలీవ్ చచ్చిపోయేడు. బోల్షకోవ్ అయిపోయేడు. సిట్నికోవ్ తిరిగి రాలేదు. వాళ్ళతోపాటు మొనగలవంటి యోధులు ఎంతమంది నేలపాలయ్యేరో! తలుచుకుంటే గుండెలు బద్దలవుతాయి. “అంతమంది చచ్చిపోతే, ఆ ధోరణేలేదు వాడికి. గుర్రుపెట్టి నిద్రపోతూన్నాడు, వెధవ!”

ఈ విషయాలన్నీ తలపుకు వచ్చేటప్పటికి దుఃఖం ఆగిందికాదు అతనికి.

“రష్యా, నా రష్యా” అతని దేశానికిపట్టిన దుర్గతి, ప్రజలు పడుతూన్న కష్టాలు, జర్మనులు పెడుతూన్న బాధలు, తలపుకుతెచ్చి చెప్పరాని

ఆవేదన కలిగింది. అతనికి రష్యాదేశపు చరిత్ర తెలియదు. ఆఖరికి ఆదేశాన్ని పాలించిన ఒక్క జారుప్రభువుపేరు కూడా తెలియదు. కాని తన పూర్వపు రష్యా గొప్పదనిమాత్రం తెలుసును. అనేక శతాబ్దాలనుంచి రష్యాకి ప్రమాదము సంభవించినప్పుడల్లా మహాపురుషు లుద్భవించి ఆ ఆపదలనుంచి తప్పించేరు. కష్టదినాల్లో ఎప్పుడు రష్యా మహావీరులను కంది. ప్రిన్సు అలెగ్జాండర్ నెవిస్కీని గురించి చెప్పాగునే కథలు అతనికి చిన్నతనంలోనే మనస్సుకి హత్తుకుపోయేయి. కుటుజోవ్, సువారోవ్, స్కొబెలేవ్ మందుగిడ్డంగిని పేల్చివేసిన ఆర్కిప్ ఒసిపోవ్ జపానీయులచేత ఖైదుచేయబడ్డ రైయాబోవ్లు మొదలైనవారు అతనికి జ్ఞానం వచ్చినప్పటినుంచీ కూడా ఆదర్శప్రాయులు.

అడవికాపలావారైన పీటర్ సెమియనోవిచ్ నెవిస్కీ, అత్యంతంగా ప్రేమిస్తూన్న రష్యాని ర్మాతలు సువారోవ్, కోష్కాలు అతనివంశీయులే.

ఇప్పుడు రష్యా అతనికళ్ళకు కట్టినట్లుగా కనబడుతూంది.

ఐదు సంవత్సరాలక్రితం పిల్లలకోసం ఒక శానిటోరియం నిర్మింపబడటం, తను దానిని చూడడానికి వెళ్ళడం, అక్కడ చిత్రవిచిత్రాలయిన ఆటవస్తువులతో పిల్లలు ఆడుకుంటూండడం చూస్తూ ఆ శానిటోరియం గార్డెన్సులో రోజంతా తిరగటం కళ్ళముందు సినిమా 'రీల్' లా తిరిగింది. అటువంటి ఆ సుఖజీవితంపోయి, తిరిగి ప్రారంభమైన ఈ జీవితం ఎంతో కష్టమనిపించింది.

ఆ ప్రాంతంలో అడవిలో ప్రభుత్వం ఒక సమిష్టివ్యవసాయ క్షేత్రం ఏర్పాటుచేసి, పట్టణాలలో నూతనవిజ్ఞానం సంపాదించిన వ్యక్తుల్ని అందులో నియమించడం గుర్తుకి వచ్చింది.

తను నివసించే ప్రాంతానికి పొట్టిగా, నృసంగావున్న ఒక యువతి చెట్లకి చికిత్స చేసేందుకు డాక్టరుగా వచ్చింది. చిన్నపిల్లలలాగ నిరాడంబరమైనది అనుభవంలేనిది అయినప్పటికి చెట్లరోగాలు కుదర్చటంలో అద్భుతమైన ప్రజ్ఞ చూపించేది. తీరుబడిగావున్నప్పుడు సాయంకాలం చెట్లనిగురించి పురుగుల్ని గురించి, సూర్యుడినిగురించి అనేకవిషయాలు చెబుతూండేది.

ఈ మాదిరి నూతనజీవితం అంతా జర్మనులువచ్చి తల్లక్రిందులుచేసి పారేసేరు. మళ్ళీ ఆ నూతనజీవితం ఎప్పుడేనా వస్తుందా అనిపిస్తుంది.

"అయ్యో, నారష్యా, ఎటువంటి దుర్భరదాస్యం వచ్చింది" అనుకుంటూ పక్కమీద ఇటు నటు పొర్లేను. ఈ మాదిరి ఆలోచనలమూలంగా నిద్రరాక, పక్కమీదనుంచి లేచి, బయటికివెళ్ళేను.

తెల్లవారవస్తోంది.

గాలికి చెట్లు వూగుతూన్నాయి. తడిసినగడ్డి కుళ్ళిన ఆకులవాసన తగిలింది.

"అసంభవం, అల్లా యెన్నడూ జరగదు" అన్నాడు గట్టిగా. "రష్యా అంత చులకనగా కొరకపడదు. ఇటునుంచి పసిఫిక్ వరకు మహాగ్నిజ్వాలలు ప్రజ్వలిస్తాయి. వాటిని ఆర్పడానికి యెవరికీ సాధ్యంకాదు"

ఈ ఆలోచన మనస్సులో తట్టగానే, గుండెలమీదనుంచి బరువుదింపినట్లయి, మనస్సు స్థిమితపడింది.

పరీక్షగా విన్నాను. దూరంనుంచి గుడ్లగూబ అరుపు వినబడింది.

"చావుపేనుగులు, సాంకేతికం ఎంత జాగ్రత్తగా యివ్వాలి! అల్లాంటిది మైళ్ళతరబడి ఈ అడవంతా ప్రతిధ్వనించేలా ఎల్లా అరుస్తున్నారో" తోపు మీద పళ్ళు పట పట కొరుకుతూ పార్టిజాన్లకోసం యెదురు చూస్తూ నిలబడ్డాను.

*　　　*　　　*　　　*

మంచంక్రింద కుంపటి కణ కణ లాడుతూంది. మంచంమీద వేడిగా వుండడంచేత. పల్లెటి క్యాబినోట్టులలో వేసవికాలంలో నదివొడ్డున పక్క వాళ్ళొంచిపాడే కొసాక్కుసైనికుల పాటలువింటూ పడుకున్నట్లుగా పడుకుని వుంది.

క్రిందటివేసవిలో ఆ నదివొడ్డునే నటాలియా అతనిని కలుసుకొంది. ఆ దృశ్యం జ్ఞప్తికివచ్చి, ఆమె రెండుచేతులు హృదయానికి నొక్కుకుంది.

అతను అందరివంటివాడే. అంత అందమయినవాడూ కాదు; అసాధారణబలవంతుడూ కాదు. అతనిని మొదట చూసినప్పుడు ఏమీ విశేషం కనిపించదు. కాని అతనితో ఒకసారి మాట్లాడితేమాత్రం ఆ జీవితంలో అతనిని యెన్నడూ మరవరు. అతడు జార్జియారాష్ట్రపు రష్యను. మాటలలో యాస స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పుడూ నవ్వుతూ ఉత్సాహంగా కనిపిస్తాడు. అంత అందమైనవాడు కాకపోయినా నటాలియాకి అతనిమీద ప్రేమ కలిగింది. అతనుకూడ ఆమెని ప్రేమించేడు కాని, పైకి తెలియనివ్వకుండా కులాసాగా కాలక్షేపం చేస్తూండేవాడు. జీవితానికి అంతా వెలుగునిచ్చిన రోజు అది—ప్రకృతి ప్రశాంతంగావుంది. నీలాకాశంలో మేఘాలు దూదిపింజల మాదిరిగా ఎగిరిపోతున్నాయి. దూరంగా అడవి అవతలనుంచి అప్పుడప్పుడు ఫిరంగిమోత వినిపిస్తోంది. పళ్ళు ఏరుకోడానికి అడవికి వెళ్ళినపిల్లల కోలాహలం వినిపిస్తోంది. ఆరోజు జీవకోటిఅంతా ఉత్సాహంగావున్నట్టే వుంది.

అసలు ఆ యిద్దరికి పరిచయం ఎల్లాఅయింది? ఒకరినొకరు ప్రేమిస్తారని, ఆ ప్రేమజీవితాన్ని ఒక్క క్షణంకూడ వృధాచెయ్యకూడదని యెల్లా తెలిసింది?

ఇప్పుడదంతా ఏవిధంగా వచ్చిందో నటాలియాకు గుర్తురావటంలేదు, కాని ఆ ఒక్కరోజుమాత్రమే ఆమె జీవితానికంతకు ధృవతారవంటిదని ఆమె చెప్పగలదు. అంతకుపూర్వంకాని, ఆ తరువాతకాని, ఆమె ఆ నదివొడ్డున అతనిని కలుసుకొన్నప్పుడు పొందినంత ఉత్సాహం, సుఖం యెరగదు.

అది చాల దీర్ఘమైనరోజు. నటాలియా చాల అలసిపోయివచ్చి నదిలో స్నానంచేసింది. అపరాహ్నసమయపు సూర్యకిరణాలుపడి నీళ్ళు బంగారు ఛాయగా మెరుస్తున్నాయి.

"ఎంత అదృష్టవంతురాల్ని! ఏమయినాసరే, అతను నావాడు. నా జీవితం అతనికోసం, అతనితోనే గడుపుతాను. మా యిద్దరిజీవితాలు వేరు కాకుండావుంటే......" అనుకుంటూ నీళ్ళలోనుంచి బయటికివచ్చి, రెండు చేతులు తలవెనుక పెట్టుకొని అప్పుడే మినుకు మినుకు మంటూన్న నక్షత్రాల వంక తదేకధ్యానంగా చూస్తూ నిలబడింది.

"ఏమిటి, అంత వుత్సాహంగావున్నావు యీవేళ!" అన్నాడు 'అన్యూటాబోలైకావా' వెనకనుంచి.

"ఎవరు, నువ్వా, ఏమిటి అంటున్నావు"

అవి అన్నీ ఆమెకు స్మృతికి తెచ్చుకోవాలని వుంటుంది. కాని అలెగ్జీ లేనంతకాలం అంతులేని ఆలోచనల్ని మరిచిపోవాలనీ వుంటుంది.

"అలెగ్జీయేకనక నాకు దొరుకుతేనా" అనుకుంది ఆమె.

అలెగ్జీ వచ్చినట్లయితేనే జీవితంలో కోల్పోయిన వుత్సాహం, సుఖం తిరిగి పొందగలుగుతా ననుకుంది.

ఒక్క నిట్టూర్పువిడిచి, అతాత్తుగా మేలుకొంది. మూడుమాట్లు గుడ్ల గూబఅరుపు వినబడింది. గుఱ్ఱపుడెక్కలధ్వని, మాటలసవ్వడి స్పష్టంగా వినబడింది ఆమెకి.

"షుఖోవ్ వచ్చినట్లున్నాడు" అనుకుని నటాలియా నిద్రనటించింది.

*   *   *   *

పావెల్, తండ్రితో చెప్పిన యుద్ధం 8 రోజులక్రిందట 'బెజింయాంకా' అనే వూరుబయట నాలుగురోడ్ల మొగకద్ద జరిగింది. ఆరాత్రి ఒక జర్మనుయూనిట్ ఆ వూళ్ళో మకాంచేసింది. గ్రామంచుట్టూ కాపలా ఏర్పాటుచేసేరు. ఒకరాత్రివేళ కొరోస్టెలీవ్ తన పార్టిజాన్ దళంతో ఆ వూరు చుట్టుముట్టి, బోలైకోవ్‌కి, షుఖోవ్, పావెల్‌లను సహాయంయిచ్చి శత్రువును గందరగోళపరచడానికి రెండుమూడు యిళ్ళు తగులబెట్టమని పంపేడు.

గంటన్నరలో అనుకున్నట్లుగా ఇళ్ళకి నిప్పు అంటించేరు. కేకలువేస్తూ గాలిలోకి తుపాకులుకాలుస్తూ జర్మనులు వీధులోకి వచ్చేరు. అక్కడ బోలైకోవ్‌కి మొదట చేతికి తరువాత కాలికి గుండుదెబ్బలు తగిలేయి. షుఖోవ్, పావెల్ అతనిని నెమ్మదిగా ఒక గడ్డివాముదగ్గిరకి మోసుకుపోయి, అందరు అక్కడ గడ్డిలో దాగేరు. వీధిలో యుద్ధం చెలరేగింది. తుపాకిగుళ్ళు రయ్యిమని తలలమీదుగా ఎగిరి గడ్డివాములో దూరసాగేయి. ఆఖరుకు కొంతసేప

టికి ? ద్రివాహు అంటుకోవడంచేత వాళ్ళు బోగ్దనోవ్‌ను కూలిపోయిన చిన్న పాకఠ్ఠానికి మోసుకువచ్చి దగ్గరగేవున్న కూరగాయలలో పేర్చేరు. ఇంతలో ఒకవ్యక్తి బయటికివచ్చి, వాళ్ళకేసి నిదానించిచూసి, “ఎవరువారు, పావెల్ ?” అన్నాడు.

వెంటనే బోగ్దానోవ్‌ను వదిలేసి షఖోవ్ బోర్లా పడుకున్నాడు.

“నేను. నువ్వు ఎవరు ?”

“డిమిట్రి బోఖారోవ్‌ని. నువ్వా!” అంటూ నవ్వుతూ జైలును ఆశతో సొంటెతో ఆవ్యక్తి వారిద్దరిని సమీపించేడు.

“చాలారోజులనుంచి నిన్ను చూడాలనుకుంటున్నాను; షఖోవ్...”

షఖోవ్ అస్పష్టంగా ఏదో అన్నాడు.

“కొనొడ్రాటీవ్ ఇక్కడ వున్నాడా ?”, అని అడిగేడు బోఖారోవ్.

“ఆ—ఇక్కడే వున్నాడు. నువ్వేం చేస్తున్నావు; జైలులతో చేరేవా ?” అన్నాడు షఖోవ్.

”అంతేఅనుకో......పావెల్ నువ్వు కొండదేశపు అక్కడేవుండు— మిమిద్దరం మాట్లాడుకోవాలి” అన్నాడు బోఖారోవు పావెల్‌తో.

“బోఖారోవ్ నన్ను చంపకు. నీకు దండం. నన్ను చంపెయ్యకు” అన్నాడు షఖోవ్.

“నిన్ను చంపడమా ? ఎందుకు! నన్ను మీ దళంలోకి తీసుకోమని అడిగేను, కాని కొనొడ్రాటీవ్ నిరాకరించేడు నేను ‘కులక్’ ను అని. జ్ఞాపకం వుందా !” అన్నాడు బోఖారోవ్.

“ఆ—జ్ఞాపకంవుంది” అంటూ షఖోవు లేచి నిలబడ్డాడు. వాళ్ళిద్దరు కలిసి కొంతదూరం వెళ్ళేరు. పావెల్ వాళ్ళకి కనబడకుండా నెమ్మదిగా కొండజీమొక్కలలోనుంచి పాకి వెళ్ళేడు; బోగ్దనోవుని అక్కడే వదిలి.

10 నిమిషాలలోనే షఖోవ్ లేని కేక వెయ్యడం వినబడింది పావెల్‌కి కాని సమాధానం యివ్వడానికి భయపడి మాట్లాడలేదు.

"అక్కో, వాడికోసంచూసి లాభంలేదు. ఈపాటికి అప్పుడే పారి పోయివుంటాడు" అన్నాడు బొఘారోవ్. "మంచిది. ఈవిషయం ఏం తెలియదు వాడికి. అయితే, దానికి నువ్వు అంగీకరించినట్టేనా?"

"బొఘారోవు, ఇది తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. వెంటనే ఏ వాగ్దానమూ చెయ్యలేను. మనం అనుకున్నట్లుగా అంతా సవ్యంగా జరుగుతే మంచిదే. కాని. కాకపోతేమాత్రం నువ్వు తొందరపడకూడదు"

"మనం అనుకున్నట్లుగా జరిగితీరవలసిందే. ఇంకోమాట. నువ్వు యీ పార్టిజాన్లతోను, నేను జర్మనులతోను వుండడంలో అర్థంలేదు. ఆలోచించిచూడు"

"ఆమాట నిజమే అనుకో. సరే, ఆలోచిద్దాం......నేను ఇంక యిక్కడవుంటే జర్మనులచేతిలో పడతాను. పారిపోతాను" అన్నాడు శుఖోవ్.

"ఆ గాయంతిని పడిపోయినవాడెవడు?" అని అడిగేడు బొఘారోవ్

"బోష్నికోవ్ కొడుకదా?"

"అవును నేనేరా...ద్రోహీ!" అన్నాడు బోష్నికోవు హీన స్వరంతో, అతి ప్రయత్నంమీద. "మీరు ఏం మాట్లాడుకొన్నారో నేను విన్నాను" చేతిలోని రివాల్వరుతో వారిమీద ౫, 6 సార్లు కాల్చేడు.

బొఘారోవ్ వెంటనే బోష్నా నేలమీదపడి చేతిలోని ఆటోమేటిక్‌తో కాల్పసాగేడు. శుఖోవు కాలికిబుద్ధిచెప్పి పారిపోయేడు.

ఇదంతాచూసి పావెల్ నెమ్మదిగాపాకి కొంతదూరంపోయి, అక్కడి నుంచి ఆ చీకట్లో పడుతూ లేస్తూ వూరుచుట్టుతిరిగి యెల్లాగో పార్టిజాన్ దళాన్ని కలుసుకున్నాడు.

అప్పటికప్పుడే శుఖోవు అక్కడికి చేరేడు. పావెల్ వెళ్ళేటప్పటికి అతను కొగోస్లావీవుతో రిపోర్టు చేస్తున్నాడు. పావెల్‌నిచూసి నిలువునా కంపించిపోయేడు.

"పావెల్ వచ్చేవా!......నువ్వు కనపించకపోతే ఏమైపోయేవో అని భయపడ్డాను"

కొరోస్టెలీవు వూరిచివర యింటివద్ద ఒక రాళ్ళగుట్టమీద కూర్చుని వారి యిద్దరివైపు నిశ్శబ్దంగా చూస్తున్నాడు.

వాళ్ళు చెప్పినదంతా విని ఆఖరుకు యిలా అడిగేడు. "బోల్షకోవుని యెక్కడ వదిలేసి వచ్చేరు?"

"అలెగ్జాండర్ ఇవానోవిచ్, ఆటోమేటిక్ తీసుకుని మీదపడితే అంతకంటె ఏం చెయ్యగలం!"

"అతన్నిని ఎక్కడ వదిలేసేరని అడుగుతున్నాను మిమ్మల్ని..."

"ఎక్కడో సరిగా గుర్తులేదు. అంతా కటిక చీకటి. తూరలతోటలో అనుకుంటాను. పావెల్ నీకేమైనా గుర్తువుందా?"

కొరోస్టెలీవు వీధికేసి దృష్టిసారించి చూసేడు. వీధికి సగందూరాన యుద్ధం జరుగుతూంది. జర్మనులు బళ్ళు, సామగ్రులు వదిలేసి, రోడ్డువెంట పరుగెత్తుతున్నారు.

"సిట్నికోవుతో నేను బోల్షకోవు కోసం వెళ్ళేనని చెప్పు" అని కొరోస్టెలీవు దగ్గర నేవున్న 'గ్రిషా—కురోఫ్కెన్' తో చెప్పి, తుపాకిగుళ్ళ పెట్టెవేసుకుని లేచేడు. "ఉఖోవు దోవచూపెంచు"

ఎప్పుడూ కొరోస్టెలీవ్ అంగరక్షకులుగావుండు యిద్దరు పార్టిజానులు రాపిరా తుపాకులు భుజాలకు తగుల్చుకొని మారు మాట్లాడకుండా వెంబడించేరు. పావెల్ అక్కడే వుండిపోయేడు. గ్రిషా అతనిమీద మండిపడ్డాడు.

"ఒరేయ్, పిరికిపందా, ఇప్పుడు మిమ్మల్ని విచారణచేస్తాము. బోల్షకోవుని యెల్లా వొదిలేసివచ్చేరురా! పైగా అలెగ్జాండర్ ఇవానొవిచ్ని కూడా తీసుకుపోయి ప్రమాదంలో పడేసేరు. శుద్ధవెధవలు, ఏంచేసినా పాపంలేదు మిమ్మల్ని"

"అతన్ని మేము వొదిలెయ్యలేదు. తీసుకురాలేకపోతే ఏంచేస్తాము"

"అతను పాపం! వట్టిచేతులతో ఏం యుద్ధంచేస్తారు" అన్నాడు గ్రిషా. పావెల్ చేతులు అప్రయత్నంగా గుండెలమీదికి వెళ్ళేయి—పారిపోయి వచ్చేటప్పుడు అతను [illegible] తోటలో వదిలేసి వచ్చేడు.

"అనవసర విషయాల్లో కలుగచేసుకోక నోరుమూసుకో. నువ్వు ఎక్కడికి వెళ్ళాలో చెప్పు" అన్నాడు పావెల్.

"అలెగ్జాండర్ ఇవానోవిచ్ వచ్చేవరకు నేను ఇక్కడే వుంటాను. ఈ పోస్ట్ రక్షణ నిన్ను నమ్మి వొదిలెయ్యడానికి వీలులేదు. నువ్వు సిట్నికోవు దగ్గిరకెళ్ళి అంతా చెప్పిరా"

పావెల్‌కి కాస్త ధైర్యం కలిగింది—బ్రతికేననుకున్నాడు. వెంటనే సిట్నికోవుదగ్గిరికి పరుగెత్తి చెప్తున్న విషయమంతా చెప్పి—

"కురుక్షేత్రం గత్తరగోళంగావుంది. అలెగ్జాండర్ ఇవానోవిచ్ విషయమై నాకు ఆందోళనగావుంది" అన్నాడు.

సిట్నికోవ్ చుట్టూ కలయచూసేడు. యుద్ధపు పరిస్థితిఅంతా ఆలోచించి తలపంకించేడు.

"గాయపడివున్న స్థితిలో బోల్షకోవుని వదిలేసి పారిపోయివచ్చేరు మిమ్మల్ని ఏమనం? అలెగ్జాండర్ ఇవానోవిచ్ రక్షణకోసం ఇప్పుడు మేము వెళ్ళాలి. పరిస్థితులు యేవిధంగా మారుతాయో"

అవే సంఘటనలకు ప్రారంభం. పార్టిజాన్ దళం క్రమంగా శిథిలపడి బోల్షకోవ్ ప్రకృతిని పడివున్న కూరలతోటలోకి వెనకి తగ్గవలసివచ్చింది.

ఘాటుపడిపోయిన జర్మనులు యుద్ధమతకరిగి వూళ్ళో ప్రవేశించి, ఇళ్ళు వెతకసాగి, పార్టిజాన్లువున్న ప్రదేశంమీద అగ్నివర్షం కురిపించసాగేరు. ఆ ప్రదేశమంతా మంటలతోను, పొగలతోను, టెలిగ్రాఫ్ బుల్లెట్లతోను పట్టపగలుగా మారింది. పార్టిజానులు, బోల్షాకోవుని జర్మనులకు సమాధానం యివ్వసాగేరు.

అప్పటి సంఘటనఅంతా గుర్తులేదు పావెల్‌కి. సిట్నికోవ్ ఆజ్ఞమీద యెక్కడికో పరుగెత్తడం, తుపాకితూటాలు తేవడం. గాయాలు తగిలిన వాళ్ళని తీసుకుపోయి కట్లుకట్టడం మొదలయిన కొన్ని విషయాలుమాత్రం యెరుగును. కొంతసేపటికి జర్మనులు వూళ్ళో దేనికో నిప్పు పెట్టేరు. అప్పటికి ఇప్పుడే తూర్పు తెల్లవారవస్తోంది, ఆమంటవెలుగులో చూడటానికి సోక్రాట్ ఖోడ్ఫెంకో అను యుక్రేనియన్ రెడార్మీసైనికుడు వెళ్ళేడు.

"వాళ్లు బోల్షెకోవ్‌ని బ్రతికివుండగా మంటలోకి పడతోస్తున్నారు" అన్నాడు అతను పరుగెత్తుకొనివచ్చి "మొదట కొట్టేరు. బయనెట్లు పుచ్చుకుని గాయాలలో పొడిచేరు, పార్టిజాన్‌ల ప్రధానస్థానం యెక్కడుందో చెప్పమని; కాని అతను మాట్లాడలేదు. ఆఖరకు జర్మనులు అతనిని కట్టేసి చుట్టూ గడ్డిపేర్చి నిప్పు అంటించేరు"

"మన కంఠంలో ప్రాణం వున్నంతవరకు, బోల్షెకోవుని అటువంటి దుర్మరణానికి వొదిలిపెట్టం" అంటూ కొరొస్టెలీవు లేచి మంట కనిపిస్తూన్న వైపు పరుగెత్తేడు.

ముందు వెనకలు చూడకుండా మిగిలిన పార్టిజాన్‌లు కొరొస్టెలీవుని అనుసరించేరు. మంటదగ్గరనున్న జర్మనుసైనికుల గుంపుమీదపడి తుపాకిమడమలతో బాది, సన్నీలతో పొడిచి, చిందరవందరచేసేరు. మరతుపాకుల్ని నేలమట్టం చేసేరు బాంబులతో. బాహాబాహియుద్ధం ప్రారంభమయింది. ఆ గందరగోళంలో స్వ పరపక్షభేదాలు తెలుసుకోవడానికి పేర్లుపెట్టి పిలుచుకున్నారు.

"ఎవరు, సిట్నికోవ్ ?"

"ఆ"

"కొరొస్టెలీవ్"

"ఇక్కడ"

"నువ్వు స్త్యోమావా ?"

"అవును. నేనే. నికోలాయ్ ఏడీ"

ఆ మంటదగ్గిర సుమారు 20 మంది జర్మనులు పడిపోయేరు. పార్టిజాన్‌లు బోల్షెకోవును మంటనుంచి లాగే ప్రయత్నంలోవున్నారు. ఇంతలో ఇంకో జర్మనులగుంపు పెరించిమోర్టారులతో వారిమీద కాల్చసాగింది. కొరొస్టెలీవుచేతులు గాలిలోకి పైకిలేచి నిలువునా కూలిపోయేడు.

ఇదంతా పావెల్‌కి జ్ఞప్తివుంది......తరువాత, సగం కాలిపోయిన బోల్షెకోవు శరీరందగ్గిర తను నిలబడియుండడం, మాంసం కాలినవాసనకి వికారంకలిగి ఆ దృశ్యం చూడలేక ఏడవడం కొంత గుర్తువుంది.

శుఖోవు పరుగెత్తివచ్చేడు.

"పావెల్ ! మేమంతా వెళ్ళిపోతున్నాము. అలెగ్జాండర్ ఇవానో విచ్ చచ్చిపోయేడు చూసేవా ! "

"ఎక్కడికి ! "

"ఎక్కడికి ఏమిటి ! దొమ్మిలో గుండుదెబ్బతగిలి చచ్చిపోయేడు"

"ఇప్పుడు మనం యెక్కడికిపోవాలని అడిగేను"

"ఎవరికివారే చీకటిపడే వేళ అడవిలోకి పారిపోదాం. యల్లుండి మీ తండ్రియింటివద్ద కలుసుకొందాం"

తుపాకి గుళ్ళదెబ్బలు తగలకుండా వంగి అంతా పారిపోయేరు. ఆ రాత్రి చావగామిగిలినవాళ్ళు అడవి కాపలాదారుయింటికి వెళ్ళే దోవలో సమావేశమయేరు. అక్కడ తాత్కాలికంగా అర్కాడీశుఖోవుని కమేండరుగా యెన్నుకున్నారు.

*   *   *   *

గుడ్లగూబ మూడుసార్లు కూసింది.

కొందరు గుఱ్ఱపురౌతులు అడవిలోనుంచివచ్చి వెల్లడిప్రదేశంలోఆగేరు.

"నిద్రపోతున్నట్లున్నారు. కాపలా పెట్టలేదు. అక్కడికీ నేను పావెల్ ని ముందుగాపంపేరు......"

"శుఖోవ్ ఇప్పుడు యేం లోటువచ్చింది - బ్యాండులో యెదురు వచ్చి స్వాగతంయివ్వాలా ! " అన్నాడు నెపెస్కీ కటువుగా. ఆ రౌతు వేగంగా అతనిదగ్గరకివచ్చి ఆగేడు.

"ఓ, పీటర్ నెమ్యనోవిచ్ ! నమస్కారం ! " అంటూ శుఖోవు గుఱ్ఱందిగేడు. "ఏమిటి విశేషాలు, ప్రయాణానికి సిద్ధంఅయేరా ! "

"ఎక్కడికి ? "

"పావెల్ చెప్పలేదూ ఏమీ ! "

"ఆ__ఏదో అవకతవకవాగుడు వాగేడు ; మీరంతా యెక్కడికో పారిపోవడానికి నిశ్చయించుకున్నారని. కాని నేను నమ్మలేదు"

"పారిపోవడమా! నాకుమాత్రం యిష్టమాఅది" వెర్రినవ్వు నవ్వేడు శుఖోవు. "ఈ ప్రదేశంనుంచి యింకో ప్రదేశానికి మారుతూన్నాము. మొన్న యుద్ధంలో కలిగిన అపజయంసంగతి తెలియలేదా? పెద్దదెబ్బతునకి. అలెగ్జాండర్ ఇవానోవిచ్ సంగతి తలుచుకుంటే ఈ రోజువరకుకూడ కళ్ళనీళ్ళు ఆపుగోలేను. అతనుపోవడం దిక్కులేనివాళ్ళం అయిపోయేము మనం. అంతా సర్వనాశనం అయింది.

"సిట్నికోవుసంగతి యేమిటి?" అని అడిగేడు నెవెస్కీ ఆవిషయం తనకి యేమీ తెలియనట్లుగా.

"సిట్నికోవుకూడా పడిపోయేడు. ఈ విషయాలన్నీ చెప్పమని పావెల్‌ని ముందుగా పంపేనే.....ఎందుచేత చెప్ప......"

"ఎంతమంది మిగిలేరు?"

"10 మంది వుంటారు. పీటర్ సెమ్యోనోవిచ్, రండి; టీ పుచ్చుకుంటూ విషయాలన్నీ సావకాశంగా మాట్లాడుకొందాం"

"ఈ వ్యవహారమంతా యేమిటి అబ్బాయిలు?" అని అడిగేడు నెవిస్కీ. మిగిలిన రౌతులవైపు తిరిగి. "మీకు ఈ గుర్రాలు యెక్కడివి?"

"మళ్ళీ వుదయాన్నే తెచ్చియిస్తామని పక్కవూళ్ళోంచి తీసుకు వచ్చేము. చలిగావుంది లోపలికి వెళ్ళి మాట్లాడుకొందాం నడవండి"

"నేను నిలబడినంతసేపు మీకుకూడా అభ్యంతరం వుండకూడదు నిలబడటానికి." అన్నాడు నెవెస్కీ హేడసరంగా. "నీకు అంత టీ యివ్వవలసిన అగత్యం ఏం వచ్చిందియిప్పుడు? నువ్వు పార్టిజాన్ వేనా?"

"అ—మరిచిపోయేను. నిన్న వీళ్ళందరు నన్ను కమేండరుగా యెన్నుకున్నారు" శుఖోవు బుజంమీద చెయ్యివేసేడు; కాని అతడు విదిలించి తీసేసేడు.

"అందరం ఆలోచించి ఒకనిశ్చయానికివచ్చేం, ఆప్రకారం జరిగితీరాలి"

"గొప్పనిశ్చయానికేవచ్చేరు! తుపాకినివేసినా పాపంలేదుమిమ్మల్ని తొందరపడకండి"

“పీటర్ సెమ్యనోవిచ్, ఇందులో మా తప్పేమీ లేదు” అన్నాడు ఒక పార్టిజాన్. “ఓడిపోయి, వెనకతగ్గవలసివచ్చింది. కమేండరు లేకుండా యేం చెయ్యకలం కనక. మనకి యిప్పుడు యెక్కడదొరుకుతాడు అటువంటి వాడు?”

“ఆగు—చెబుతాను. కమేండరుకోసం మీరందరు బయలుదేరి వెడతారు కాదూ? సిగ్గులేదూ మీకు—ఇటువంటి సమాధానం యివ్వడానికి! చెయ్యవలసింది యేమిటంటే—రిపోర్టు ఒకటి తయారుచేసి ఒకనిద్వారా పంపండి హెడ్‌క్వార్టర్సుకి; వెంటనే వాళ్ళు కమేండరుని పంపుతారు...”

“కాని, పీటర్ సెమ్యనోవిచ్ ఇల్లాచూడండి” అన్నాడు శుఖోవు చాలాసార్లు కాని అతను వినిపించనట్లుగా వూరుకున్నాడు. “పీటర్ సెమ్యనోవిచ్......పదిమందితో మనం యేం చెయ్యకలం?”

“చాల్లే వూరుకో! ధైర్యం, తెలివితేటలువుంటే ఆఖరుకు ఒక్కడైనా చాలును. పదిమందివరకు ఎందుకు? ఇక్కడికి 6 మైళ్ళదూరంలో కొద్దిగా గాయపడ్డవాళ్ళు నలుగురువున్నారు మనవాళ్లు. వోల్ఖవోసమిష్టి వ్యవసాయక్షేత్రపు రైతులలో 12 మంది రెడార్మీసైనికులు వున్నారుట. సైన్యంలోనుంచి తప్పిపోయి మనతో చేరడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిసింది. ఖిర్ఖోవో, జటానోవ్కా, యాంకీ మొదలైనచోట్ల మనతో చేరేవాళ్ళు వున్నారు. ఒక్కసారి పిలు, ఎంతమంది సిద్ధంఅవుతారో. పల్లెటూళ్లలో తిరిగి మనం ప్రజల్ని చేర్చుకుంటున్నామని తెలియచెయ్యాలి యిప్పుడు”

“ఇదివరకైతే చేరుదురేమోకాని అలెగ్జాండర్ ఇవానోవిచ్ చచ్చిపోయాక చేరడానికి అంత చొరవగా రారు” అన్నాడు శుఖోవు.

“అదే పొరపాటు. తప్పక చేరుతారు! అతనికోసం అయినా వచ్చి చేరుతారు.

“అవును. చేరుతే చేరవచ్చు” అన్నాడు శుఖోవు, యెల్లాగయినా అతనినుంచి తప్పించుకోవడానికి. “పగ తీర్చుకోవడానికి జర్మనులను చావకొట్టడానికి”

"కడుపు కాలిపోతూంటే ఏమిటో చావకొట్టడం అంటారు" అన్నాడు ఒక పార్టిజాన్. ఆ గుడ్డివెల్తురులో సెవిన్స్కీ అతనిని గుర్తుబట్ట లేకపోయేడు.

మిగిలినవాళ్ళందరు పక పక నవ్వేరు.

"అవును, అదీనిజమే" అన్నాడు సెవెన్స్కీ, దానిలోని వ్యంగ్యార్థం గ్రహించనట్లు. పల్లెటూళ్ళలో ప్రజలు తిండిలేక మలమల మాడిపోతున్నారు. తిండిఅంటూ ఏమైనావుంటే కాస్త మనకేవుండియిప్పుడు. 'రండి, మాతో చేరండి, తిండి పెడతాం మీకు' అని చెప్పాలి మనం...ఇంక మీకు యిది అంతా వేళాకోళం వెక్కిరింతగావుంది. ఇప్పుడు మనం ఎంత ముఖ్యవిషయాన్ని చర్చిస్తున్నామో మీకేమైనా తెలుసునా ?" పీటర్ సెమ్యనోవిచ్ గుక్క తిప్పుకోనడానికి ఆగి, ముఖంమీదిచెమట తుడుచుకున్నాడు.

ఈ అవకాశం శుభోవ్ వుపయోగించుకున్నాడు.

"అవును, ఆ వుద్దేశం చాలా బాగుంది. అందరం వెళ్ళవలసినఅవసరం లేదు. ఎవరోఒకరు వెడితేచాలు. నేను మూడురోజుల్లో వెళ్ళివచ్చేస్తాను. ఏమంటారుచెప్పండి ?"

"అల్లాగే, వెళ్ళిరండి" అన్నారు మిగిలినవాళ్ళు.

"నేనువెళ్ళి అన్నివిషయాలు తెలుసుకునివస్తాను. పీటర్ సెమ్యనోవిచ్, లేకపోతే అక్కడ పరిస్థితులు యెల్లావున్నాయో మనం ఏంచెయ్యాలో ఏమీ తెలియదు. మాస్కో పడిపోయిందని, బోల్షివిక్కులు వోల్గావరకు పారిపోయేరని, రెడార్మీ ఛిన్నాభిన్నం అయిపోయిందని జర్మనులు ప్రచారం చేస్తున్నారు మీరు విన్నారా ?"

"నువ్వు నమ్ముతున్నావా అవి ?"

"బాగుంది. నమ్ముతానని యెల్లాఅంటాను—కాని అవి యెంతవరకు నిజమో తెలుసుకోవాలి. కొంతవరకు నిజం వుండేవుండచ్చు. ఎవరుచెప్ప గలరు ? లేకపోతే మనం ఒంటరిగా పోరాడవలసివస్తుంది......వాళ్ళంతా చెప్పినది మీకు అంగీకారమేనా ?"

"వెళ్ళిరా. తిరిగి నాలుగోరోజుకి యిక్కడవుండాలి, కమేండరుతో కూడా" అన్నాడు నెవెస్కీ.

"ఓ, తప్పకుండా" అన్నాడు, శుఖోవ్ ఉత్సాహంగా.

"మీరంతా మధ్యాహ్నంవరకు విశ్రమించి, ఆతరువాత పక్క వూళ్ళకి వెళ్ళండి 'రిక్రూట్ల' కోసం"
అన్నాడు నెవెస్కీ పార్టిజాన్లతో.

"మానవత్వంవున్న ప్రతివాళ్ళని మనలో చేర్చుకోండి—మొగాళ్ళు, ఆడాళ్ళు, పిల్లలు, సైన్యంనుంచి వేరుపడిపోయిన సైనికులు......జర్మనుల చేతులలోనుంచి తప్పించుకొన్న ఖైదీలు పల్లెటూళ్ళలో దాగివుండవచ్చు ఎవరైనా. వాళ్ళనికూడా తీసుకురండి. ముఖ్యంగామనకి యేదోవిధంగా జర్మనుల చేత హింసింపబడినవారు కావాలి. తమ ఆత్మీయుల్ని పోగొట్టుకొన్నవారంతా యుద్ధం చేస్తారు. పగతీర్చుకోనడానికి భల్లూకపు పట్టుదలతో సమ్మెట పెట్టులలాంటి దెబ్బలు తీస్తారు శత్రువుమీద"

పార్టిజాన్లు నవ్వేరు.

"కొత్త మేతపారేస్తారామారు!" అని అడిగేడు, పోకోవునుంచి వచ్చిన ఫెడర్ ఫెంకో.

"లోపలికిరండి" అన్నాడు నెవెస్కీ.

అందరితోపాటు శుఖోవుకూడ రాబోయేడు. కాని ఆ యింటియజమాని లోపలికి రానియ్యలేదు.

"నీపని నిశ్చయమైంది వెంటనే వెళ్లు"

"పావెల్‌తో కొంచెం మాట్లాడాలి, ఇదేమిటి......" నెవెస్కీ శుఖోవు బుజంమీద చెయ్యివేసి ఎదురుగా నిలబడ్డాడు.

"ఆలస్యం ఎందుకు...వెళ్ళు. గుర్రాన్ని మాత్రం ఎవరిదో యిచ్చెయ్యి. సాయంకాలం అయేటప్పటికి అక్కడవుంటావు" అని ఇంట్లోకివెళ్ళి తలుపు వేసేసి కంతలోనుంచి బయటికి చూచేడు.

గుర్రప్రజీనుకు వేళ్ళాడుతూన్న సంచిలోనుంచి శుఖోవు మూడు కోడిగుడ్లు, ఒక రొట్టెతీసి జేబులోవేసుకుని, వెనక్కితిరిగి అడవిలోకి వెళ్ళిపోయేడు.

నెవెస్కీ గదిలోకి వెళ్ళేడు,

"కొంచెం టీ తీసుకుని తరువాత మకాం మార్చడంవిషయం ఆలోచించుదం. పైవాళ్ళకి యెవరికి తెలియనిప్రదేశం చూడాలి"

*　　　*　　　*　　　*

ఆరోజుననే, పార్టిజాన్ దళాలప్రతినిధులు X అనే పట్టణంలో నికిటావాసిలీవిచ్ కొరోట్కోవ్ ఇంటివద్ద రహస్యంగా సమావేశమయేరు. అతను పార్టీబ్యూరో కమిటీ సభ్యుడు. బ్యూరో కమిటీ సెక్రటరీఅయిన మెష్కోవ్ అధ్యక్షత వహించేడు. కొరోట్కోవ్ 15 రోజులలోను పార్టిజాన్ దళాల చర్యలను గురించిన రిపోర్టు చదివేడు.

"కామ్రేడ్స్! గత 15 రోజులలోను ఈ పట్టణంలోని పార్టిజాన్ ఉద్యమం చాలమార్పు చెందింది. సంఖ్యనుబట్టిచూస్తే తగ్గింది—దౌర్జన్యంచేత, భయంచేత, తిండిలేక, ద్రోహులమూలంగాను—కాని శ్రేష్ఠత్వాన్నిబట్టి చూస్తే వృద్ధిపొంది బలపడింది. ఇంతకంటె ముఖ్యవిషయం ఏమిటంటే, మనమంతా నూతనానుభవం గడించేము.

"సెప్టెంబరులో మనం ఏంచేసేమోచూడండి, ఒక మందుగుండుకొట్టు పేల్చేసేము. 15 సార్లు టెలిగ్రాఫ్, టెలిఫోను తీగలు తెంపేసేము. కమెండెంటు ఆఫీసు తగులపెట్టేము. 10 మంది జర్మనులన్ని చంపేము. ఇదీ మనం చేసినది! దీనివల్ల మన బలాలకి కలిగిన నష్టం యెంత? 100 మందిప్రజలు కాల్చివెయ్యబడ్డారు, మనవాళ్లు 25 గురు చచ్చిపోయేరు.

"పూర్వంకంటె జర్మనులు చాల జాగ్రత్తగా వుంటున్నారు. క్రౌర్యం హెచ్చింది. ప్రజలు క్రమక్రమంగా మననుంచి దిగజారుతున్నారు. ప్రజలనుంచి, పట్టణంనుంచి దూరంఅయిపోయే పరిస్థితులు యేర్పడ్డాయిమనకి.

"సెప్టెంబరునెలలోని మన యెత్తుగడలలో లోపం యెక్కడవుంది?

"మనం ప్రజలతో కలిసి పనిచెయ్యలేదు—అది మొదటిపొరపాటు.

"అడుగడుగుకు ప్రతివోటు చెయ్యగలిగినవి వదిలి, పెద్ద పెద్ద విధ్వంసక కార్యాలు చెయ్యడానికే ప్రయత్నించేము—ఇది రెండవతప్పు.

"పట్టణాలలో విధ్వంసక కార్యాలు ఎవరికివారు వ్యక్తిగతంగా చెయ్యాలి అనే ముఖ్యసూత్రం వదిలి, పూర్వపుమాదిరిగా ఆడంబరంతో గుంపులుగూడి చెయ్యడానికి ప్రయత్నించడం.

"వీటినన్నిటిని దృష్టిలో పెట్టుకొని వేగంగా మన బలాలన్ని పునర్నిర్మాణం చేసేము. దానిఫలితంగా అక్టోబరు మొదటి రెండువారాలలో మనం సాధించినదేమిటి ?

"జర్మనులు ఆక్రమించినవి 17 ఇళ్ళు కాల్చేము. ఫలితాలు తెలియవు. 300 కిటికీలు ధ్వంసంచేసేము. జర్మన్ కమేండెంటు పశుశాలలలోని పశువులన్ని రోగాలుతగిలి అనుపయోగం అయేలా చేసేము. 5, 6 సార్లు టెలిగ్రాఫ్ స్థంభాలు లాగిపారేసేము. ఒక రైలుబండి పడగొట్టేము. రోడ్లమీద 8 మోటార్లు తల్లక్రిందులుచేసి ధ్వంసంచేసేము. వీటన్నిటిమూలంగా జర్మనుల పొగరు, గర్వం అణిగింది. ఇప్పుడు రాత్రులు బయిటికి ఒంటరిగా రావడానికి జంకుతున్నారు. పట్టణంవదిలి బయటికి ఎప్పుడుపోతామా అనివున్నారు.

"3 వ నెంబరు బ్రిగేడులో మంచి వుత్సాహంగా పనిచేసే పార్టిజాన్ ఒకామె వుంది. ఆమెను నెం 19 గా మాత్రమే మనం యెరుగుదుము. ఆమె బాత్ హౌసులో పనిచేస్తూంది. నియమితకాలంకంటె ముందుగానే డ్రాఫ్టు మూసెయ్యడంచేత ఒక జర్మను చచ్చిపోయేడు. 5 గురను హాస్పటలులో చేర్చవలసివచ్చింది. 11 వ నెం. బ్రిగేడులోని మరియొక పార్టిజాను యువతిని జర్మనులు లాండ్రీలో పనికి బలవంతంగా నియమించేరు. ఆమె పట్టుబడకుండా అతి తెలివితేటలతో రెండువందల జతలబట్టలు అంటించేసింది. ఈమధ్య ఇంకొకవిషయం తెలిసింది. జర్మనులకుయిచ్చే నీరు కాచకుండా యిస్తూందిట, ఒక ముసలమ్మ 15 రోజులనుంచి. అందుచేత వారికందరకు జ్వరాలు మొదలయిన రోగాలు వచ్చేయిట.

ప్రతినిధులంతా నవ్వసాగేరు.

"మీకు వేళాకోళంగా వుండవచ్చు. కాని యిదిఅంతా నిజం. ఆలోచించిచూస్తే అదికూడా ఒకవిధమైన సహాయమే.

"ఇంకో విషయం. మనపిల్లల్లో ఒకడిచేత జర్మనులు వాళ్ళ ట్రక్కులకు బలవంతంగా నీరు సప్లయిచేయించుకుంటున్నారు. రాత్రింబగళ్లు విసుగు లేకుండా నీళ్లుమోస్తూంటే, ఆ కుర్రాడిపనికి అంతా ఆశ్చర్యపోయేరు. కాని క్రమ క్రమంగా అన్ని ట్రక్కులు పనికిరాకుండాపోయేయి. లోపమేమిటో ఎవరూ తెలుసుకోలేకపోయేరు. ఆ కుర్రాడు యేంచేసేడు?

"రాత్రిళ్లందు డ్రైవర్లు రేడియేటర్లలో నీరులేకుండా చేస్తూండేవారు. ఎవరూ లేకుండగాచూసి టాప్సు మూసేస్తూండేవాడు. ఉదయం అయేటప్పటికి టాప్సు మూసేసిన రేడియేటర్లు మంచుతో గడ్డకట్టుకుపోయి వుండేవి. అవి యింక సర్వీసుకి అనుపయోగం.

"మనం పొందిన ఈ విజయరహస్యం యేమిటి? విధ్వంసక కార్యాలకి ప్రజాసామాన్యాన్ని మనం సమీకరించడంలోనేవుంది ఈశక్తి.

"శత్రువున్న పట్టణాలలో యెగిరించడం ఒక కొత్తవిషయం. ఆపని చేస్తూనే మనం నూతనానుభవం సేకరించాలి. అవసరాలనుబట్టి నూతనవిధానాలు, ఆయుధాలు వుపయోగంలోకి తెస్తూండాలి.

"ఇక్కడ వున్నవాళ్ళు అందరూకూడ మనం పార్టిజాన్లమని అనుకుంటున్నారు. కాని నా ఉద్దేశంలో అది నిజంకాదు. ఇది అంత ప్రాధాన్యత లేని యుద్ధమా? మనం యిప్పుడు ప్రపంచంలో ఎన్నడు కని విని యెరుంగని యుద్ధం చేస్తున్నాము. ఈ మహాయుద్ధంలో తగుల్కొన్న జర్మను రష్యను సైన్యాల యుద్ధచర్యలకు ప్రజాసామాన్యం చేసేకార్యాలకు అవినాభావసంబంధం వుంది. మనం జర్మనుసైన్యాల వెనుకభాగంలో వున్నాము. రష్యనులు వెనుకతగ్గినంతకాలము జర్మనుల వెనుకభాగంలో గందరగోళము వారిలో భయోత్పాతము కలిగించాలి. కాని మన సైన్యాలు ముప్పుచేయితే శత్రువుని వెనక్కి గెంటుడం ప్రారంభిస్తారో అప్పుడు గందరగోళంకాదు మనం చెయ్యవలసినది, శత్రువు పారిపోవడానికి అవకాశంలేకుండాచేసి, చీల్చి చెండాడ సర్వనాశనం చెయ్యాలి,

"ఈ జర్మనుసైనిక మహాప్రవాహంలో మనం ఒక వల. ఈవల ఎంత జాగ్రత్తగావున్నతే అంతమంచిది.

" దీనినిబట్టి మన యెత్తుగడలు నిశ్చయం అవుతాయి: జర్మనులమీద ఒక పెద్దదాడికాని ఒక విధ్వంసనకార్యంకాని చేసేకంటె, 50 చిన్న చిన్న విధ్వంసనకార్యాలు ఎక్కువ ఉపయోగం. ఇప్పుడు మనం చేసేది బాహాబాహీయుద్ధంకాదు ; జర్మనులు నిలువశక్యంకాకుండా, తినేటప్పుడు, తాగేటప్పుడు, నిద్రపోయేటప్పుడు, సర్వకాలసర్వావస్థలలోను ఏమిచూసినా భయపడేటట్లుగా చేసేటందుకు వారి నిత్యజీవితాలని దుర్భరంచేసే రహస్య యుద్ధం.

" క్రిందటివారం ఇళ్ళమీద మనం వ్రాసినదానికి కొంతఫలితం కలిగింది. బొగ్గుతో గోడలమీద జర్మనుభాషలో వ్రాసినమాటలు మీరుచూసేవుంటారు. వాటిఅర్థం యేమిటి ?

" జర్మనుహంతకుల పేర్లు, దొంగల పేర్లు మాకు అన్నీ తెలుసును. ఎక్కడ దాగివాసరే వెతికి వెతికి చంపుతాం వాళ్ళని.

" తరువాత కొంతమంది పేర్లు యిచ్చేరు.

" క్లైన్ వెజనర్ హంతకుడు. లెఫ్టినెంట్ స్టార్క హంతకుడు, దొంగ "

" ఈ వ్రాతలఫలితంగా జర్మనులలో చాల భయోత్పాతం కలిగిందని నమ్మకమైనవార్త వచ్చింది. ఈ మాటలు అనే ఆయుధాన్ని మనం యింకో విధంగాకూడా వుపయోగిస్తాము.

" మనం ప్రజలతో కలిసి మెలిసి తిరుగుతూండాలి. మనం వాళ్ళకి నచ్చచెప్పి, ఉత్సాహం కలిగించి, అంతిమవిజయం మనదేనని నమ్మకం కలుగచేసి దేశాన్ని శతృవులకు అప్పగించిన ద్రోహుల్ని బయటపెట్టాలి.

" రేపు వుదయమే అన్ని ఇళ్ళగోడలమీద ఈవిధంగా వ్రాయాలి :

" ఈ క్రిందివారు దేశద్రోహులు. జర్మనులకు అమ్ముడుపోయిన ఇగ్నాటీవ్, సోర్కిన్, వాసిల్కివిచ్, టోర్కిన్ అను ద్రోహులు యెక్కడకనిపించినను చంపివేయడానికి నిశ్చయం జరిగింది.

" ముందు మనప్రోగ్రాము ఏమిటి ? ఒకటేను. మందుగుండులతో యుద్ధం. అందుకుగాను మందుగుండులు వుండాలి మనకి. పర్యవసానంగా ఈ పట్టణంలో.

మందుగనులు వున్నవీ, లేనివీ, వున్నట్లయితే ఆ ప్రదేశము, వాటిని తీసుకు వచ్చేవిధానము. ఇదంతా స్కౌట్లనుపంపి ఆచోకీతియ్యాలి.

"రెండవది. ఈ పట్టణంలోని కమ్యూనిస్టులవివరం తెలుసుకుని, వారితో సంబంధాలు ఏర్పరచుకోవాలి. జారుప్రభుత్వపురోజులలో రహస్యనిర్మాణోద్యమపు అనుభవాలుచూస్తే, కొన్ని పేలుడుపదార్థాలు తయారుచెయ్యగలమని తోస్తోంది.

"ఇప్పుడు మనల్ని ఎదుర్కొంటున్న పెద్దసమస్య అదే.

"ఇంక మన హెడ్ క్వార్టర్సువిషయం. మన దళం అడవులలోవుండి కోరోస్టెలేవ్ ఆధిపత్యాన పనిచేస్తున్న పార్టిజాన్ దళంతో కలపడానికి వూహిస్తున్నారు. కాని అతడు కొన్ని మందుగనులు యివ్వచ్చు: పట్టణంలో వున్న జర్మనులమీద బయటినుంచి వాళ్లు, లోపలినుంచి మనము పడి సర్వనాశనం చెయ్యొచ్చు"

"ఓ, ఇంక అంతకంటె మనకి కావలసింది ఏముంది!" అని అధ్యక్షుడు మధ్య అడ్డువచ్చేడు. "ఏదోవిధంగా వీళ్ళందర్ని భరతం పట్టాలి"

కోరోస్టెలేవ్ మాట్లాడడం అయినతరువాత ప్రతినిధులలో ఒకడు లేచేడు.

"జర్మనుల ఫీల్డు పోస్టాఫీసు నేనువున్న బ్లాకులోనే వుంది. మేము యుద్ధరంగానికి వెళ్ళవలసిన టపాసంచులను వెనుకకు, వెనుకకు వెళ్ళవలసిన వాటిని యుద్ధరంగమునకు తారుమారుచేసి పంపేము, అప్పుడే కొన్నిసార్లు. అందుచేత అవన్నీ మళ్ళీ తిరిగివచ్చి పెద్దలాటుగా పోగుపడ్డాయి. సరిచూసి పంపడానికి ఒక వారంరోజులయినా తీసుకుంటుంది."

"ఇప్పుడు అదంతా తగులబెట్టాలిమీరు"

"మేము చెయ్యబోయేదే అది. బహుశః రేపు తగులబెడతాము"

మరిమొక ప్రతినిధి లేచేడు.

"మాఇంటిదగ్గర జర్మనుభాష కొద్దిగా తెలిసినకుర్రాడు వొకడున్నాడు. ఆ కుర్రాడు 'గనులు మాటు పెట్టబడ్డాయి' అనివున్న 5, 6 సైనుబోర్డులు పోగుచేసేడు.

"జర్మనులు ఈ పట్టణం ఆక్రమించినపుడు పూరినుట్టూ బయట ఆ మాదిరి సైనుబోర్డులు పాతడం మీరు చూసేవుంటారు.

"ఆ కుర్రాడు వాటిని తీసుకుపోయి పూరుబయట ఒక రోడ్డు మొగలో నాలుగుచోట్ల పాతేడు. పైకి చూడబోతే అంతా నవ్వులాటగా వుంటుంది. వచ్చిపోయే 'ట్రాఫిక్' అంతా ఆగిపోయింది. 60 కార్లవరకు రోడ్డుమీద ఆగిపోయేయి. డ్రైవర్లు దిగి హడావిడిగా, కేకలువేస్తూ ఇటూ అటూ తిరుగుతున్నారు. మందుగుండలను తీసేసేవారిని పిలిచి ఆ ప్రాంతం అంతా తెగవెతిగించేరు. వాళ్లు రికార్డులు, మ్యాపులు తిరగేసి, ప్రతి గంట పుట్ట గంటలతరబడి వెతికేరు. చివరకు ఏమీ లేకపోవడంచూసి ఎవరో ఈ విధంగా ఏడిపించడానికి చేసేరనుకుని పోయేరు."

"చాలా తెలివైనవాడు ఈ కుర్రాడు. ఇల్లా అన్నామనిచెప్పు అతనితో. ఇంకా యెవరైనా మాట్లాడుతారా?"

అనేకమందిలేచి కొద్ది కొద్దిగా మాట్లాడేరు. చివరకు అంతా వెళ్ళిపోతూన్నారు.

కొరోట్కీవ్, మెడ్నికోవ్ మాత్రం మిగిలేరు.

"ఎప్పుడు వెడతావునువ్వు?" అని అడిగేడు మెడ్నికోవు.

"ఇప్పుడే"

కొరోట్కీవ్ గుడ్డలమూట ఒకటితీసి విప్పేడు మాసిపోయిన జర్మను ఆర్మీకోటు, బూట్లు, మరికొన్ని బట్టలు వున్నాయి

"నిన్ను పంపించడం అంటే నాకు యెందుకో భయంగావుంది. నికోలా వాసీలివిచ్. కాని వెళ్ళకతప్పదు. యేంచెయ్యం"

"చెక్ సైనికునివేషం వేసుకుంటాను—ఆ వేషం వేసుకుంటే మారిపోగలను. రష్యనులు పట్టుకుని ఖైదుచేసేరని, పారిపోతున్నానని చెబుతాను. జర్మనులు గుర్తుపడతారనేభయం నాకు యెప్పుడూలేదు; కాని ప్రాజాప్ దళాన్ని కలుసుకోలేనేమో అని భయపడుతున్నాను. అలెగ్జాండర్ ఇవానోవిచ్ వార్త తెలిపి 3 రోజులయింది. ఇదివరకు యెన్నడూ వార్తలుపంపకుండా వుండలేదు యిన్నిరోజులు."

"ఆ—మరేమీ విశేషంవుండదు. వుంటే తెలియదూ మనకి. కొన్నా స్టైలివ్ వాళ్ళకి దొరికితే వూరంతా చాటింపుకూడా వేయిద్దురువాళ్ళు ఈ పాటికి. మరేమీ భయంలేదు"

కొరోట్కోవ్ జర్మనుయూనిఫారం తొడిగేడు.

"ఏమీ! ఎవరేనా నిన్ను అనుమానించి ఎవరు అని అడుగుతే ఏం చెబుతావు?" అన్నాడు మెడ్నికోవ్.

"అప్పుడు ఏంచేసేదీ ఇప్పుడుఅడక్కు. అప్పటికంగతి యిప్పుడెందుకు. వట్టి చాదస్తుమనిషివిమాడాను నేను. ఎంతకాలానికి కలుసుకుంటామో మళ్ళీ—ఏదీ చెయ్యి."

ఆతడు మెడ్నికోవుదగ్గిరికివెళ్ళి కరస్పర్శచేసేడు.

"ఎల్లా నడవాలో మరచిపోకు!" అని మెడ్నికోవు హెచ్చరించేడు.

"ఆ—అల్లాగే వెళ్ళివస్తా" అన్నాడు కొరోట్కోవు.

పూర్తిగా అలసిపోయి, అడుగుతీసి అడుగువెయ్యలేని వ్యక్తిలా కాళ్ళు ఈడ్చుకుంటూ, వెనకతిరగకుండా గదివిడిచి వెళ్ళిపోయేడు. ఆ వేషంలో అతను కొరోట్కోవుఅని యెవ్వరు గుర్తించలేరు.

ఇల్మెన్ సరస్తీరపు కీకారణ్యాలు. ఆ అడవులలో పుట్టిపెరిగినవాళ్ళు కూడా అక్కడి రహస్యాలు, మలుపులు, మారుదోవలు అన్నీ ఎరుగరు.

శతాబ్దాలనాటి ఆ అరణ్యాలు, వాటి రహస్యాలు, జీబురుమంటూ భయంగొల్పే అక్కడి తాళ్ళపాకలలో జరిగిన ఘాతుకకృత్యాలు, కాలగర్భంలో పూడిపోయిన కంకాళాలు ఎవరు కనివిని ఎరుగరు.

అన్ని నదులు, చిత్తడినేలలు అవడంచేత వాటిని తగలబెట్టడానికి కూడా సాధ్యంకాదు. నరికి పారెయ్యడానికయినా ఒకటి, రెండు కావు.

వెలికర్ నదినుంచి ఇల్మెన్ సరస్సువరకు, ఆ మహారణ్యాలు అనేక మారుదోవలతోను, ఊబదారులతోను నిండివున్నవి.

యుద్ధం జరుగుతూన్నది ఆ అరణ్యాలలోనే. శత్రువుకి గుట్టుగా యుద్ధం చెయ్యడమంత కష్టం ఉండబోదేమో. చచ్చిపోయేవ్యక్తి ఆత్మనాశం

ఆ అంతులేని నిశ్శబ్దంలో అణగిపోతుంది. వందగజాలు దాటి తుపాకిగుండుకూడ పోలేదు. చీమలుదూరని ఆ కాండవిలో టాంకులు నడవలేవు. చిత్తడి నేలలు, సరస్సులు అవడంచేత గుర్రాలు దిగబడిపోతాయి......

తెలుసుకుంటే వాళ్ళు జలదరించే అడవికోట !

ఇప్పుడు జరుగుతూన్న ఈ మహాయుద్ధంలో అడవుల ప్రాముఖ్యం యెంతోవుంది—వుండబోతుంది. ప్రజల్ని రక్షించే దుర్భేద్యమైనకోట. ఆధునిక విజ్ఞానశాస్త్రాలైన యే మారణయంత్రాలు, యేవీ దానిని ఛేదించలేవు.

జర్మనులు ఆ అడవులలో దాడం ప్రశ్నార్థకమే. ఆ ఆటవిక రహస్యాలు తెలియనివారికది అడుగడుగున కష్టాలు కల్పిస్తుంది. ఒకటేమిటి, భయపడేవాళ్ళని నాశనంచేస్తుంది. ఆ రహస్యాలు ఎరిగి ఆశ్రయంపొందిన వాళ్ళని రక్షిస్తుంది!......

• •

ఆ అరణ్యంలో మనుష్యసంచారంకూడ లేదు. రాత్రంతా మంచు కురవడంచేత చెట్లు, నేల ఎక్కడచూసినా తెల్లటి దుప్పటి పరచినట్లుగా వుంది.

ఆ అడవిలో కొరోట్యేవ్‌కి రెండోసారి జర్మను బజాన మాటువేసుకుపో తూన్న ఆ ఒంటరి మనిషి కనుపించేడు. కొరోట్యేవుని చూడగానే ఆవ్యక్తి తొందరగా పక్కకి తప్పుకున్నాడు. కాని కొరోట్యేవ్ పరుగెత్తుకుపోయి పట్టుకుని ఆపేడు.

“తాతా, ఎక్కడికి వెళుతున్నావు ?”

గజగజ వణుకుతూ ఆ ముసలాయన నమస్కరించేడు.

“అయ్యా, హెర్ ఆఫీసర్, నన్ను చంపకు. గింజలు లేక యెక్కడైనా దొరుకుతాయేమోనని వెళ్ళు... ఏపాపం లేదు.”

మిత్రుడైనవాని మాటలలో తన యెదుటవున్న వ్యక్తి రష్యనుడని ఆతనికి తెలియదు, చెప్పినా నమ్మడు.

ముసలోడిలా నక్కుతుంటూ, అస్పష్టంగా సమాధానాలు యిచ్చేడు. కొరోట్యేవు అతని సంచిని వదలకొట్టగానే ఎగిరించేసి అడవిలో మాయమయిపోయేడు.

అడవిలో కొన్నిచెట్లకి నిప్పుపెట్టడంచేత పొగవాసన వేస్తోంది. ఆ ప్రాంతంలో మంచు పొగ మారి నల్లబడిపోయింది.

ఆ కాలిబాట యెక్కడికి పోతుంది? మంచువూరు నేలమట్టంచెయ్యబడింది. అందుచేత ఆ బాట మనుష్యసంచారంవున్న ప్రదేశానికి యెక్కడికి వెళ్ళదు.

ఒక పెద్ద దేవదారుచెట్టుమొదట కుట్టుమిషనుఒకటి పడివుంది. ఎవరిది అది? ఎందుకు అక్కడ విడిచిపెట్టేరు?......పిల్లలు ఆడుకునే బొమ్మ ఒకటి ఆ అడవిలోని ప్రవాహప్రక్కన పడివుంది. నరాల్ని కొరికే చలి బాధకి కొంకిరించుకుపోయిన యేచిన్న చేతులు వదిలిపెట్టేసాయో దానిని, మళ్ళీ దాన్నెవడైనా తీసుకోనేలేదు.

గోడప్రక్కగావున్న గోడకు, ప్రసిద్ధప్రదేశాలకి ఫలితాలు తెలియచేసే బిల్-బోర్డు ఒకటి వేళ్లాడుతూంది. ఇవన్నీ శీతాల రమ్యమైన భూభాగంలోని అనేక ప్రదేశాలను సూచిస్తాయి. ఆ ప్రదేశాలు చేరడానికి ఎంతకాలం పడుతుంది? ఎన్ని దారుణముహూర్తాలు చెయ్యాల్సివుంటుంది!

కాలిపోయిన గుడిసెదగ్గర ఒక కుక్క మొరుగుతూ బాటసారిని అనుసరించింది.

ఇంకా కొంతదూరంపోయేసరికి కొరోట్కోవ్‌కి యిద్దరు ఆడవాళ్ళు యెదురయ్యేరు. వాళ్లు వాళ్ళూళ్ళకి వెడుతున్నారు. అక్కడేమైనా మనవాళ్ళు వున్నారన్న నమ్మకంలేదు, వాళ్ళకి.

“ఆ వెధవలు మాస్కో పట్టుకున్నారని అంటున్నారు. నిజమేనా!” అంది అందులో ఒకామె.

“అయితే అవనీ; అవన్నాళ్ళొచ్చి పోరాడకేం వెళ్ళిపోతారే” అంది రెండో ఆమె.

“ఇక్కడ నిజంగా అడుక్కునేవ్యక్తిని అయిపోయేను నేను.”

కొరోట్కోవ్ క్షేమంగా ఎదిరివూరు చేరతానని, ఆ గ్రామాన జర్మనులు అక్కడలేరని తెలుసుకుని, చిన్నపిల్లల శానిటోరియంలో వుంటున్న పోల్జ

కోవుని కలుసుకోడానికి వెళ్ళేడు. షార్బిజాన్ హెడ్ క్వార్టర్సుకు వెళ్ళాలంటే అతనిని తీసుగువెళ్ళాలి.

*   *   *   *

చుట్టూ పార్కు, మస్త అందమైన భవనాలతో ఆ శానిటోరియం కేథరిన్ కాలంనాటినుంచి వుంది. అందులో ప్రస్తుతం జర్మన్ ప్యూనిటివ్ దళం మకాంచేసివుంది.

కంగాళీగావున్న పార్కుదోవలలో కర్రతోచేసిన కొంగలు, గుర్రాలు ఆడుకొనేవాళ్ళులేక విచారసూచకంగా నిలబడివున్నాయి. పిల్లలు ఆడుకునే పరికరాలన్నీ వుపయోగించేవారులేక ఎక్కడివక్కడే పడివున్నాయి. పిల్లలు ఆడుకున్న చిహ్నాలు యింకా మాయని ఇసగపోసు మంచుతో కప్పడివుంది. శానిటోరియం బిల్డింగుదగ్గర పక్షులులేని కర్రగూళ్ళుమాత్రం మిగిలివున్నాయి, రాటలమీద. ఆ రాటలమీద పిల్లలపేర్లతోవున్న సైన్ బోర్డులు గాలికి కొట్టుకుంటున్నాయి.

పూర్వము భోజనశాలగా వుపయోగించే క్రింది అంతస్తులో సైనికులు మకాంచేసేరు. గోడలమీద చిత్రించిన నానారంగులచిత్రాలు, రెడ్ క్రాస్లు, తప్పడమయిపోయిన గ్లోబులతోసహా కమ్ముకున్నవి అల్లాగే వున్నాయి.

ఆఫీసర్లు కెప్టెన్ పాల్ వెబెర్, సెకండ్ లెఫ్టినెంటు రిఖ్డ్ష్ట్రాస్కు, పై అంతస్తులో వరాలగావున్న ఒక గదిలో వుంటున్నారు. ఆగది కిటికీనుంచి చూస్తే ఒక కోనేరు, దానివెనుకనున్న పూరు కనిపిస్తాయి.

సైనికులు, మూడేళ్ళమంచాలను దగ్గరగాచేర్చి ఒక్కొక్కొక్కగా అమర్చుకున్నారు.

ఆఫీసర్లు పిల్లల టేబులున్ని కుర్చీలుగాను, ఐరన్ బోర్డు టేబులుగాను వుపయోగిస్తున్నారు. ఇక్కడ వారికి అక్కరంగా ఒక వాష్ స్టాండు, రెండు పక్కలు వున్నాయి. ఆఫీసర్ల పడకగదులకి కనబడే కోనేరు, ఆవెనుకనున్న పూరుకు వెనక ఒక పెద్ద గుట్టవుంది. దానిమీద ఇవాన్ ది టెర్రిబుల్ కాలం నాటిది చర్చి ఒకటివుంది.

కెప్టెన్, పూర్వప్రమాణరీగా ఆ చర్చి గంటలు ప్రతిరోజు మోగిస్తూండాలని ఆజ్ఞాపించేడు. కాని రష్యను లెకరు అందుకు అంగీకరించకపోవడం చేత, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఆగంట మోగించడానికి ఒక సైనికుడు చెర్చిదగ్గరకు వెళ్ళి 2, 3 నిమిషాలు తాడులాగుతూ గంటవాయిస్తూండేవాడు.

ప్రతిరోజు సాయంత్రము, ఉదయము కెప్టెన్ వెజినర్ ఆగదిలో కిటికీ దగ్గర చాలసేపు ప్రకృతిసౌందర్యం చూస్తూ తన్మయుడై కూర్చునివుంటాడు. అందంగావున్నా, యెందుకో తెలియదు—భయంగొలుపుతూంటుంది, ఆ అడవి దృశ్యం.

అతనికి తోచినచోట ఒక ఎస్టేటు ఎన్నుకోమంటే ఇంకా దక్షిణమున యుక్రెయినులో చూస్తాడు. ఇక్కడకూడ అతనికి సుఖంగా బాగానే వుండును, దిక్కుమాలిన ఈ యుద్ధం లేకుండావుంటే.

మామూలురోజులలో అంత యిబ్బందిలేదు. కాని, వర్షంకురిసినరోజున, మంచు పడేరోజున మాత్రం మనిషికి నిజంగా పిచ్చియెత్తిపోతుందంటే ఆశ్చర్యంలేదు. ఇంకా రాత్రులుఅయితే చెప్పనవసరమేలేదు. అంతచీకటిరాత్రులు మనం యెక్కడా చూడం. అందుచేతనే వాటిని 'పాస్ట్రిజాన్ రాత్రులు' అంటారు. వెన్నెలరాత్రులయినాసరే వర్షం కురిసినా, కాస్త పొగమంచు ఆవరించినా, మంచు కురిసినా అంతా కటికచీకటే.

అది అటువంటి రాత్రి. కన్ను కన్ను పొడుచుకున్నా కానరావడం లేదు. ఈదరగాలి తీవ్రంగా వీస్తూంది. దూరానవున్న అడవిలో చెట్లు అన్నీ సంచారంచేస్తున్నాయా అన్నట్లు గాలికి ఊగిస్తున్నాయి.

కెప్టెన్ వెజినర్ వూళ్ళోనుంచి మకాముకు తిరిగివస్తున్నాడు. కాని టోరియం పార్కువరకు లాంతరుతీసుకుని సహాయంగా వున్నాడుయిక్సరు. కాని అక్కడనుంచి వొంటరిగావడంచేత చిరు చిటుకుమంటే ఆగిపోతూ, జాగ్రత్తగా వస్తున్నాడు. అన్నివైపులనుంచి ఏదో మీదకురాస్తున్నట్లుంది, నిలవనా వణికిపోయేడు. "వెర్రివాత్రి!" కాని అప్పుడువస్తూ యిల్లు దగ్గరలోనేవుంది.

కెప్టెన్ నెమ్మదిగా తడుముకుంటూ వరండామీదికి యెక్కేడు. గుమ్మంకోసం యెంతవెతికినా దొరకలేదు. లోపల సైనికుల కోలాహలం వినిపిస్తూనేవుంది. గోడమీద గట్టిగాతట్టేడు. కాని ఎవరూ వినిపించుకోలేదు. ఇంకా గట్టిగాకొట్టేడు. అయినా లోపలగోలలో వినబడలేదు. ప్రాణంవిసిగి మౌజరు తీసి పిడతో గోడమీద కొట్టేడు.

"కిటికీదొరికినా బాగుండును. అద్దాలుబద్దలుకొట్టి కేకేసివుందును" అనుకున్నాడు.

అప్పుడే ఆతని తుపాకిదెబ్బ కిటికీగ్లాసుకి తగలడం, అద్దం తుత్తునియలై ధ్వనితో పడిపోవడం జరిగింది. ఆదాటిగా కుర్చీలు జరిగినధ్వని, రివాల్వర్లు తీసినచప్పుడు స్పష్టంగా వినబడింది ఆతనికి. ఆఖరుకు తలుపు బార్లా విడివడి, ఒకరినొకరు తోసుకుంటూ గుంపుగా కొందరు జర్మనులు బయటకువచ్చి, చీకట్లో కనిపించక వెజిగర్ మీద పడ్డారు. ఆతడు క్రిందపడిపోకుండా సంబాళించుకుని నిలబడ్డాడు.

"ఏయ్, వెనక్కి పొండి!" అని అర్చి, వారినందర్ని గదిలోకి తొండేసేడు.

"సార్జెంట్, ఏమిటీ! గుమ్మందగ్గర యెవరు కాపలాలేరేమి! ఈ కేకలు, చప్పట్లు ఏమిటి? బార్‌రూములావుందే!" అన్నాడు వెజర్.

గదిలో అంతవరకూ పడుకుని నిద్రపోతూన్నవాళ్ళు తుళ్ళిపడిలేచి ఠంచనుగా అటెన్షన్లో నిలబడ్డారు.

"ఇల్లా గద్దలేనాలేకుండా వుండడానికి వీలులేదు! యుద్ధం ఇది. నిశ్శబ్దంగావుండడం, బయట సెంట్రీని ఖండం చెయ్యాలి!"

గిర్రుతిరిగి మేడమెట్లు యెక్కేడు. చీకటి భయంచేత కలిగినజడుపు యింకా వదలలేదు ఆతన్ని.

గదితలుపు లోపలవేసివుంది.

"[illegible]! తలుపుతియ్యి"

లెఫ్టినెంటు లోపలవున్నాడు; కాని, వెంటనే తలుపుతియ్యలేదు.

"నీకేమైనా డిస్టర్బెన్సు కలగచేస్తున్నానా, రిచర్డ్!" అని అడిగేడు కెప్టెన్.

"అబ్బే, అల్లాంటిదేంలేదు. ఈ తాడులో చిక్కుకోవడంచేత ఆలస్యం అయింది అంతే." టేబులుమీద పడివున్న పిల్లలకోట్లు, సూట్లు, జోళ్ళు చూసి కెప్టెన్ తలపంకించేడు.

"ఇవన్నీ యెక్కడివి!"

"ఈవేళ సెర్చిఫలితం, కెప్టెన్! నేలకొట్టులోకివెళ్ళి చూస్తునుగదా, మన కాపలాదారు, ఆ పొడుగాటి దవ్వను, మగ్గుగొల్లిని దాచివుంచేడు. మనం యిక్కడవుండగానే క్రింద ఒక్క పేగోలగావుంది"

"అవును. దానికి కట్టుబాటుచేసేను." అన్నాడు సెనర్ నిర్లక్ష్యంగా "అయితే ఆవిషయం అంతా సరిచూసేవా?"

"ఆ— రేపు యింకో కాపలావాడిని చూస్తాను నేను."

"మంచిది. డ్రింక్స్ యేమైనా వున్నాయా రిచర్డ్?"

"కెప్టెన్, బాగా చీకటిగావుందా?"

"'చీకటిగావుందా' అని అడుగుతున్నావా! అలక్ష్యంగా శక్తి బాంబు నెత్తిమీద వేళ్ళాడుతూవున్నట్లుగావుంది ఆ చీకట్లోంచిరావడానికి"

"ఈ మానసికభయం అంటుకొనేలాంటిది. రాత్రిళ్ళంటె నాకు కూడా భయంగానేవుంటూంది" అన్నాడు స్టార్క్, మోకాళ్ళమీద నిలబడి, తాడుకొస ఒకటి పళ్ళతో నొక్కిపట్టి ప్యాకింగుచేస్తూ.

"ఇవన్నీ అవతలపడెయ్యి, రిచర్డ్, పైడైనాటిని, కాస్త త్రాగుదాం విశ్రాంతిగా. అయితే యిప్పుడు వాచ్‌మన్ ఎవరున్నారూ!"

"వాడు టీచరు అనుకుంటాను" అన్నాడు లెఫ్టినెంటు, అదానిదిగా రెండోకట్టు కడుతూ. "ఏదో దుర్దినంలోనే మనదగ్గర వాచ్‌మన్‌గా చేరడమనుకుంటాను. ఏమయినా యిబ్బందిలేదు యిప్పుడు మనకి. అయినా వచ్చింది—ఒక్కనిమిషం......"

కెప్టెన్ టేబులుముందు కూర్చున్నాడు.

"క్రాస్నోగ్రైవ్ శవాన్ని బోధారోవ్ యిప్పుడే తీసుకువచ్చేడు. 30 మంది ప్రజలు గుర్తుపట్టేరు. ఏమీ సందేహంలేదు. వాడే"

"వాడే! బాగుంది! మంచిమాట విన్నాం. కాగితాలన్నీ సిద్ధంగా వున్నాయా?"

"ఆ"

మూడు ప్యాకెట్లను లెఫ్టినెంటు త్వరగా మంచంక్రిందికి తోసేసి "ఇప్పటికి దొరికేడు" అన్నాడు.

ప్రైవేటు ఒకడు చాలసేపటినుంచి బయట నిలబడివున్నట్లున్నాడు; సమయంకోసం చూస్తూ. రెండుచేతులతోను 'ట్రే' తీసుకుని లోపలికి వచ్చేడు. ఒకచేతిక్రింద సీసాఒకటి — రెండవచేతినుంచి బీరుతోవున్న 'కూజా' వేళ్ళాడుతూంది.

"వాళ్ళ బీరు అసహ్యంగావుంటుంది. కాని బ్రాందీమాత్రం చాలా బాగుంటుంది. తాగుతే అదే తాగాలి" అన్నాడు లెఫ్టినెంటు, 'రోస్టు హామ్' కేజేడి, షాసెట్లో, ఫిష్ సెలాడ్ వున్న పాత్రలమీద మూతలుతీసి క్రిందపెడుతూ.

"కెప్టెన్, చూస్తున్నావేమిటి, రా పద; నిజంగా క్రాస్నోగ్రైవ్ దొరకడం మన అదృష్టం"

"ఈ చీకటిరాత్రిళ్ళు నా ప్రాణాలు కొరికేస్తున్నాయి. కూర్చోడానికికూడా వీలులేదు. వెన్నెలరాత్రులలోనే యుద్ధం జరుగుతూంటే బాగుండును......" అన్నాడు కెప్టెన్ అటువైపే చూస్తూ.

"వెన్నెల వేసవికాలపురోజులలో యుద్ధం బాగా సాగుతుంది; కాని మనం అనుకున్నట్లు జరగదూ......బోధారోవ్ యింకా వార్తలు ఏమీ తీసుకురాలేదూ!" అని ఇంకోవిషయం ఎత్తుకున్నాడు లెఫ్టినెంటు, అతని మనస్సు యింకోవిషయంమీదికి మార్చడానికి.

"క్రాస్నోగ్రైవు పార్టిజాన్ దళం అంతా ఛిన్నాభిన్నం అయిందని, చావగా మిగిలినవాళ్లు పారిపోవడానికి సిద్ధంచేసుకుంటున్నారని చెబుతున్నారు"

"ఇక నేమి! ఇంక సెలవుకు అడుగు. తప్పకుండా దొరుకుతుంది"

వెజర్ మాట్లాడలేదు. కొవ్వువత్తి దీపంకేసిచూస్తూ, లేతఆకుపచ్చ వర్ణంగావున్న దవడలమీదిచర్మం అదేపనిగా మెలిపెడుతున్నాడు.

స్టార్క్ అతనిచెయ్యి అందుకున్నాడు.

"ఆగు. ఏమిటిది! నీస్థితిచూస్తే ఆత్మహత్యకూడా చేసుకొనేటట్లు వుంది. నీ గ్లాసుయిదిగో తీసుకో. కొంచెం బ్రాందికూడా కలిపేను"

"ఓ, మరీమంచిది, తృప్తితీరా తాగి, పడుకుని నిద్రపోదాం. దా— ఈ విచారంఅంతా ఎక్కడిదక్కడే పోతుంది. చీకటిరాత్రిలయితేమాత్రం భయమేమిటి! ఎల్లాగో కాలక్షేపం చేసుకుపోదాం, ఏం?"

"కెప్టెన్, నామాటవిను. నరాలనిస్సత్తువకి, రక్తం టానిక్‌లా పని చేస్తుంది. నరాల బలహీనతే కాదు, అన్నావు!. వేడిరక్తం చిలకరించాలి! అనారోగ్యంగావుందా! వెంటనే రక్తం చిలకరించు! దానితో నూతన యవ్వనం వస్తుంది. ఇది నే చెప్పేదికాదు, పెద్ద పెద్దవాళ్ళు అనేకమంది యిచ్చిన అభిప్రాయం. వేడిరక్తం ఉత్సాహాన్ని రేకెత్తిస్తుంది. కెప్టెన్ అది......"

"ఈవిషయం అప్పుడే లక్షసార్లు చెప్పేవు"

"నేను చెప్పేది నిజమేనా! కష్టాలచేత ఆశ్చర్యంకలిగినప్పుడు నేను చెప్పినట్లుచెయ్యి, ఫలిపిల్లవు అయిపోతావు. ఆమాత్రంపని చెయ్యనివాడు వట్టిపిరికిపంద అన్నమాట"

"నేను పిరికిపందను కాను; సుస్తీగావున్నాను అంతే"

"ఏదైనాసరే. మనం కులాసాగా తిరగాలిఅంటే ఎవరినో చంపడం కంటె మంచిమందులేదు"

"అనేక మందులున్నాయి......"

"ఏయితర మందులు ఉపయోగించవు" అన్నాడు స్టార్క్. "ఇది ఒక్కటేమందు. నువ్వు జర్మన్‌జాతీయుడ వయినట్లయితే నాసలహా అంగీకరిస్తావు. అది వెచ్చగా, చక్కగా శరీరానికి తగులుతే......చావులవల్ల

ప్రయోజనం ఏముంది! చంపి తృప్తిగా రక్తస్నానం చెయ్యి! సమస్త రోగాలు వదిలిపోతాయి..."

అతను బ్రాందీగ్లాసు యెత్తిపట్టుకున్నాడు పైకి. కర్నల్ యామాసుగుచి రెండుగుక్కల్లో గ్లాసు ఖాళీచేసేసేడు.

"ఇంకోవిషయంవుంది. నువ్వు ప్రియురాలు లేకుండగా గడుపుతూండావ్. చాలకాలంవరకు రక్తం చల్లకపోతే, అసలు చల్లకపోయినట్లుగానే చాలాప్రమాదం. తరుచుగా స్త్రీసంపర్కం లేకపోతే పుంసత్వమే పోతుంది నాకు. మగశక్తి నిలబడాలంటే ఆడవాళ్ళని కలుస్తూండాలి. రక్తంవిషయంలోకూడా అంతే. తరుచుగా చల్లుతూండాలి అదికూడా..."

"అయితే అవచ్చు" అని కెప్టెన్ నవ్వేసి వూరుకున్నాడు.

"నేనుచెప్పేది నిజమని అంగీకరిస్తావా! తాగినప్పుడు యెప్పుడు అబద్ధం చెప్పనునేను"

క్రిందసైనికులు అప్పుడే నిద్రపోయేరు. వరండామీది సెంట్రీ అప్రమత్తంగా తిరుగుతున్నాడు. ఆఫీసర్లు తెగతాగి సొమ్మసిల్లేయాక లేవడానికి కూడా ఓపికలేక టేబులుమీదవాలి అల్లాగే నిద్రపోయేరు కుర్చీలలో.

* * * *

చీకటిగాఢాంధకారంగావుంది, ఆరాత్రి. కొరోట్స్కీవ్, కోజీయుద్గింకి సాయంకాలానికే వచ్చిచేరేడు. కాని బాగా చీకటిపడేవరకు అక్కడే ఒక యింట్లో దాగివున్నాడు. అర్ధరాత్రి. అంతా మాటుమణిగింది. అతను దాగివున్నయింటి సొట్టి జాన్ తోడుకునితీసుకొని సెంట్రీకి కనబడకుండా వెనక్కగా సాకి శానిటోరియం పార్కులోకివచ్చేడు. ఆ రెండువందలగజాలమేరా దాటిరావడానికి ఒక గంటసేపుపట్టింది. ఏమాత్రం చప్పుడయి వారిజాడ శత్రువులకి తెలిసినా యింక పారిపోయే అవకాశంకూడా లేదు. చావు మూడిందన్నమాటే.

ఈ శ్రమకుమించిన ఫలంవుంది, యిది దాటివెడితే. శత్రువులతో వుంటూ, వారిరహస్యాలన్నీ సంగ్రహించిన టీ-సున్ ద్వారా అనేక అమూల్య విషయాలు తెలుస్తాయి.

ఆరాత్రి గాలికూడా పాట్జాన్‌లకు అనుకూలంగా వీస్తోంది. సెంట్రీకి ఆ గాలిహోరులో వారు యిద్దరు పాకుతున్న సవ్వడి వినబడలేదు. పార్కు చుట్టువున్న దడిలో ఒకచోట కొంచెం ఖాళీవుంది. అక్కడినుంచి పార్కులో నడిచి వెళ్ళవచ్చు. ఇక్కడ అంత ప్రమాదంలేదు.

ఇప్పుడు నెమ్మదిగా నిచ్చెనమీదనుంచి సెలకొట్టుగోలకిదిగి, చెప్పగా వుక్కగావున్న సన్నటిదోవకుండా పాకివెడితే నడవలోకి వెళుతుంది ఆదోవ. ఇక్కడ స్వేచ్ఛగా వూపిరిపీల్చుకోవచ్చు, యితరులకంట పడతామనే భయం లేకుండా. నెమ్మదిగా తలుపుతట్టిన ధ్వని. నిశ్శబ్దం. మళ్ళీ ధ్వని. నిశ్శబ్దం. తిరిగి ఆదేధ్వని. చీకటికోణంగావున్న ప్రదేశంలోకి తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి.

కోన్‌స్ట్యేవుకి చెమటపట్టింది. తను, కూడావున్న కుర్రాడు తప్ప యెవరు యెదురుపడలేదు. భూగృహంలో మనుష్యసంచారంవున్న జాడలేదు యెక్కడా.

"ఎవరునువ్వు, వాస్యావేనా ?" రహస్యంగా ఎవరో అడిగిన ధ్వని వినబడింది.

"నేనే" అని ఆ కుర్రాడుకూడా అంతే నెమ్మదిగాను సమాధానం యిచ్చేడు.

"కూడా యెవరినైనా తీసుకువచ్చేవా ! యిద్దరువున్నారామీరు !"

"అవును"

లోపలికి వెళ్ళగానే తలుపులు మళ్ళీ నెమ్మదిగా మూసుకుపోయేయి. కోన్‌స్ట్యేవు హడలిపోయేడు. ఒక కంఠధ్వని, బహుశా ట్రీ-సదే అయివుంటుంది, యింతాకటికంటె గట్టిగా వినబడింది.

"నన్ను కలుసుకుని మాట్లాడవలసినఅవసరం వుందా !"

"అవును" కోన్‌స్ట్యేవు సమాధానంయిచ్చేడు. "పెన్కోవ్‌స్కీ దగ్గర్నుంచి"

"ఏమిటి ?"

"అలెగ్జాండర్ ఇవానోవిచ్‌ని కలుసుకోవాలి".....నిశ్శబ్దం.

"అతన్ని ఏ క్షణంలో కలుసుకోవాలి" అన్నాడు కొరోట్కోవ్ తిరిగి.

"ఇప్పుడు ఆ క్షణంలేదు" అని సమాధానం వచ్చింది.

"అయితే యిప్పుడు ఏం చెయ్యను? కొంచెం మాట్లాడవలసిన పనుంది, దీపం వెలిగించడానికి వీలవుతుందా!"

"వీలులేదు. ఇక్కడ వుండనూ కూడదు మీరు. జర్మనులు నన్ను అనుమానిస్తున్నారు. తెలిసిందా వాస్యా? ఇంక నన్ను చూడటానికి రాకు"

"ఒక్కసారి వెలిగించు దీపం" అన్నాడు కొరోట్కోవ్.

"కొంచెం సలహా యివ్వాలి. పార్టిజాన్ దళాన్ని కలుసుకోనిదే వెనక్కి తిరిగి పట్నానికి పోయే అవకాశం లేదు. వినపడిందా?"

"ఆ; దీపం వెలిగిస్తావుండు. కాని నువ్వు ఒక్కడవే వుండాలి. నీతో వున్న అతనిని వెంటనే వెనక్కి పంపెయ్యాలి...వాస్యా బయటికి వెళ్ళు"

తలుపు చప్పుడు. నిశ్శబ్దం. అగ్గిపుల్ల గీసిన చప్పుడు వినపడింది.

"మహా ఆపద తటస్థించింది ఈ వేళ నాకు. ఈ దీపపు వెలుగులో నీకే తెలియవచ్చు, ఏమిటో. కంగారు మాత్రం పడకు" అన్న మాటలు వినిపించేయి కొరోట్కోవ్‌కి. అగ్గిపుల్ల వెలుగుకి కళ్ళు చిట్లించేడు.

అదొక చిన్నగది. పొడుగుగా, కృశించివున్న (ఆ—అతడే! అనుకున్నాడు కొరోట్కోవ్) టీచరు కొవ్వొత్తిని ఒక సీసామూతికి అమరుస్తున్నాడు.

"పట్నవాసాలలో కూడా మీరు చాలా కష్టాలకు అలవాటుపడి రాటుతేలేరు. ఇవొక లెక్క అనిపించవు నేమో మీకు; అయినా చూడు...—

టీచరు చేతితో చూపించిన వైపు చూసేడు కొరోట్కోవ్.

ముగ్గురు పిల్లల శవాలు గడ్డిమీద పడివున్నాయి. మైనపు గుడ్డ పడేసినట్లుంది. (అది రక్తం కడుక్కట్టి అల్లావుంది అని తోచింది కొరోట్కోవ్‌కి)

"అందులో ఒకడు కొనవూపిరితో వున్నాడు. అయితే యెల్లా రక్షించను?" అన్నాడు టీచరు సన్నని స్వరంతో రహస్యంగా. "కొంతవరకు గాయాలకి కట్లు కట్టేను, నువ్వు డాక్టరువు కావూ!... ఏం చెయ్యగలం, ఆ మిగిలిన కాస్త ప్రాణం పొద్దుట తీసేస్తారు"

అతడు దృష్టి ఆవైపునుంచి మళ్ళించలేకపోయేడు. అందులో ఒకడు మూలబాధపడుతూ గిల గిల తన్నుకున్నాడు. చేతులు కర్రపుల్లల్లా వున్నాయి. టోపీ ముఖాన్ని కప్పేసింది. చేతివేళ్ళు చూస్తే యింకా ప్రాణం వున్నట్లుగా కనిపించింది. కొర్గోట్క్యోవ్ ముట్టుకుచూసేడు—అప్పుడే బిగదీసుకుపోయేయి.

"ఈ కుర్రాడు అంటే చాలా ప్రేమ నాకు" అన్నాడు టీచరు. "చాల తెలివైనవాడు. యుద్ధరంగంలో తనతండ్రికి తరుచుగా వుత్తరాలు రాస్తూండేవాడు. ఈవూరు జర్మనులు ఆక్రమించినది మొదలు 'డైరీ' ప్రారంభించేడు. ఆపుస్తకంచదువుతే గుండెలు కరిగిపోతాయి. అటువంటిపుస్తకం యిదివరకు యెవ్వరూ వ్రాసియుండరు! అకాలమృత్యువువాతపడ్డాడు. తలలో ఆరు గుళ్ళు దూరేయి. ఇంత తెలివైనవాడికికూడా అన్ని గుళ్ళు అవసరంలేదు. కాని ఈ కుర్రాడు..." టీచరు కొర్గోట్క్యోవ్ బుజంమీద చెయ్యివేసి రెండోశవంకేసి తిప్పేడు. అతడు వెల్లకిలా పడివున్నాడు. అందమైన వుంగరాలజుట్టు, విశాలమైన తెల్లటి నుదురు......అంతకంటె భయంకరదృశ్యం వుండదు.

"అతనిని నేను పెంచుతున్నాను. పాపం, యెవ్వరులేరు అతనికి. తొమ్మిదోయేడు. ఎంతమంచివాడు......"

కొర్గోట్క్యోవ్ అతనిచెయ్యి పట్టుకున్నాడు.

"ఇది యెల్లా సంభవించింది?"

"ఈవేళ యిక్కడవుండే ఆఫీసరు ఒకడు యిక్కడికిరావడం తటస్థించింది. నేను యిక్కడ కాపలాదారుగావుండడం నువ్వు యెరిగేవుంటావు. యిదివరకువున్న పరిచయంకొద్దీ పిల్లలు రహస్యంగా యిక్కడికివస్తూంటారు యుద్ధపువిషయాలు చెప్పమనీ, కథలుచెప్పమనీ అడుగుతూంటారు. ఇక్కడికి రావద్దని యెన్నోసార్లు చెప్పేను. కాని మానేవారు కాదు. నిజంగా, వాళ్ళు లేకుండా నాకూ తోచేదికాదు. నేను వూళ్ళోకివెళ్ళడానికి వీలులేదు. అంచేత బయట ప్రపంచంతో ఏమైనా సంబంధంవుంచే కిరవ్వారానే—..."

మధ్య కొర్గోట్క్యోవ్ అడ్డువచ్చేడు.

"యిక్కడినుంచి మనం వెళ్ళిపోయేవుపాయం చూడాలి"

కొరొట్క్యోవ్ తనతో మాట్లాడుతున్నాడనే విషయం టీచరు కొంత సేపటివరకు గ్రహించలేరు.

"నిజమే. కాని నాకుకూడా గాయం తగిలిందన్న విషయం యింకా చెప్పలేదు. గుండెలమీద తగిలింది. చాలా బాధ పెడుతూంది"

నెమ్మదిగా వంగి తన పెంపుడుకొడుకు ముఖం ముద్దుపెట్టుకున్నాడు.

"నా చిట్టితండ్రీ......"

కొరొట్క్యోవు ఏమాత్రం ఆలస్యంకూడదని గ్రహించేడు.

"గాయపడిన ఆ మూడో కుర్రాణ్ణి ఇక్కడే వదిలిపెట్టాలి—తీసుకు వెళ్ళలేము, టీచరుని తీసుకుని వెళ్ళిపోవాలి" అనుకుని, గాయపడ్డ కుర్రాడి కేసిచూసి, వెంటనే ముఖంతిప్పుకున్నాడు. ఆకుర్రాడు నిద్రపోతున్నాడనో, స్మారకంలేకుండా పడిపోయేడనో అనుకున్నాడు కొరొట్క్యోవు; కాని ఏడుపుచేత ఎర్రపడ్డ రెండుకళ్ళు రెప్పవెయ్యకుండా—భయంతోటి ఆశపుట్టి పడేటట్టు తనకేసి చూస్తూండడంచూసి కొరొట్క్యోవ్ వుద్దేశంమారింది.

"నువ్వు నడవకలవా ?" కొరొట్క్యోవ్ టీచర్ని అడిగేడు.

"ప్రయత్నించిచూస్తాను"

"అయితే లే. నేను ఈ కుర్రాణ్ణి తీసుకువస్తాను. నువ్వు నడిచిరా"

"ఎక్కడికి ! ఈ వూళ్ళోవాళ్ళు కొరొట్క్యోవు శవాన్ని గుర్తుపట్టేరు. అతని పార్టిజాన్ దళం అంతా చెదిరిపోయింది. అందులో ఒక దేశద్రోహి వుండి వుంటాడు. బొఖారోవ్ అనేవానికి ఒక ద్రోహితో సంబంధం వుందనిమాత్రం తెలుసును నాకు. ఎక్కడికి వెళదాం మనం ! వూళ్ళోకా ! తెల్లవారేక వూళ్ళోవాళ్ళందర్ని చంపించాలనివుందా నీకు !" అని అడిగేడు టీచరు.

"ఇంకో దళంతో చేరుదాం"

గాయపడ్డ కుర్రాడికేసి చూసేడు టీచరు.

"కాన్‌స్టాన్‌టైన్ కంటిమీద పగిలింది. కాలికికూడ గాయం తగిలింది. గుడ్డలుకూడా లేవు. ఆ వెధవలు రక్తంతో తడిసిన ఫెల్ట్‌బూట్లుకూడా ఎత్తుకుపోయేరు. [illegible] సరిగావుంది"

"లే మరి. వెళ్ళిపోదాం" అన్నాడు కొనొట్క్యేవ్.

"కాన్‌స్టాన్‌టైను, నేను యింకోవిధంగా నిశ్చయించేము. శత్రుసందర్ని భస్మంచేస్తాము; తలుపులు గొళ్ళెలుపెట్టి ఇల్లు అంటించడానికి నిశ్చయించేము" అన్నాడు టీవరు.

"ఈ కుర్రాడిది ఈవూరేనా?"

"ష—ష" అన్నాడు కాన్‌స్టాన్‌టైన్ అస్పష్టంగా. "నేను ఘుషాత్రివ్ కొడుకుని"

"ఆ—తెలిసింది. వాళ్ళయింటికితీసుకువెళ్ళి దిగపెడతాను. పార్టిజాన్ దళంతో కలుసుకోనేటందుకు ఘుషాత్రివ్ సహాయం తీసుకుంటాను"

"ఎవరు, మానాన్నా?" అని అడిగేడు కాన్‌స్టాన్‌టైన్ ధైర్యంగా "నాన్న ఆ సహాయం చెయ్యకలడు. అతను కొనొట్రైటివ్ దళంలోవాడే. అన్నిరహస్యాలు యెరుగును......పీటర్ సెమ్యనోవిచ్ యింటికివెళ్ళండి; యెమిల్కావో అడవికాపలావాడు అతను. అక్కడికి వెళ్ళడానికి మావాళ్లు దోవచూపిస్తారు"

"ఇక్కడ శత్రుసందర్ని భస్మంచేస్తాను, నేను. కాన్‌స్టాన్‌టైన్! చలితో బాధపడుతున్నారు; వెచ్చగావుండేలా చేస్తాను వాళ్ళకి. ఈపిల్లల్ని చంపినపగ తీర్చుకోనిదే నామనస్సుకి శాంతిలేదు......" అని టీవరు కొనొట్క్యేవువైపు తిరిగేడు.

"పసిపిల్లల్ని ఖూనీచెయ్యడంకంటె ఘోరం యేమైనావుందా! పిల్లల్నిచంపుతూంటే వూరుకోవాలను. మనం బ్రతికినా చచ్చినా ఒకటే అప్పుడు......కళ్ళయెదుటే నిలువునా కాల్చి చంపేస్తున్నారు......"

కొనొట్క్యేవు కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగేయి.

"నీ విషయమై వెంటనే ఏదోనిర్ధారణ చెయ్యాలి" అన్నాడు కష్టంమీద "ఏవిధంగా సహాయపడగలను నేను?"

"నేను చెయ్యదల్చుకున్నదంతా యితరులసహాయం అక్కర్లేకుండా స్వయంగా చేసుకోగలను" ముఖం తుడుచుకుంటూ అన్నాడు టీవరు.

"కాన్‌స్టాన్‌టైన్‌ను ఏం చెయ్యడం అనే ప్రశ్నే బాధిస్తూంది నన్ను; కాని నువ్వు ఆతనిని తీసుకుపోతానంటే నా భారం సహం తగ్గుతుంది"

"నిన్నుకూడా తీసుకుపోతాను. కాని సురక్షితంగా దాటించకలనో లేనో అని భయంగావుంది"

"షుపోరిన్‌ని కలుసుకోగలిగినట్లయితే, జర్మనులున్న ఈ శానిటోరియముకు ఈవేళ నిప్పుపెట్టేసని చెప్పు అతనితో."

"అల్లాగే—తప్పక చెబుతాను"

కొరట్కోవు వంగి నెమ్మదిగా ఆ గాయపడ్డకుర్రాణ్ణి చేతుల్లోకి తీసుకున్నాడు. వణుకుతూన్న రెండుచేతులు అతని మెడని చుట్టుకున్నాయి. వేడి కన్నీటిబొట్టు ఒకటి ఆ కుర్రాడిబుగ్గమీద పడింది.

"ఏడవకు" అని ఆ కుర్రాడు అతనిచెవిలో చెప్పేడు. "ఎల్లాగో దాటిపోతాలం, భయంలేదు. నన్ను మాత్రం వదిలెయ్యకు"

టీసుదీపం పూదేసి, వారిని బయటకి తీసుకువచ్చేడు.

సెంట్రీవున్నచోటునుంచి పాకి వెళ్ళేటప్పుడు సమస్తం మరిచిపోయేడు ఒక్కటేమాట చెప్పేడు. "నిశ్శబ్దంగావుండు. ఎంతబాధగావున్నాసరే మాట్లాడకు"

సమాధానమా అన్నట్లు కాన్‌స్టాన్‌టైన్ అతనిని ఇంకా గట్టిగా పట్టుకున్నాడు.

* * * *

శుఖోవు యుద్ధరంగంలోని హెడ్‌క్వార్టర్సుకి వెడతానని బయలుదేరి చాలారోజులయింది. అప్పటినుంచీ అతనిజాడలేదు. ఈలోపుగా ప్రతిరోజు ప్రజలు అనేకస్థలాలనుంచి సెమెన్కోయింటికి వస్తూన్నారు. పార్టిజాన్ దళం పునర్నిర్మించడంవిషయం ఇంక ఆలస్యంచెయ్యడానికి వీలులేదు. శుఖోవు వచ్చేవరకు ఆగకుండా పార్టిజాన్ దళంలో విరివిగా ప్రజన్ని చేర్చుకొనే ప్రయత్నం చెయ్యాలని, జిల్లాకమిటీ ప్రతినిధి వస్తేంకూడ అడగాలని, త్వరలోనే ఆ ప్రతినిధి పార్టిజాన్ హెడ్‌క్వార్టర్సుకి వస్తున్నాడని వ్రాసేడు. ఎల్లాగయినా ఇంకా కొన్నిరోజులు నిరీక్షించడానికే నిశ్చయించాడు సెమెన్కో.

ఒకరోజు రాత్రి ఘుపోవ్ నెవెస్కీ ఇంటితలుపు తోసికొని వేగంగా గదిలోకి వెళ్ళేడు. ఫెల్టుబూట్లనిండావున్న మంచుముద్దా తుడుచుకోకుండా నెవెస్కీని లేపి తనతోకూడ తీసికొనివచ్చిన కొరోట్కోవును చూపిస్తూ అన్నాడు:

"ఇతనే జిల్లాకమిటీ ప్రతినిధి. పరిస్థితులన్నీ వివరించి వెంటనే మీ రొకనిశ్చయానికి రావాలి"

పూర్తిగా గుడ్డలువేసుకొని నిద్రిస్తూయున్న నెవెస్కీ లేచివచ్చి "కామ్రేడ్! దయచేయండి. ఏవిషయం మాట్లాడ్డానికొచ్చేరు?"

కొంత సంభాషణ అయాక కొరోట్కోవు జేబులోంచి ఒక నోటుబుక్కు తీసేడు.

"నాతోకూడా యిద్దరు సమిష్టివ్యవసాయరైతుల్ని రాజకీయసంబంధమైన పనులమీద తీసుకొనివచ్చేను"

"ఏమిటా రాజకీయసంబంధమైనపనులు?"

సమిష్టివ్యవసాయరైతులిద్దరు లోపలికివచ్చేరు. నెవెస్కీ వారికేసి చూచేడు. ఆ యిద్దరునూడ అతనికి చిరపరిచితులే.

"మీసహాయం కావలసివచ్చేరువీరు" అన్నాడు కొరోట్కోవు "సెక్టర్ కమాండెంట్ రేపు సాయంకాలంలోపుగా అన్ని గుఱ్ఱాల్ని స్వాధీనంచేయవలసిందని ఆజ్ఞాపించింది. అంటే 75 గుఱ్ఱాలు, 75 స్లెడ్జిబండ్లు పట్టుకుపోతారన్నమాట, రెండు సమిష్టివ్యవసాయక్షేత్రాలనుంచి......"

"పీటర్ సెమ్యొనోవిచ్, మమ్మల్ని దీన్లోనుంచి తప్పించండి. గుఱ్ఱాలన్నింటినీ వారు తోలుకుపోతారండి. మీకు కావలసిన వీలన్నీ మేంచేస్తాము" అన్నాడొకరైతు.

"ఏమిటి, ఫీదర్! నువ్వేమంటావు?" అని ఘుపోవ్ని అడిగేడు నెవెస్కీ.

"చెప్పేందుకేముంది, వీళ్ళు చెప్పేట్లుగా గుఱ్ఱాలన్నింటిని తోలి తెచ్చుకోండి. ఆజ్ఞాపించినట్లయితే రేపే జరుగుతుంది పని. కాని ఒకనియమం

సాధ్యం గక్కుండచ్చు. యిందులో ఉక్రైనాలో ప్రారంభించినా ముందుగా మా యిద్దరు ఉండేయ్యాలి నాకు”

వైసోక్కర్ణు చెప్పిపోవడానికి లేచేరు.

“మీ సహాయానికి మేము కృతజ్ఞులం. మీరు లేచిరా; యింకా మాకి చాలాపనుంది”

* * * *

నెవెస్కీ, కోనోట్కోవులు అక్కడే కూర్చున్నారు. సలోకేరా, సోవెట్ లేకపోతే నిద్రపోతున్నారు. నిద్రపోతున్నవారి ఉచ్ఛ్వాసనిశ్వాసలు. కూడా స్పష్టంగా వినిపిస్తున్నాయి, ఆ యిద్దరు కూర్చున్న చోటుకి.

కోనోట్కోవ్ నిశ్శబ్దంగా కూర్చున్నాడు. చాలసేపటివరకు ఎవరు మాట్లాడలేదు. ఆఖరుకు నెవెస్కీయే ప్రారంభించేడు సంభాషణ.

“కామ్రేడ్ కోనోట్కోవ, నువ్వు కమాండరుగా వుంటా; నేను నీ క్రింద పనిచేస్తాను. అంత బాధ్యత వహించేసామర్థ్యం లేదు నాకు”

“నీకున్న సమర్థతలు; ఈ ప్రాంతం ఫక్రీలు నిన్ను యెరుగుదురు. నీయందు నమ్మకం వుండికూడాను. నాకు చేతనయిన సహాయంమాత్రం చేస్తాను నేను” అని సమాధానం యిచ్చేడు కోనోట్కోవు.

“కొన్ని సలహాలు యిచ్చినట్లయితే చాలు......దానికి సంబంధించిన పుస్తకాలు యేమైనావున్నాయా !”

“కావలసినన్ని పుస్తకాలువున్నాయి. కాని, వాటి అవసరంలేదు యిప్పుడు, పీటర్ నెమ్యనోవిచ్.”

“ఏం, ఎందుచేత ? ఈ పార్టిజాన్ యుద్ధపద్ధతులు బహుపురాతనమైనవి. ఆ పూర్వపు యుద్ధానుభవాలు ఎంతో వుపయోగిస్తాయి”

“ఇప్పుడు మనం చేసే యుద్ధంమాదిరి యుద్ధం యిదివరకు యెవ్వరు చెయ్యలేదు. మనమాదిరి పార్టిజాన్లు కొద్దిమంది ఇదివరకువున్నా వారికి మనకు ఆట్టే పోలికలు లేవు. పీటర్ I కాలంనాటి పార్టిజాన్ల విషయం చూడు. చార్లెస్ XII మీద వారు చేసినయుద్ధాలు యుక్రెయిన్‌లో బహుశ

వ్యాప్తంగా పెరిగేయి. కాని వారెవరు? సుశిక్షిత సైన్యం నుంచి విడిపడి పోయిన దాన్నిగూర్చి. తిరిగి సైన్యంతో కలుసుకొనేవరకు కొద్దికాలమే యుద్ధం చేసినవారిని, సమానంగా పెద్దసమస్యలు యెదుర్కోలేరు. ఫ్రెడరిక్ ది గ్రేట్ కాలంలో ప్రష్యనులను యెదుర్కొన్న ఆస్ట్రియనులను చూడు. వారు మనమాదిరిగానే పార్టిజాన్ దళాలను తయారుచేసేరు. ఆ రోజులలో హంగేరియనులు, క్రొయేషియనులు, సెర్బులు జర్మనీలోకి దండయాత్రలు చేసేరు. ఏడు సంవత్సరాల యుద్ధంలో మన అలెగ్జాండర్ సువారోవ్ లాంటివాళ్ళు బెర్లిన్‌మీద జరిపిన పార్టిజాన్ దండయాత్ర ప్రసిద్ధిపొందింది. ఆ తరువాత పోల్టావ్, డేనిస్‌దేవిడోవ్, ఫిగ్నర్ మొదలయినవాళ్ళనేకమంది వున్నారు. వారినుంచి నేర్చుకోవలసినవిషయాలు అనేకం వున్నాయి. వాసిలీసాను గురించి యెప్పుడయినా విన్నావా? ఆమె నైకి వ్రాసియున్నట్లయితే బాగుండియుండును. రహస్యజీవితాలు గడిపిన పూర్వపు బోల్షివిక్కులనుంచికూడా మనం చాలా నేర్చుకోవలసివుంది. ఇంకా అంతర్యుద్ధకాలంలో పార్టిజానులు వున్నారు. కాని, అంతకంటె ముఖ్యం ఏమిటంటే మనం స్వానుభవాన్నుంచే నేర్చుకోవాలి అనేకవిషయాలు.....వ్యవసాయం చెయ్యడం. ట్రాక్టర్లు నడిపించడం.....ఆహారాలకి దాడులు మీ జిల్లాలో ఎన్ని ట్రాక్టర్లు మూసేసేరు జర్మనులు!"

నెవెస్కీ మాట్లాడలేదు.

"ఇదవైమాట" అన్నాడు కోరోట్కోవు నోటుపుస్తకాలోకి చూస్తూ. "పరిస్థితులు ఈవిధంగా వున్నాయి"

"నా శక్తికిమించినపని"

"పరిస్థితులు యింత విషమంగా వున్నాయి కనకనే బాధ్యత నీమీద వేస్తూంటం. ప్రతిఫలం కోరకుండా విశ్రాంతిపగళ్ళు కష్టపడి పనిచెయ్యాలి. మనుష్యప్రయత్నానికి సాధ్యం కానిదేముంది?"

"నికోలాయ్ వాసిలీవిచ్, నాకీ కార్యక్రమానికి నేనే తగితే" అని అడిగేడు నెవెస్కీ "నేనేపు వదలేను యింకేమీ. మళ్ళీ గ్రామానికి ప్రస్తుతుండి.

నువ్వు చెప్పేనది వింటున్నానే కాని మనసు చెదిరిపోతుంది. స్వయంగా నేనే వెళితే ఏమవుతుంది?"

"నేనుకూడా అదే చెప్పాలని అనుకున్నాను. కాని నన్ను అపార్థం చేసుకుంటావేమోనని భయపడి వూరుకున్నాను. నువ్వు వెళ్ళడం అంత వుత్తమమైనపని లేదు"

"సరే. అయితే, రేపు వుదయం బయలుదేరుతా. ఇక్కడి విషయాలు నువ్వు చూస్తూండు"

"రేపు వెళతావా. బాగుంది. నువ్వు వెళ్ళాక ఇక్కడ ఏం జరుగుతుందో చెబుతానువుండు"

"జ్యోతిషం చెబుతావా?"

"జ్యోతిషంకి ఏముంది? ముందు కార్యక్రమం. నీ స్థానంలో ఘుప్రోవుని నియమించు. అల్లా చెయ్యడం మంచిది"

కొరోట్క్యోవు మళ్ళీ నోటుబుక్కులో పేజీలు తిరగేసేడు. ముందు 10 రోజులకు తను నిశ్చయించి ఏర్పరచిన కార్యక్రమం చదివేడు.

అందులో ముఖ్యవిషయాలు—వివిధ యుద్ధరంగాలలోని పరిస్థితులను గురించి మీటింగులు పెట్టి ప్రజలకు తెలియచెయ్యడం. ఆ మీటింగులలో దేశద్రోహులయిన ముగ్గురను చంపాలని తీర్మానించడము, జర్మను కారు రిపైర్ షాపును ధ్వంసంచెయ్యడము, వీటన్నిటికంటె ప్రధానవిషయం ఇంకొకటి వుంది స్కౌట్ల ద్వారా, ఒక రైలుస్టేషనులో జర్మను సైన్యాలకు కావలసిన సప్లయిలు తీసుకువచ్చిన రైలుబండి ఆగివుందని, రైతులదగ్గర తీసుకున్న గుర్రాలు, స్త్రీలు ఈ సరుకున్నీ దిగుమతిచేసి తీసుకుపోవడానికేనని, తెలిసింది. ఆ రైలుస్టేషను ఆక్రమించుకోవాలి.

"నీలాంటి తెలివయినవాడు జనరల్‌గావుండాలి, నికీటా వాసిలీవిచ్" అంటూ నెవెస్కీ కొరోట్క్యోవుతో కరస్పర్శ చేసేడు.

మూడు రోజులయింది. పార్టిజాన్ హెడ్ క్వార్టర్సులోవున్న ఒక అహంకారంతో నెవెస్కీ టీ తాగుతూ తన డిటాచ్‌మెంటునుగురించిన విషయాలు చెబుతున్నాడు. అసలు క్లోవు హెడ్ క్వార్టర్సుకు రానేలేదు.

ఆ సాయంకాలం నెవెస్కీ ఇచ్చిన రిపోర్టు పై ప్రదేశిక తరువాత ఆ వుద్యోగి చేతులకి తుకోర్జని పూర్తిగా మస్తాయి చిరునవ్వుతో నెవెస్కీని ఫీల్డ్‌మార్షల్ క్వార్టర్సుకి పంపుతున్నాడు.

"సెంట్లు రూపం రాసుకున్నారు, విశేషం ఏమైనా వుందా?" అని అడిగేడు నెవెస్కీ.

"జఖారిన్ వచ్చేడు"

"జఖారిన్ ఎవరు?"

"ఎప్పుడూ వినలేదు? సరే, నువ్వే చూస్తావు కామా, పద" అని దారితీసేడు.

ఒక అందమైన సరస్సువొడ్డునుంచి వెడుతూంది వారి కారు. రోడ్డు ఎగుడు దిగుడుగా వుంది. వెన్నెల పుచ్చపువ్వులా కాస్తూంది. చంద్రకిరణాలు నీటిమీద పడి వెండిపూతపూసినట్లు తళతళ లాడుతూంది. ఒక ద్వీపంమీద కట్టిన చర్చి అస్పష్టంగా కనిపిస్తూంది. యుద్ధానికి వస్తూన్న అనేక సైనిక దళాలు యెదురయేయి వారికి. జర్మను ఆక్రమిత ప్రదేశాలనుంచి తండోప తండాలుగా వెళ్ళిపోతూన్న ప్రజల్ని దాటిపోతూన్నారు. రోడ్డువార పడిపోయున్న సమిష్టివ్యవసాయ క్షేత్రపు పశువులు అనేకం కనిపించేయి. తల్లక్రిందులయిపోయిన బళ్ళు, బాంబుగోతులు దాటి ముందుకుపోయి, చిట్టచివరకు ఫీల్డ్‌మార్షల్ క్వార్టర్సు చేరుకున్నారు.

అక్కడ [illegible] కలుసుకొన అవసరం లేకపోయింది. కాని, నెవెస్కీ మామూలు [illegible] [illegible]. [illegible] క్వార్టర్సు [illegible] టీ తాగడం, [illegible] ప్రారంభించేరు. [illegible] బాగా పడుతూండగా [illegible] కి బయలువచ్చేడు.

ఇప్పుడే మాస్కోనుంచి వచ్చిన జఖారిన్ అను కమిసార్ వారి [illegible].

[illegible] జఖారిన్, [illegible]

“పీటర్ సెమ్యనోవిచ్, కూర్చోగలరు” అని కూడా వున్న అక్కడ నెజ్విస్కీతో రహస్యంగా చెవులో అని అక్కడి తలుపులు తోసేడు.

గుమ్మంలో వారికి పొడుగుగా కృశంగా వున్న వ్యక్తి ఎదురయేడు. ఎవరితోనో కుస్తీకి సిద్ధపడుతున్నట్లు చొక్కా చేతులు మడిచి, దండాలు కట్టుకుని వున్నాడు.

“కోర్ట్రైవ్ దళ్ నుంచేనా!” ఇవాంగారు ఎదురుచూడకుండానే వచ్చి అందుకున్నాడు. “ఎవరు మీరు! మీకేం కావాలి?”

“ఎమెనెలోవ్ గారిలా అడవి జీవులా వుండే నన్ను ఎమిలోవ్ అంటారు. కాని నా పూర్తి పేరు పీటర్ సెమ్యనోవిచ్ నెజ్విస్కీ.”

చిన్న నవ్వు నవ్వుతూ, చిరునవ్వుతో జఖారిన్ ఇల్లా అన్నాడు.

“మీరేమీ తొందరగా ప్రశాంతంగా మరి..... కూర్చోండి, అన్ని సంగతులు సవిస్తరంగా చెప్పండి”

నెజ్విస్కీ అంతక్రితం జరిగిన సంగతులన్నీ తిరిగి చెప్పడం మొదలుపెట్టేడు. జఖారిన్ మధ్య మధ్య అడ్డుపడి ప్రశ్నలు వేస్తూ వచ్చేడు.

ప్రజల ‘మూడ్’ ఎల్లావుందనీ, ఉప్పు, అగ్గిపెట్టెలు మొదలయినవి దొరకటమున్నాయనీ, వర్తకులు వచ్చే ఎన్నికల్లో మూగనేరని, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోని గడ్డిని రైతులు స్వాధీనం చేసుకోవటం జరుగుతున్నదా — అటువంటి నెజ్విస్కీ సరిగా ఎరుగని అనేక సంగతులు అడిగేడు.

పరిశుభ్రమైన దుస్తులతో వున్న ఒక యువతి రెండు గ్లాసులలో టీ తెచ్చి బల్లమీద పెట్టింది. అందులో ఒక గ్లాసు జఖారిన్ కు అనే సంగతి తెలియక రెండు గ్లాసులు ఖాళీచేసేసేడు. తనవాక్కు పూర్తిచేసేటప్పటికి ఆమె మరి రెండు గ్లాసులలో టీ తీసుకువచ్చి: ఒకటి జఖారిన్ ఎదుట, రెండవది నెజ్విస్కీ ఎదుట పెట్టింది.

“అలాగా వుందా” అనుకొని నెజ్విస్కీ సంతోషంతో మళ్ళీ చెప్పటం ప్రారంభించేడు.

జఖారిన్ లేచి, పెన్సిల్ నోటుపుస్తకం మీద పెట్టేడు.

"ఏ పనిలోనయినా సరే, సరియైన దృక్పథంనుంచి చూడకపో అన్నిటికన్న ప్రమాదమయింది. అది లోపించినప్పుడు ఇంక మనం తప్పటడుగులు వేసేస్తున్నట్టే. ఇదిమాత్రం గుర్తుంచుకో" అంటూ లూసి చేతులు ఊపుతూ, గోడను వేళ్లాడుతున్న పెద్ద మేప్ దగ్గరకు వెళ్ళాడు. చూపుడు వేలుతో ఉత్తరానికి ఉన్న కొండలనుంచి క్రిందవరకు ఒక రేఖగా గీత గీశాడు. "ఈ ప్రాంతం అంతటా నాజీకి నిలవడానికి నీడలేకుండా చేసి సర్వనాశనం చెయ్యాలి మనం. ప్రతీకారమే విధానంయింది: మిత్రుల్లో ఒక కుర్రాణ్ణి చంపేశేరనుకో — ప్రతీకారం ఆ కుర్రాణ్ణి చంపిన ఒక జర్మన్ సైనికుణ్ణి చంపడం కాని, ఆ హత్యాచారం చేసినవాడిమీద కసి తీర్చుకోవడం కాని చెయ్యాలి. లేక ఒక ఊరు కాల్చేసేననుకో — అందుకోసం ప్రతీకారం చెయ్యాలి. అనిష్టంగా అయినా మనతోకూడ ప్రజల్ని తీసుకురాగలుగుతాము. తన కొడుకుని చంపినందుకుగాని, తన ఇల్లు కాల్చినందుకుగాని ప్రతీకారం తీసుకుంటున్నామంటే సమర్థుడైతే ప్రతి పౌరుడు తప్పక ముందుకు వస్తాడు. ఏమంటావు, సెబాస్టి? వస్తాడా?"

"తప్పక వస్తాడు"

మరిగి ఖార్టిక్ ప్రారంభించాడు:

"పార్టిజాన్ యుద్ధభాగమంతా ప్రతీకారం వహించాలి. మీరు ఆ ప్రకారంగా పనిచెయ్యాలి. ఎక్కడ యెటువంటి కష్టాలు వచ్చినా, ఎక్కడ ప్రజల బాధలు అనుభవిస్తున్నా అదే మీ స్థానం. పార్టిజాన్ అదృశ్య ప్రజాసేవకుడు అనేమాట మరవకండి. అతనిమీద, పార్టిజాన్ యుద్ధం చెయ్యడమే కాక ప్రజల నాయకత్వాన్ని వహించి శక్తివృద్ధి చెయ్యవలసిన భారంకూడా వుంది. ఒక్కరోజయినా సరే మనం వృథా చెయ్యరాదు. నిన్ను నాలుగైదు గ్రామాలకి కార్యదర్శిగా నియమిస్తున్నాను. కొంచెం విశ్రాంతి తీసుకుని మళ్ళీ వెళ్ళు...... క్షేమంగా, సత్వరంగా చేరుకుంటావు. నూతన సహాయాలు యివ్వడానికి సిద్ధపడు. గ్రామాలలో వీలైనంత అనుకూలంగా ఉపయోగించుకోవడానికి ప్రయత్నించు. అంతేకాక మిత్రులైనవాళ్ళు వుండాల

దమే యుద్ధం. వెనకతీసేమంటే సర్వనాశనమైందన్నమాటే. మనము ప్రజలు కూడా ఈ యుద్ధాలలో గడిపేస్తాము. మనపని మొదలుచేసి సిద్ధంచేస్తాను కోడం శుద్ధవారంపాటు......పరాజయాలకి, కష్టాలకి అధైర్యపడకూడదు. పరాజయాలు ప్రతివారికీ కలుగుతాయి; వాటికి నిబ్బరకలిగినవారిని పరీక్షించిచూసి మన దళంలో చేర్చుకుంటూండాలి "

నెవెస్కీ లేచి, జఖారిన్ వైపు చెయ్యిజాచేడు;

" కామ్రేడ్ కమిసార్, నీమాటలవల్ల నూతనోత్సాహం కలిగింది "

ఒకరిచేతులొకరు పట్టుకొనే వరండాలోకివచ్చేరు, సోదరులమాదిరిగా.

నిద్రమత్తుగావున్న యుద్ధసైనికులు గోతాలువదిలి నిలబడ్డారు.

" ఇతనిని కల్నల్ బొగోదుఖోవ్ దగ్గరికి తీసుకువెళ్ళు మిగిలినవిషయాలు అతను చూస్తాడు "

తనకి కావలసినవిషయాలన్నీ తెలుసుకొని నెవెస్కీ హెడ్ క్వార్టర్సునుంచి బయటకు వచ్చేటప్పటికి తూర్పు తెల్లారుతూంది.

ఎక్కడో దగ్గరగాలో విమానప్రతికూల ఫిరంగులు మోగుతున్నాయి.

వెల వెల బారుతూన్న నీలాకాశంనుంచి విమానాలహోరు వినపడుతూంది. సర్లైటు కాలుతూన్న కాంతికి దిక్చక్రముమీద అరుణోదయ కాంతిగా వుంది. నెవెస్కీ కళ్లు మూసుగన్నాడు:

" ఈ రోజున నాకు యుద్ధంచేసే ప్రథమావకాశం కలిగింది——"

* * * *

రెండు సరిహద్దు [illegible] నుంచి ' [illegible] ' 7వ [illegible] [illegible] వోలుకువచ్చి ఆవలిలో సిద్ధపరిచిపెట్టేను. [illegible] [illegible] గా ఈ గుప్తప్రశాలమీద [illegible] [illegible] వేగంతో [illegible] ఆ పక్క, వూళ్ళలోని [illegible], [illegible] సైనికులు స్వాధీనపరచుకొని [illegible] కాపలాక్రింద [illegible] పంపేను. [illegible] వెళ్ళేటందానే దోవలో [illegible] [illegible] 20 [illegible] [illegible] [illegible].

వెంటనే ఆ 40 బళ్ళమీద రైలులోని సామానులు ఎక్కించుకోవడం ప్రారంభమయింది. మరియొక గంటకి మరికొన్ని బళ్ళు వచ్చి, వాటిమీదకూడ సామగ్రి యెక్కించడం చురుకుగా సాగుతూంది. ఈ ఆఖరున వచ్చిన 15 బళ్ళకు ఘుషోవ్ నాయకుడు.

చీకటి పడుతూంది.

"ఇదేసమయం" అని ఘుషోవ్ కొర్లోట్కోవ్ చెవులో చెప్పేడు. జర్మనులు కనపడ్డప్పుడల్లా వంగి వంగి సలాములు కొడుతూ కొర్లోట్కోవ్ సామానులు లెక్క చూసుకుంటున్నాడు.

పార్టిజాన్లు పెద్ద పెద్ద పెట్టెలు, బుట్టలు రైలులోనుంచి దించి నెత్తి బళ్ళమీద వేస్తున్నారు. సామగ్రి ఎక్కించడం పూర్తి అయిన బళ్ళు మౌనంగా రోడ్డుమీద నిలబడివున్నాయి వరసగా.

ఈ బళ్ళయెదుట దూరంగా అడవిమొగలో యుద్ధసైనికులు కాపలా కాస్తున్నారు.

జర్మనులందరు స్టేషనువద్ద, ఆకౌంట్లు చూస్తూ కొందరు, రైలు పొడుగునా వెలుగులువేసి సామాను యెంతజరిగిందో, యెంతదిగాలో చూస్తూ మరికొందరు అడావిడిగావున్నారు.

ఘుషోవ్ రైలుపొడుగునా నడుస్తూ ఒక్కసారి అజమాయిషీచేసి వచ్చేడు. అతనికంద అందరు యెవరిస్థానాల్లోవాళ్ళు సిద్ధంగావున్నారు. కొర్లోట్కోవ్ కాగితాలుతీసుకొని అధికారిదగ్గరికి వెళ్ళేడు. ఘుషోవ్ కోటులోంచి ఒక గ్రెనేడుతీసి కిటికీలోనుంచి స్టేషను బిల్డింగు లోపలికి విసిరేడు.

ఆ పేలుడుకి రైలుకూడా గజగజలాడింది. రైలుదగ్గర నిలబడివున్న పార్టిజానులు [illegible] రైఫిల్లు స్టేషనులోకి పేల్చేరు. అనంతరం [illegible] ప్రత్యేకమైన పేలుడులు ప్రారంభమయేయి.

[illegible] జరిగిన వెంటనే స్టేషనులోని [illegible] ఘుషోవ్. [illegible] జరిగిందో [illegible] లేకపోయింది. [illegible]

మిగిలినవాళ్లు ఏమవుతున్నారో అతను చూడలేకపోయేడు. కాని, రైలు పట్టాలమీద అతనికి ఎదురుగానున్న ఇంజను అంటుకుని మంటలు బయలు దేరేయి. ఆ వెలుతురులో ఉండటం ప్రమాదమని వెంటనే అక్కడినుంచి పరుగెత్తి దగ్గిర్లో వున్న పళ్ళ దుకాణంలో దూరేడు.

పరిస్థితి అంతా స్పష్టమయింది.

రైలుపెట్టెలు అన్నీ తగులబడుతున్నాయి. వాటిలోనుంచి తప్పించుకోగలిగిన జవానులు రైలుకట్టవారనుంచి కాలుస్తున్నారు.

సైనికులు నిలబడివున్న చోటునుంచికూడా అప్పుడప్పుడు కాల్పుల చప్పుళ్ళు వినబడుతున్నాయి.

ఇంతలో ఒక కేక వినపడింది అతనికి.

"కేదర్, వెళ్ళిపోవచ్చా?"

"ఈ మంటలు చాలవు. మనం వెళ్ళగానే ఆర్పేస్తారు వెధవలు".

"చాలకేం — ఇంక 'ఆల్కహాలు' అంటుకుంటే కావలసినన్ని మంటలు"

"అయినా అప్పటివరకు ఆగుదాం"

షెడ్ షాంక్‌లో వంగి రైలుపెట్టెలవారగా పరుగెత్తుతూ పెట్రోలుసీసాలు పెట్టెల్లోకి విసురుతున్నాడు. వెంటనే మంటలు అంటుకున్నాయి. మిగతా గ్యారిసన్ చివర పెట్టెల్లోని మంటలకి ఇంధనాలు వేస్తున్నారు. కొందరు ఓనిక్ స్టేషన్ బిల్డింగు ముఖద్వారం తగులబెట్టేరు.

"ఇంక వెళ్ళొచ్చు. నాతో రండి" అని కేకేసేడు ఘోష్. తుపాకి గుళ్ళనుంచి తప్పించుకోవడానికి గోడలవారగా పాకుతూ, అకాత్తుగా పరుగెత్తి బోర్లాపడుకుంటూ, మళ్ళీలేచి పరుగెత్తుతూ, మంటల వెలుతురుకి పట్టపగలులావున్న ఆ ప్రదేశంనుంచి శరవేగంగా పరుగెత్తి రైల్వే క్వార్టర్సు వెనుక చేరేరు.

జర్మనుల కాల్పులు హెచ్చేయి. అన్ని వైపులనుంచీ తుపాకిగుళ్ళు స్టేషను ప్రాంతంలో పడుతున్నాయి.

"పరుగెత్తండి" అని కేకేసేడు ఘనశ్యామ్. పిక్కలవరకు వ్రేలాడు తున్న ట్రెంచికోటు విప్పేసి యెవరికో పరుగెత్తేడు.

"ఫిడక్, కోటుతీసెయ్యకు, నీకెక్కడో ంచుకుపోతావు" అన్నాడు యెవరో.

"మరేం భయంలేదు. ఒక్కొక్క గంటసేపయినా స్వేచ్ఛగా తిరగడానికి వీలుగా వుండాలి"

చిట్టినికరి పాంటకీము అగ్గి సొంతు గజ్జాల జెడ్డీ గాడి నిలబడివుంది.

"గుర్తున్నాయేనా ?"

"అవును. మామా నేనే"

"ఆ మంచుకొండల్ని మాసుయిచ్చి వేగంగాపోయి ఆ బళ్ళని కలుసుకో. బళ్ళు ఎంతదూరం వెళ్ళేయి ?"

"చాలాదూరం వెళ్ళేయి" అని ఘనశ్యామ్ మోకాళ్లు వణికేయి. నాలుకతో 'క్లిక్' మని గుర్రాలను దౌడుతీయించింది.

వెనకబడిన పార్టిజాన్లు మంచుకొండల్లో తోడుకున్నారు.

"కొండవారగా నడవండి"

"కొండమీదనుంచి వెళ్ళినవే మంచిదేమో ! వాళ్ళు మనల్ని తరుముకు రాలేరు"

"మాట్లాడొద్దు. అడ్డదోవన నడవండి, కొండవారగే"

రెండుమైళ్ళు వెళ్ళేక ఘనశ్యామ్ ఇట్లా అడిగేడు: "ఆ పాత్ర ఏమిటో ఎవరేనా యెరుగుదురా ?"

"చాలవరకు డ్రింక్సు" అన్నాడు ఫెడెరెంకో.

"విస్కీ ప్లాస్కెట్లు, టిన్నులుకూడా వున్నాయి. మరేం భయంలేదు— అంత వుపయోగానికి పోవు"

"నటాషాగారికి చేతినిండా కావలసినంతపని" అని ఘనశ్యామ్ నవ్వేడు. ఆమె దేనికది తేలాయింపుచేసే లక్షణాలు పొందుపరుచుకుంది. ఆ పోటీ చోటు ఆమెకే కాని రెండోవాడికి తెలియదు. మొన్న కొంత పండికావాలని

అరిచేను. ఒకచోటు చెప్పింది. అక్కడికి వెళ్ళి తవ్విచూస్తునకదా, సారా వుంది! గుండెలు కమ్మరిలాగు వణ్ళి పడుగెత్తేను. 'ఫెషర్ మామా క్షమించు' అని ఆమె మరిమొక్కసలు చెప్పింది. తీరాచూస్తే అక్కడకూడ సారాయే వుంది"

"ఏ అదృష్టం! అల్లాంటిది నాకు తటస్థపడితేనా?" అన్నాడు ఫెషర్ ఛెంకో.

తుపాకిపప్పేళ్ళుకూడా వినిపించటంలేదు. నల్లనిపొగ తెరలు తెరలుగా లేచి పైకిపోయింది. క్రమంగా అదికూడా అదృశ్యమయింది.

పార్టిజాన్లు యెవరు స్టేషనుమీద జరిగిన దండయాత్రమాట యెత్తుకోలేదు. కొంతసేపు పిచ్చాపాటి మాట్లాడుకు వూరుకున్నారు. బాగా అలసిపోయి వుండటంచేత [illegible] కష్టమయింది. [illegible] అందరు [illegible] మాయమయేరు.

*　　　*　　　*　　　*

సాయంకాలమయింది. నటాలియా ఇంకా దీపం వెలిగించలేదు. చిన్న [illegible] మీద [illegible] కూర్చుంది, [illegible]. దగ్గు పూర్తిగా కప్పుకుని నెమ్మదిగా చదువుతూంది:

"ఇవాన్ కోవో స్మశానంలో 12 [illegible] బంగారు రూపాయలు.....[illegible] వారి నూతిదగ్గర తుపాకిగుళ్లు.....5 పీపాల కిరసనాయిలు"

హఠాత్తుగా తలుపుతోసుకుని పావెల్ లోపల ప్రవేశించేడు.

"[illegible]?"

"నాన్న ఎక్కడెక్కడో దాచేడు, నాకు తెలుసు. ఎక్కడికి వెళ్ళావ్?"

"[illegible] వెళ్ళి [illegible] దగ్గర [illegible]. [illegible] తీసుకురావాలి"

"[illegible] ఆ [illegible]. నాకికూడా తీసుకు[illegible] [illegible]. నేను ఒక్కదాన్ని వుండలేను యిక్కడ"

"ఆ—[illegible]" అని [illegible] పావెల్. "[illegible] [illegible] చేసుకోలేను. [illegible] యిక్కడ. ఇప్పుడయినా

మించిపోయిందిలేదు. హెడ్ క్వార్టర్సునుంచి రాగానే అతను ఈదళం విప గొట్టేసి, పనులకి మాస్కో వెళ్ళిపోతాడు. నేనుకూడా మీతోవస్తాను"

"ఎవరూ నిన్ను సహాయం చెప్పమనలేదు" అంది నటాలియా.

వాళ్ళిద్దరు జాగ్రత్తగాబయలుదేరేరు. బంగాళావైపు ఒకమైలుదూర మైనా వెళ్ళేరో లేదో, యింతలో ఎదర పొగకనపడింది.

అయిదారు నెగడులు మండుతూన్నాయి, బయలులో. చుట్టు మనుష్యులు నిలబడివున్నారు.

"ఇంకా ముందుకువెళ్ళి వాళ్ళు యెవరో చూసిరా. వాళ్ళకంట పడకుండా జాగ్రత్తగా చూసిరావాలి సుమా—లేకపోతే ప్రమాదం" అన్నాడు పావెల్ తన చెల్లెలితో.

కాని, తనమాటలకి తనే సిగ్గుపడి, చూసిరావడానికి బయలుదేరేడు, నటాలియాను వదిలి.

నటాలియా ఒకనిమిషం అనుమానించి, అతనివెనక బయలుదేరింది. ఆ బయలుదగ్గరికి వచ్చేటప్పటికి ఆమెకి అంతా అవగాహనఅయింది. శుఖోవు అక్కడవున్నాడు.

అతను కొత్తగొఱ్ఱతోలు జాకెట్టు, ఫూటుటోపి తొడిగి మెట్లమీద నిలబడి ఏదో మాట్లాడుతూన్నాడు. చుట్టూచూసింది. పావెల్ కనపడలేదు. ఆమె వొంటరిగా చిట్టచివరి నెగడుదగ్గరకు వెళ్ళి మాంసంతో పూటుగావున్న స్లెడ్జిబళ్ళ వెనక నిలబడింది.

ఒక సంతరోజున వున్నట్లుగావుంది అక్కడ. పిండి, మాంసము మొదలయినవాటితో స్లెడ్జిబళ్ళు వరసగా నిలబడివున్నాయి. పశువులు నిలబడి నెమరువేస్తూన్నాయి. బుట్టలలో కోళ్ళు కూస్తున్నాయి. కూరలు, చేపలు కూడ తట్టలలోవున్నాయి. గోనెసుద్దలను చుట్టపెట్టిన రైసీళ్లు జారపెట్టి వున్నాయి. రెండు స్లెడ్జిబళ్ళమీద మరఫిరంగులుకూడ వున్నాయి. కొంకా పైపు దళం పార్టిజానీలు, కొత్తగాచేరిన రిక్రూట్లు మరసీరంగి దెబ్బలలో గుస్తీ అనుకుస్తూకొందరు, తడిసిపోయిన ఫెల్టుబూట్లు నిప్పుసెగని వెచ్చ

పెడుతూకొందరు వున్నారు. పిల్లలు ఆడావిడిగా నీళ్ళుమోస్తూన్నవాళ్లు, వంటలు వండుతూన్నవాళ్ళకి సహాయపడుతూ పరుగుతూన్నవాళ్ళు. చలికి వణుకుతూన్న గుర్రాలమీద పడుకపెట్టి కోట్లు, రగ్గులు కప్పుతూన్నవాళ్ళు అంతా కోలాహలంగావుంది.

నటాలియా బంగాళాకి యింకా దగ్గరగా వెళ్ళింది.

" నేను లేనిసమయంలో నా ఆజ్ఞలకి వ్యతిరేకంగా ప్రవర్తించేరన్న మాట " అంటూన్న శుఖోవుమాటలు వినిపించేయి. " వీరంతా ఎవరు, ఎందుకువచ్చేరిక్కడికి? ఎవరు రమ్మన్నమన్నారు వీళ్ళని! హెడ్ క్వార్టర్సుకి వెళ్ళేను. మన డిటాచ్ మెంటును రష్యను సైన్యాల వెనుకభాగంకి తీసుకు వచ్చెయ్యవలసిందని ఆజ్ఞయింది. ఆ ఆజ్ఞప్రకారం చెయ్యాలి ఇప్పుడు మనం. ఏ కారణంచేతనయితేనేమి, ఇక్కడికివచ్చిన కొత్తవాళ్ళు యెవరైనా మనతో వస్తే కూడాతీసుకుపోతాను "

" అర్కాషా, మమ్మల్ని అందర్ని ఎక్కడికి తీసుకువెళతావు! " అని అడిగేడు ఘుషారివు.

" పీటర్ పెట్రోవిచ్ ఆజ్ఞమీద మేమంతా యిక్కడ సమావేశ మయేము. నామటుకు నేను 20 మందిని రిక్రూటుచేసేను; ఇదుగో. వీళ్ళలో పనం యెరగనివాడెవరూ లేరు. పట్టణంనుంచి వచ్చిన కామ్రేడ్ ఇంకొక డున్నాడు " అని జర్కొను అర్కకోలుతో నిలబడి ఈ వ్యవహారం అంతా చూస్తూన్న కొస్టోవ్వుని చూపించేడు.

" ఎవరు ఇతను, జర్కొనా ! " అన్నాడు శుఖోవు గట్టిగా. " ఈ మాదిరిగా నన్ను పరిహాసంచేసినందుకు నిన్ను విచారణచేస్తాను, జ్ఞాపకం వుంచుకో "

అక్కడి జనసమూహంలో అసంతృప్తిచేత పెద్దగోలత బయలుదేరింది.

" అర్కాషా, అదికోడు వ్యవహారలక్షణం......శుద్ధతెలివితక్కువ అనిపించుకుంటుంది......నెవెక్క ఏడీ ? "

నటాలియాకి పావెల్ కనపడ్డాడు. మెట్లదగ్గరనిలబడి చేతులు ఊపుతూన్నాడు.

"అతనికొడుకు చెప్పేది వినండి. అతను తన తండ్రి శత్రుసమాచారాలు తెలుసుకొనడానికి వెళ్ళేవని చెబుతున్నాడు. తెలిసిందా? అతను తెలుసుకొనే శత్రురహస్యాలేమున్నాయి? నిశ్చింతగా ఇంటిపట్టునకూర్చొని టీ తాగాలి—అంతే అతనిపని, ఇట్లాంటివాళ్ళు ఏంచెయ్యగలరు! అందుచేత వెంటనే మీరంతా ప్రయాణానికి సిద్ధమవండి"

"నీ ఆజ్ఞ వినవలసిన అవసరం లేదు, మాకు" అన్నాడు పార్టిజాన్ దళంలో చేరడానికివచ్చిన నడీవయస్సు రైతు. "ఏం—మీరేమంటారు?" అని మిగిలినవారివేపుతిరిగి అడిగేడు.

"అవును—వినవద్దు. ఈ శష్కోవ్ ఎవడు మనల్ని ఆజ్ఞాపించడానికి"

"పార్టిజాన్లలో ఇంతఅవినీతి యెప్పుడైనా చూసేరా!" అన్నాడు దగ్గరనిలబడ్డ ఇద్దరు పార్టిజాన్లవైపుతిరిగి. "ఇటువంటివాళ్ళు ఇంకా ఎంత మందివున్నారో అని నాకు భయంగావుంది"

ఈ మాటలు పూర్తికాలేదో లేదో ఇంతలో బక్కచిక్కి, మాసిపోయిన గడ్డంతో, అతుకుపెట్టిన జాకెట్టు, చిరిగిన బ్రీచెస్లు, నాటుకెక్కిన బూట్లతో ఒక్కవ్యక్తి అనాయెదుట నిలబడ్డాడు. అతనిచొక్కా ఎడమ చెయ్యి ఖాళీగా వేళ్ళాడుతూంది.

"ఏయ్, ఇల్లాచూడు. అయితే ఏమంటావు?" అని శష్కోవుని ఎదురుకున్నాడు. కాకేసస్‌లో చాలకాలంవున్న సైన్యకులమాదిరిగా అతని మాటలు యాసగావున్నాయి.

"నువ్వా! ఎక్కడనుంచి వచ్చేవు? ఎవరునువ్వు? పారిపొమ్మని సలహాయేమిటి?" అని ఆ ఒంటిచేతి వ్యక్తి ఇంకాతీవ్రంగా అందుకున్నాడు.

అతని కంఠధ్వని వింగానే నటాలియాకి చెప్పరాని వ్యాకులాందోళన కలిగింది. రెండుచేతులు గుండెలకదుముకొని ఇంకా ఏమి మాట్లాడుతాడో అని అల్లాగే నిలబడి వింటూంది.

"కోర్కోవ్నిటీవ్ చచ్చిపోవడం విషయమంతా మాకు వివరంగా తెలియచెయ్యి" అన్నాడు మళ్ళీ.

అతడే! మెరుపులా మెరిసింది ఆమె మనస్సులో. కాని, ఇంకా ఆమెకి అపనమ్మకమే. నెమ్మదిగా అడుగులువేసుకుంటూ అతనిదగ్గరికి వెళ్ళింది. ఒక్కొక్క అడుగు వేసినకొలది ఆమెనమ్మకం బలపడింది. కాని, పొరపాటు పడుతున్నానేమో అనే భయం వదలలేదు.

కొరోటీవ్ షుఖోవ్ చెయ్యి స్పృశించేడు.

"చూసేవా, ఎల్లాఅడిగేడో! అతనెవరు?"

"రెడాక్స్కిలోవాడులా వున్నాడు"

"ఇతనిని లోపలికి తీసుకురండి. అన్నివిషయాలు అక్కడ మాట్లాడుకుందాం" అన్నాడు శుఖోవ్. షావెక్, మరియిద్దరు ఆ వొంటిచెయ్యివ్యక్తిని లోపలికి తీసుకుపోయేరు.

"మనంకూడా వెడదాం, నడవండి. పరిస్థితులు ఏ విధంగా పరిణమిస్తాయో. ఇంక మనంచూస్తూ వూరుకోకూడదు" అన్నాడు కొరోటీవ్.

* * * *

వరండామీద మూగిన పార్టిజాన్లలోనుంచి దారిచేసుకొని నటాలియా కూడ లోపలికి జొరపడింది. చేతిలో తుపాకితో శుఖోవ్ టేబులుదగ్గర కూర్చున్నాడు. అలెగ్జి—తప్పక అతడే అని నటాలియాకి దృఢపడింది—బారెడుదూరంలో నిలబడివున్నాడు.

"కామ్రేడ్, నేను X గుప్తప్రదళంలో కార్పొరల్ను. నాపేరు అలెగ్జి ఓవ్ ఛరెకో. మొన్న వేసవిలో విటెబ్స్కుదగ్గర యుద్ధంలో గాయపడి అక్కడ రైతులయిళ్ళలో దాగేను. కొంచెం నడిచేశక్తి రాగానే తిరిగి యుద్ధరంగానికి వెడదామని బయలుదేరేను. నేను బయలుదేరి అప్పుడే చాలరోజులయింది. యుద్ధప్రారంభపుదినాలలో నేను ఈ వూళ్ళో కొన్నిరోజులు తిరిగేను. మా రెజిమెంటు ఈ ప్రాంతంలో ఆనది ఆవలిగట్టున ఆగింది"

శుఖోవు లేచి, రివాల్వరుమడమతో టేబులుమీదకొట్టి, ఆ ఒంటిచేతి వ్యక్తికేసి చుర చుర చూసేడు.

"ఇక్కడ ఎవర్ని ఎరుగుదువు నువ్వు?"

అలెగ్జీ చిరునవ్వు నవ్వేడు.

"చాలామందిని యెరుగుదును. కాని, చాలరోజులవడంచేత వారంతా నన్ను మరచిపోయి వుండచ్చు"

"ఆ, అల్లారా! ఎవర్ని ఎరుగుదువో చెప్పు. ఎవరూ కనక నిన్ను గుర్తుపట్టకపోతే చంపేస్తాను"

"అంతచులకనగా లేదు. చంపేస్తానన్నంతమాత్రాన బెదరను..."

నటాలియా టేబులుదగ్గరికి పరుగెత్తివచ్చింది.

"నే నెరుగుదును, అతనిని" అంది రెండుచేతులు గుండెలకదుముకుని ఆందోళనతో.

అందరిదృష్టి ఆమెకేసి తిరిగింది.

"ఈమె నెవరు, నీ ప్రియురాలా?" అన్నాడు శుఖోవు పరిహాసంగా. "అయితే నువ్వు యిప్పుడు యెక్కడికి వెడుతున్నావు, ఈమెదగ్గరకా, నీ రెజిమెంటుదగ్గరకా?"

అలెగ్జీ ఒకసారి నటాలియాకేసి చూసేడు.

"శుఖోవ్, ఇప్పుడు నే నెవరో తెలిసివుంటుంది నీకు" అన్నాడు అలెగ్జీ కోపమును అతిప్రయత్నంమీద అపుకుని. "ఇప్పుడు నీవంతు. నువ్వు ఎవరో తెలియబరచుమాకు. ఇప్పుడు నీవంతు వచ్చింది......"

"కాదు, ఆగండి. ఇప్పుడు వంతు నాది" అంటూ కొర్గోట్స్యేవు జర్మను ఆర్మీకోటుతో జనసమూహాన్ని వొత్తిగించుకుని టేబులుదగ్గరకు వచ్చేడు.

"కామ్రేడ్స్, ఇల్లా చూడండి. ఇదేమీ బాగులేదు" అని గంద్రగోళంగావున్న మీటింగులో వుపన్యసిస్తున్నట్టుగా ప్రారంభించేడు. "నేను పార్టీ జిల్లా కమిటీ బ్యూరోలో సభ్యుణ్ణి, మీతో సంబంధం ఏర్పాటుచేసుకొనే వుద్దేశంతో వచ్చేను యిక్కడికి. కొర్గోట్స్కీవు చచ్చిపోయేడు. సిట్సికోవ్కికి కూడా అదేగతిపట్టింది. మీకు ఎవరిద్వారా రిపోర్టుపంపేరు? బహుశ పంపియుండరు. మన సైన్యాల వెనుక పోరాటాన్ని ఎవరు అనుజ్ఞ యిచ్చేరు మీకు? శుఖోవు! ఏ హెడ్‌క్వార్టర్సు నీకు ఈ ఆజ్ఞయిచ్చిందో వెంటనే సమాధానం ఇయ్యి. నువ్వు మాట్లాడిన ఆఫీసరు పేరేమిటి?"

"ఇటువంటి విషయాలు అడిగిన ప్రతివాడికి చెప్పనవసరంలేదు..." అని ఆతృతతో ఆ విషయం ముగించడానికి గుమ్మములో మూగుతూన్న పార్టిజాన్లవైపు తిరిగి యిల్లా అన్నాడు.

"ఇక్కడినుంచి అంతా బయటికి వెళ్ళిపోవాలి. నాయకులం రహస్య విషయాలు మాట్లాడుకుంటూంటే చెవులునిక్కపొడుచుకుని అల్లా నించున్నారెందుకు! మీ అవసరంలేదు దయచెయ్యండి"

నిజంగా ఏం చెయ్యాలో, ఏం మాట్లాడాలో తోచక కంగారుపట్టుకుంది శఖోవ్‌కి. నటాషియా భయపడుతూ అలెక్జీ దగ్గరికి వచ్చింది నెమ్మదిగా.

"అలెక్జీ........."

"నటాషా, ఒక్కసారి ఉండు" అని కంగారుగా కొంచెం పక్కకి తప్పుకున్నాడు. శఖోవు వారిదగ్గిరికివచ్చి నిలబడ్డాడు.

"ఏం—తీరుకాదూ చెప్పేది! బయటికివెళ్ళు" శఖోవు నటాషాల మధ్య శఖోవువైపు తిరిగి నిలబడి "నటాషా! ఇక్కడనుంచి వెళ్ళు" అన్నాడు అలెక్జీ.

అలెక్జీమాత్రం అక్కడినుంచి కదలలేదు. వెళ్ళిపొమ్మని మళ్ళీ ఆర్డరు యివ్వడానికి శఖోవు అవమానించి వూరుకున్నాడు.

"చూసేవూ" అన్నాడు కోరోట్యేవ్‌తో.

"ఇంతవరకు మనదళంలోకి బాగా నమ్మకమైనవారని మనం యెరిగి వుంటేనే తీసుకునేవారు. ద్రోహులుకూడా అంత జాగ్రత్తగా వుండే వారం. కాని, కోరోట్కెలీవ్ పోయినదిలగాయతు, మనం యీ ప్రదేశంవదలి పోయి దళం తిరిగి పునర్నిర్మించుకుని, కొత్తకేంపుని యెన్నుకోవాలని సాధారణంగా ప్రతివాని వుద్దేశ్యము అయివుంది......"

"శఖోవ్, ఒక్కసారి ఆగు. ముందు నా ప్రశ్నకి సమాధానం యియ్యి. ఎక్కడికివెళ్ళి, యెవరితో మాట్లాడేవో చెప్పు"

"సైనిక రహస్యాలు ఎన్నడూ చెప్పను! హెడ్ క్వార్టర్సుకి వెళ్ళి మాట్లాడడం ఆ విషయాలు. అదీకాక నువ్వుయెవరో నాకుతెలియదు"

"ఇదిగో, అర్కాడీ" అంటూ ఖపోర్రివ్ అడ్డుతగిలేడు. "ఇతను యెవరో నీకు తెలియకపోయినా నేను యెరుగుదును"

ఇంతలో బయట పెద్ద కల్లోలం బయలుదేరింది.

"ఎంతో కష్టంగా ఇప్పుడు కలసిన పార్టిజాన్. దళం ఏ స్థితిలో వుందో చూడండి. ఆఖరుకు పెట్రోలు కూడా లేదు. అంతా సంతగోలగా వుంది......ఖపోర్రివ్, నువ్వు వెళ్ళి అంతా సద్దుబాటుచెయ్యి" అన్నాడు కొర్నోట్యేవ్.

"ఖపోర్రివు కలగచేసికోవలసిన అవసరంలేదు" అంటూ శఖోవు కోటుబొత్తాలు పెట్టుకుని, తనే కమేండరు అయినట్లుగా మిలిటరీ తడాఖాతో బయటికి వెళ్ళిపోయేడు.

ఖపోర్రివు, అలెగ్జీ ఇవ్ ఫరెంకోలు అతనిని అనుసరించేరు.

బయటిగోల అంతకంతకు హెచ్చుతూంది. ఆవలిస్తూ, కొర్నోట్యేవు టేబులుమీదవున్న పేపరుమీద ఏదో వ్రాస్తున్నాడు.

ఇంటి వెనకవైపున గట్టి పటేకల ధ్వని వినపడింది.

తుపాకీ కాల్పు లని గ్రహించాడు. తిరిగి మరొకసారి వినపడింది.

"ఎంత అరాజకంగా వుందో బయట!" అన్నాడు, కొర్నోట్యేవు కోపంతో. చేతిలో పెన్సిలు పడేసి, బయట ఏం జరుగుతూందో చూడడానికి లేచేడు.

వరండామీద అనేకమంది అడుగులచప్పుడు వినబడింది. కిర కిర లాడుతూ తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి. గాయపడిన ఒక వ్యక్తిని మోసుకుని నలుగురు లోపలికి వచ్చేరు.

"అతను యెవరు?" అని అడిగేడు కొర్నోట్యేవు. కాని వెంటనే పాలిపోయిన ముఖంతో వున్న అతనిని అలెగ్జీ ఇవ్ ఫరెంకోగా గుర్తించి, బయట జరిగిన సంగతులు కొంతవరకు ఊహించుకున్నాడు.

"శఖోవు ఏడీ!"

"శఖోవే కాల్చేడు యితనిని" అన్నాడు ఆ నలుగురిలో ఒకడు. "మేము వేరే స్థలంలో వున్నాము. కేలర్ సెమ్యనోవిచ్ మాట్లాడటం పూర్తి

అన్నేక మేము ' హుర్రా ' అని చప్పట్లు కొడుతున్నాము. ఇంతలో ఖుఖ్లోవు గుర్రంఎక్కి అతనివైపు పరుగెత్తేడు. వెంటనే ఈతడు తుపాకియెత్తేడు. కాని, కళ్ళుమూసి తెరిచేటంతలో ఖుఖ్లోవు ఇతనిమీద రెండుసార్లుకాల్చి తప్పించుకుని పారిపోయేడు"

ఇదంతా వింటూ, నటాషా వొణుకుతున్న చేతులతో దీపం వెలిగించింది. గదిలోకివున్న ద్వారం బారుగా తెరిచివుంది. చలిగాలి రయ్యిమని గదిలో ప్రవేశించి దీపాన్ని కంపింపచేస్తూంది. .

అకస్మాత్తుగా గదికుమ్మంలో నెవెస్కీ విగ్రహం ప్రత్యక్షమయింది.

*   *   *   *

అప్పటి కప్పుడే అతనిని పడుకో బెట్టేరు. ఘుసోవు మేనకోడలు గ్రున్యా తొందరగా అతని గాయానికి కట్టుకడుతూ నెమ్మదిగా వుండమని ఓమాటూ, పక్కకి సరగమని మరోమాటూ చెబుతూంది.

"నటాషా, భయపడకు. అంత ప్రమాదకరమైన గాయంకాదు" అంది నటాలియా. .. ఇతను బ్రతుకుతాడు. గుండు మాంసంలోకే దిగింది కాని ఎముకకెంటూ వెళ్ళలేదు......"

"నటాలియాతో మాట్లాడాలి. ఒక్కసారి మీరు బయటకు వెళ్ళండి" అన్నాడు అలెక్జి బలహీనంగా నవ్వుతూ.

"కొద్దిలో తప్పిపోయిందికాని, లేకపోతే అసలు అతను చంపేసును" అంది నటాలియా అలెక్జితలవైపున మంచంమీదకూర్చుని. "అతడూ నిన్ను గుర్తించేడు. నీమూలంగానే నేను అతనిని పెళ్ళిచేసుకోనడానికి అంగీకరించడంలేదని ఇంతపని చేసేడు. నీవు నెమ్మదిగావుంటే, మనం ఇద్దరం ప్రశాంతంగావుండే ప్రదేశానికి వెళ్ళిపోదాం. అలెక్జి నువ్వు ఇక్కడవుంటే నాకు సంసారంఅంతా ఆనందమయంగా వున్నట్లువుంటుంది" ఆమె కళ్ళలోంచి రెండు నీటిచుక్కలు రాలేయి. ప్రేమ, ఆందోళనమిళితమైన దృక్కులతో అతనివైపు చూసింది.

అలెక్జి ఆమె చేతిని తనచేతులలోకి తీసుకున్నాడు.

"జీవితం మనయిద్దరికీ కలిపి ఒక్కటే హృదయాన్ని యిచ్చింది. అసు ప్రాక్తిహృత్యూలతో జీవించడం కష్టం. మనం యిద్దరం కలిసివుంటేనే జీవించగలుగుతాము" అన్నాను.

"అలెగ్జ్, మనయిద్దరికీ ఒకే జీవితం. నీ గాయాలు మానేవరకువుండి, ఆ తరువాత ప్రశాంతంగావుండే చోటుకి పోదాం. నేను అన్ని పరిచర్యలు చేస్తాను నీకు. తిరిగి ఆరోగ్యంగా, దృఢంగా అవుతావు"

"హృదయానికి శాంతియెక్కడవుంటే అదే ప్రశాంతమైన ప్రదేశం. తిరిగి నిన్ను కలుసుకుంటానని యెన్నడూ అనుకోలేదు. ఇక్కడే కనపడ కూడదా—అని అప్పుడప్పుడు అనుకుంటూండేవాడిని నిన్ను తలుచుకుంటూ. మళ్ళీ పాపం, ఏం ఆపదలోవుందో, అనుకుంటూవుండేవాడిని. కాని, కొర్రోస్టైటీవ్ దళంలో ప్రవేశం చేస్తున్నావని విని, అన్ని విషయాలు మరిచిపోయి, వలంటీరుగా చేరేను. ఆఖరుకు నిన్ను కూడా మరిచిపోయేను..."

"అలెగ్జ్, ఇంక నువ్వు యుద్ధం చెయ్యలేవు. ఒక చెయ్యి పోయింది. కాలు రెండుచోట్ల గాయపడింది. అదీకాక పార్టిజాన్ యుద్ధం అంటే యెంత కష్టమో నీకు బాగానే తెలుసును......నువ్వు యిక్కడవుండడం మిగిలిన వాళ్ళకి గుదిబండ. అందుచేత ఆ ఆలోచన వదిలెయ్యి. పూర్వం నువ్వు యిక్కడికి వచ్చినప్పుడు ఇక్కడ చలి యెక్కువని, ముంపప్రదేశం అనీ ఈ ప్రాంతంఅంటే విసుక్కునేవాడవు......"

"కాని ఆరోజులువేరు; నటాషా, ఇప్పుడు నా హృదయంలో ఒకే కాంక్ష తీవ్రవుంది. అది జర్మనుల యెడల క్రోధం—ప్రతీకారవాంఛ. నిద్రలోకూడా జర్మనులను నాశనంచేస్తున్నట్లుగా వస్తాయి కలలు"

"అవును, కాని, నేనుమాత్రం......" అని అకస్మాత్తుగా లేచి ఓయిటెక్కి వెళ్ళిపోయింది.

కొత్తమూరాలు, పేరులున్న కొరోటీవ్స్, ఘుపోర్జ్‌లతో ఉత్సాహంగా మాట్లాడుతూన్న నెదెస్కో, కూతురువెనక వెళ్ళేడు.

"నీపేరు అలెగ్జేవ్ ఫెడోరోవ్!" అని మళ్ళీ తిరిగివచ్చి నెదెస్కో అడిగేడు. "శుఖోవ్రక నువ్వు మంచిబాగా పాటుచెప్పేవుట. కాని, పాపం

గాయపడ్డావు. నీవంటి తెలివైన, కొండొక మనుష్యుడు దొరికినందుకు బాగా సంతోషించుకొని యుంటాము. ఇప్పుడు నీ విషయం ఏం చెయ్యను! ఇక్కడ డాక్టర్లు లెవరూ లేరు. హాస్పిటలుకూడ చాలదూరంలోగాని లేదు."

"ఏదో మానిపెట్టలేండి" అన్నాడు అలెక్స్.

"యుద్ధరంగం వెనుకభాగంలోకి పంపడం మంచిదనుకుంటాను" అన్నాడు కొరోట్కోవ్. "వాళ్ళు నిన్ను హాస్పిటలుకు పంపి సరియైన చికిత్స చేయిస్తారు......నీ అభిప్రాయం ఏమిటి?"

"కామ్రేడ్, నన్ను ప్రశాంతంగా ఒక్కచోటే వొంటరిగా వుండనీయండి. అంతే కాని యేమి అక్కరలేదు"

"అయితే సరే" అని నెవెస్కీ లేచేడు. అతని నీడ గది సగం ప్రదేశం ఆక్రమించింది.

"ఫిడర్, నీ దళం తీసుకొని హృదయాన్నే 6వ స్టేషన్‌కి వెళ్ళు. కొత్తగా చేరిన సిపాయిల్లో మన్లాడి, కొరోట్కోవ్ వారికోసం కొందరుని నియమించి నీతోటి పంపుతాను. నేను ఆ చిన్నయింటిలో హెడ్ క్వార్టర్సు ఏర్పాటుచేస్తాను. మన ప్రధానకేంద్రంగా ఇక్కడికి 5 మైళ్ళు వుంటుంది"

"బాగుంది. ఇక్కడ నేను మీతోనే పనిచేస్తుంటాను, కామ్రేడ్ నెవెస్కీ" అన్నాడు అలెక్స్.

"అవును — ఈ ఆలోచన బాగుంది. గాయాలతో మంచంపట్టి వున్నంతకాలం యెక్కడికీ వెళ్ళడానికి వీలులేదు కనక హెడ్ క్వార్టర్సులో మ్యాపులమీద పనిచెయ్యి" అన్నాడు నెవెస్కీ.

నటాలియా లోపలికి వచ్చింది.

"బండిమీద ఇతన్ని చిన్నయింటికి తీసుకుపో. పావెల్ ఎక్కడ వున్నాడా?" తండ్రి అడిగేడు ఆమెని.

"శత్రువు ఫ్లాంకును చూస్తూ ఇప్పటివరకు యిక్కడే వుండాలి" అని సార్జెంటు సమాధానం యిచ్చేడు.

"ఇప్పుడేడీ?"

ఎవరూ మాట్లాడలేదు.

“నటాలియా, పావెల్ అక్కడ కనపడితే నేను వచ్చేదాకా యెక్కడికీ వెళ్ళవద్దని చెప్పు”

తండ్రి కంటపడగానే పావెల్ నిలుచున్నాడు. తండ్రి పోలీసు స్టేషనుకి వెళ్ళివస్తాడని, శుఖోవు వెళ్ళకుండా వెళ్ళేని ఆపుతాడని అనుకుంటున్నాడని తెలిసిన పావెల్ యింక అక్కడ నిలబడక పరుగు ప్రారంభించేడు. అతని వెనక తుపాకిదెబ్బలు వినపడ్డాయి; కాని తుపాకీగుండు తనకి తగులుతుందని అనుకుంటూనే ఆగకుండా పారిపోయి అడవిలో మాయమైనాడు.

కొంతదూరంపోయి ఆయాసపడి ఒక చెట్టు మొదట కూలబడ్డాడు; బయలుకేసి చూస్తూ, శుఖోవుకూడా గుర్రంయెక్కి పరుగెత్తి రావడం చూసేడు.

“ఇక్కడ పా, ఇక్కడ పా” అని శుఖోవుని కేకేసేడు, లేచినిలబడి.

శుఖోవు అతనికేసి చెయ్యూపి ఆ అడవిలో అదృశ్యమైపోయేడు.

పావెల్ అతనికేసి పరుగెత్తేడు. శుఖోవుని అడిగి తెలుసుకోవలసిన విషయాలున్నాయని అనుకుని పరుగెత్తుతున్నాడే కాని, ఆ సమయంలో ఏమి అడగాలో కూడా తెలియదు. కొంతదూరం వెళ్ళి ఒగరుస్తూ వచ్చి ఆగేడు.

“శుఖోవ్ దొరికేవా. వాళ్ళు జర్మనులతో లాలూచీ అయినారు. ఈ విషయం నాన్నకి తెలియజేయాలి” అనుకున్నాడు పావెల్. “శుఖోవు బొఖారోవుల సంగతి పూర్తిగా చెప్పాలి......నా విషయం కూడాను” బోల్షెవిక్ పావెలుని గురించి తెలియచేసిన దొంగచాటు, బొఖారోవు శుఖోవుల రహస్య సమావేశాలు, ఇంకా తనకి తెలిసిన కుట్రసంబంధమైన అనేక విషయాలు దాచడం ఇవన్నీ తండ్రితో చెప్పి క్షమాపణ చేసుకోవాలని తోచింది కాని, ధైర్యం చాలిందికాదు చెప్పడానికి.

“నేను యెక్కడికీ వెళ్ళను. నాన్న దగ్గరికి అక్కడికీ కూడా వెళ్ళను. ఇక్కడే ఈ మందులోనే వుండి పట్టిస్తాను. ఈ ప్రపంచం ఎల్లా కాలిపోతే నాకెందుకు” అనుకున్నాడు.

అంతవరకు దేశద్రోహియైన షుఖోవుని అనుసరించినందుకు సిగ్గుపడి తండ్రిముఖం ఎల్లాచూస్తానా అని దిగాలుపడ్డాడు.

పడిపోయిన చెట్టుమొదలుమీద వెల్లకిలాపడుకుని, కళ్లుమూసి ఆలోచనలోపడ్డాడు. "ఇక్కడే చచ్చిపోతాను, ఈ చలిలో" అనుకున్నాడు. కాని నరాల్ని కొరుక్కుతినే చలికి ఆగలేక నెమ్మదిగా ఇంటిదోవపట్టేడు.

ఆ మైదానంలో ఎవరూలేరు. వాళ్ళుండే చిన్నయిల్లుకూడా నిర్మానుష్యంగానే వుంది. ఏనాలాభాల ఆపాత్రంలోనేవున్న వారియొక్క గుడిసెదగ్గరికి వెళ్ళేడు. అక్కడ నటాలియా, గ్రిన్యా, గాయపడివున్న అలెక్జీ కనపడ్డారు.

అతనితండ్రి యింకా రాలేదు. బహుశ పార్టిజాన్ హెడ్‌క్వార్టర్సు కొత్తగా యేర్పాటు చెయ్యడంలో నిమగ్నుడై వుంటాడు. నటాలియా, గ్రిన్యాలు గుడిసెబయాట వున్నారు. చాలా అడావిడిగావుండి ఇతనిని చూడలేదు సరిగా. పెనుకులుబుట్టలు, బస్తాలు, విప్పిచూస్తూ, ఏ సరుకును ఆ సరుకు వేరుచేయింపచేస్తూ మధ్య మధ్య లోపలికివెళ్ళి అలెక్జీని చూసివస్తున్నారు.

"మూడుబస్తాల గోధుమపిండి నోట్ చెయ్యి" అలెక్జీ స్లేటుమీద ఒక గంటుపెట్టేడు.

"మొద్దులా అల్లా నిలబడ్డావేంగురు! కాస్త సహాయంచేస్తే అరిగిపోతావా" అంది కొంతసేపటికి గ్రిన్యా పావెల్‌తో. అక్కడనుంచి పావెల్‌కూడ వాళ్ళతోకలిసి పనిచేస్తూ మధ్య మధ్య అలెక్జీకి చెపుతున్నాడు:

"మూడుబాట్టిల సారా సీసాలు, రెండుబుట్టల టిన్నులు" అని చెప్పసాగేడు.

ఈ మాదిరిగా విశ్రాంతిలేకుండా సాయంకాలందాకు పనిచేసేరు. అప్పుడు గ్రున్యా అలెక్జీగాయాలు కడిగి కట్టుమార్చింది.

"నీ స్నేహితుడు షుఖోవు ద్రోహి అయేడు తెలుసా?" అందిఆమె పావెల్‌తో. "వాణ్ణి కుక్కనుకాల్చినట్లు కాల్చి చంపాలి......"

పావెల్ మాట్లాడలేదు. నటాలియా అతనిముందు కొంత రొట్టె, మాంసముకూడా పెట్టి:

“ఎక్కడికీ వెళ్ళిపోను. పుస్తకాన్ని తీసి గోతులు కత్తిరిస్తాను” అంది

“ఇల్లాగే”

“వెళ్ళేవంటే చంపేస్తాను; జాగ్రత్త”

నిర్ఘాంతపోయి, ఆమెవైపు చూసేడు. అర్థంచేసుకోలేనట్టుగా అతనివైపు తీక్షణంగా చూసింది, పెదవులు బిగించి.

“నటాషా, నేనుచేసింది పొరపాటే. అది నేనే ఒప్పుకుంటున్నాను ఇప్పుడు” అని నసుగుతూ ఆమె దృష్టినుంచి తప్పుకోడానికి అక్కడినుంచి లేచేడు.

తండ్రి రాకకోసం నిరీక్షిస్తూ ఆ రాత్రి పావెల్ నిద్రపోలేదు. రాత్రి పన్నెండుకీ రాలేదు. తెల్లవారుఝామున పార్టీ జాన్ పాటలుపాడుకుంటూవచ్చి పదిహేనురోజులవరకు రానని చెప్పడానికి లోపలికివచ్చేడు.

“అత్యవసరమైన పనివుండి ఆగిపోయేను” అన్నాడు ఆ కుర్రాడు.

“ఏం పని” అని అడిగేడు పావెల్.

కనుబొమలు ముడేసి ఆ కుర్రాడు పావెల్‌వైపు చూసేడు.

“అందరూ కూడా ప్రమాణంచేసేరు. దళంఅంతా కలిసి, విడిపడినా కూడ రహస్యం వెల్లడించం అని ప్రమాణం తీసుకున్నారు. వాళ్ళల్లో నేను కూడవున్నాను” అని వెళ్ళిపోతూ:

“జర్మనులమీద కొద్దికాలంలోనే తుపానులా విరుచుకుపడేలా భగవంతుడు అనుగ్రహించుగాక!” అన్నాడు.

ఆ కుర్రాడు చెప్పినట్లుగా జర్మనులమీద దండయాత్రం కొనసాగిస్తూ ప్లానలో లేరు. ఇదంతా నిర్విరామంగా సాగుతోంది. స్లోగన్ అనే పేర ముసలి, యుద్ధపు ఖైదీలు పిల్లలను చంపినందుకు ప్రతీకారంగా అది నిర్వహించింది. ఏమాత్రం ఆలస్యంచేయకుండా ఆ ప్లాను అమలులోపెట్టడానికి అంతా ప్రయత్నిస్తున్నారు. కార్పోరేటర్లు అక్కడ దేశద్రోహుల నోటీసులు వ్రాయడం ప్రారంభించేరు.

“కానిస్టేబుల్-యమేల్యానోవి పిల్లల్ని చంపినందుకు ప్రతీకారము; ‘స్లోగన్’ అనే వీడ్ని హత్యచేసినందుకు నష్టపరిహారం”

రాత్రి పంచిపెట్టిన పార్టిజానులు దాచి, మాంటేన నోటీసులు తీసుకున్నారు. ... నోటుపుస్తకం తీసుకున్నారు. కొరొట్కోవు వెదుకు తీసుకొన్నవారికి ... రాస్తున్నారు. మిగిలిన పార్టిజానులలో కొంత మంది—ప్రతీహారం ... మంచి పలుకుబడి ప్రతీకారానికి, ... పోవుచేసి సంఘాల ప్రతీకారానికీ, ... బాధ ... ప్రతీకారానికి, తయారయ్యేరు. కొరొట్కోవు ఈ విషయాలన్నీ తన నోటుపుస్తకాలలో వ్రాసుకొన్నాడు. పార్టిజాన్ దళం 6 చిన్న చిన్న ముఠాలుగా విడిపోయి వాటి వాటి పనులకు బయలుదేరేయి. యువతి పార్టిజానులతో ఫ్యోదొర్ ఫోంకో ఆపాదించేవను పట్టేసి, బుర్యాయీవ్ దగ్గర గ్రామానికి బయలుదేరేడు. నెవెస్కీ, కొరొట్కోవులు ... ఫ్యానిటివ్ దళంయొక్క హెడ్ క్వార్టర్సుకి బయలుదేరరు.

*　　　*　　　*　　　*

కన్నపాడుచుగున్నా కానరాని ఆ కాళరాత్రి, అకాస్మాత్తుగా కానిటోరియంటర్లింగు తగులబడడంచేత వచ్చినమంటలు, చర్చి ఘంటలమోతలు, వెజినర్ కి మెలుకువ తెప్పించేయి. ప్రాణం దక్కించుకోనడానికి కానిటోరియం వదలి, బారుడుగానున్న మంచుమీదపడి పరుగెత్తేడు. వెనకి స్త్రీయొక్క ఆక్రందనం వినబడింది కాని, వెనుతిరిగి చూడకుండా పరుగెత్తిపోయేడు. ఆ రోజు మొదలు అతను చీకటిని ప్రాణకొకాడా చేసేనివ్వడంలేదు, కనుచీకటిపడగానే తలుపులన్నీ తాళాలు వేసుకొని లోపల కూర్చునేవాడు. ఎంత అవసరమైన పనివున్నా వుదయంవరకు ఇంటికి వచ్చేవాడు కాడు. దీపాలతో యిల్లంతా పట్టపగలులా వుంచేవాడు.

ఈ మధ్య జరిగిన సంఘటనలవలన కొరొత్కైలీవుని చంపిన విజయం దిగమింగవలసివచ్చింది.

ఇంకో నూతనవిజయం పొందాలి. ఆ తరువాత శెలవు పుచ్చుకోవాలి. ఇప్పుడు మనస్సు కుదుటపడాలి. రాత్రిలు ఎంతసేపటికి తరుగవు. వెజినర్ తన ఎయిడ్-డి కాంప్ ని పిలిచి వెలుగులు వచ్చేదాకా ... పంపాలనుకున్నాడు.

వెంటనే [illegible] ; [illegible]. [illegible] నర్ మనస్సు కుదుటపడేది. నిజమే, పాపం ఆ స్థానంలో [illegible] వున్నాడో కాని, అతను చెప్పినట్లు వినకపోవడం [illegible] చిన్నతనం [illegible] గుణం అనిపించింది. కొంత మనోధైర్యం కూడా [illegible] వెనకటిలాగే.

నెవస్కీ [illegible]లు సహించరానంతగా వున్నాయి. వాటినాపడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

కాని, వెజినర్ ప్లానులన్నీ యెదటివారిచేత అతినేర్పరితనంగా యెగురగొట్టబడి నిరుపయోగాలయేయి. అప్పుడప్పుడు [illegible] ద్వారా తెలిసే స్వల్పవార్తలనుబట్టి నెవెస్కీ దళం అనేక చిన్న చిన్న ముఠాలుగా విభజింపబడి వేర్వేరు స్థలాలనుంచి పనిచేస్తూందనిమాత్రం తెలిసింది.

నెవెస్కీ ప్రత్యేకంగా వంతెన-విధ్వంసకుల్ని ఏర్పాటుచేసేడు. వారి పని వంతెనలన్నీ ధ్వంసంచేసి అవి మళ్లీ బాగుపడకుండా వుండేటట్లుచెయ్యడం.

అతడు టెలిఫోను, టెలిగ్రాఫ్ తీగల్ని ధ్వంసం చెయ్యడానికి కొందర్ని నియమించేడు. వారిలో ఒక్కొక్కడు రోజుకు 4 మైళ్ళపొడవున తీగల్ని తీసేస్తున్నాడు.

గ్రామాలలో జరిగే మీటింగులకువచ్చే జర్మను గూఢచారుల్ని చంపడానికి షార్పుషూటర్లను నియమించేడు.

వీరంతాకాక మామూలువేషాలతో జర్మనులు ఎక్కడవీలయితే అక్కడ చంపడానికి ప్రత్యేకంగా కొందర్ని నియమించేడు.

నెవెస్కీ పంపిన పరిచారకులు తొక్కినయిల్లు [illegible] వెజినర్ తను మకాంచేసిన యింటికే కొన్ని కాగితాలు అంటించివుండడం చూసేడు.

వాటిమీద "నువ్వు ప్రజలదగ్గరనుంచి ఎత్తుకుపోయింది యిచ్చేసెయ్యి లేదా చస్తావు" అని వుంది.

శానిటోరియమ్‌లో స్ట్రాస్కి చంపిన యిద్దరు పిల్లలకు ప్రతీకారంగా నెవెస్కీ 60 మంది సైనికుల్ని చంపేడు. వైగా. మంటల్లో ఎంతమంది చచ్చేరో తెలియదు.

హెనీక్ అక్కడనుంచి నగరానికి మకాం మార్చేశాడు. అతడు వెళ్ళిన మరుసటిరోజునే ఆ ప్రాంతం పోలీసులతో నిండిపోయేడు. ప్రాంతు నిండుబడిపోయింది. ఒక సాహసవంతుడున్న చిన్న 'పెట్రోల్ బోటు' కి వెళ్ళేడు. అక్కడ కాస్త ప్రశాంతంగావున్నట్టు తోచింది. కాని తప్పించుకు పోయే చిక్కుపడ్డానికల్లా ఆగాడు. ఆ పెట్రోల్ మోటారులో ప్రవేశించడమూ, దాటి బయటికి వెళ్ళడమూ కూడా కష్టమయింది.

హైడ్రిచ్‌ను చంపినందుకు 12 మంది జర్మనులు వధించబడ్డారు.

ఇంక గత్యంతరంలేక వెజెనర్ లుబావినో అనే ప్రాంతానికి మకాం మార్చేడు. హైడ్రాస్టనాసుమీ వుంది ఆప్రాంతు. నెవక్కి భయంలేకపోతే ఆప్రాంతు బాగానేవుండి. హెనీక్‌ని ఏంచెయ్యాలనుకు నెవక్కి వుంటారు?

పిల్లలకునే కాకే నిమప్రాయం అయితే యింక చేసేది యేముంది?

మన ప్రయత్నాలన్నీ శత్రువులకు తెలియచేసే వెన్నుతను, అతనుగాను గుకి ఏదో ప్రమాదం తెచ్చిపెట్టే పేటరిని, నరాల్ని కోరికే చలిని, వుండి వుండి అకాస్తుగా బయలుదేరే మంటల్ని మనం ఏం చెయ్యగలం?

జర్మనులు ద్రోహం చేసినా చలివాతపడి చస్తూనేవున్నారు. కొత్తగా హత్యలు చెయ్యడమూ మానినా పాలిహాత్యులకు ప్రత్యామ్నాయంగా చంపబడు తూనేవున్నారు.

గూని లోపలి హత్యలు, దోపిడీలు చేసేవాళ్ళు సుఖంగావున్నారా అంటే—వాళ్ళూ చస్తూనేవున్నారు పారిపోవాళ్ళమాదిరిగా.

ఆదివారాలుమాత్రం జర్మనుసైనికులందరు ఆయుధాలతో సర్వసన్నద్ధంగా వుండబడుతూంటారు. ఎందుకంటె! ప్రతిదినికి "ఆదివారాలు మాత్రమే నేతుర్నర్ప్ల ఖైదీలుగా తీసుకుంటాము" అనే నోటీసు కలకాని పోయింది. అంతకంటె మంగళవారాలు, సోమ బుధవారాలు, లక్ష్మివారాలు సుఖంగా వుంటుందా! అని అంటుండే వున్నాయి. ఆ నోటీసులో ఏ నాలుగురోజుల్లోనో ఇంకో కొత్త నోటీసు కనపడుతుంది.

ఆ నోటీసులో ఎవరైనా 10 ఒక 1 మంది నాశనమైపోవచ్చు అనేవన్నీ వేస్తే కాల్చివేయబడతారు హెచ్చరికలతో వుండేవి. "........ హత్యలు

చేసినందుకు ముందు మిమ్మల్ని చంపుతాము" ఆరోజున ఆ ఆఫీసర్ల ప్రాణికి బయటపడేదాకా నమ్మకం వుండదు.

బయట సెంట్రీకేక, రష్యనుల సమాధానపుధ్వని వినబడింది. ఎడ్జుటెంటు లోపలికి వచ్చేడు.

"నెవెస్కీ పార్టిజాన్ దళంలోని ఒకనిని తీసుకుని బోఖారోవు వచ్చేడు."

"వెలుగువచ్చిందా?" అని వెజినర్ అడిగేడు.

"ఇంకారాలేదు; కెప్టెన్"

"లోపలికి తీసుకురా"

టోపీలు చేతపట్టుకొని, వినయంగావంగి నిలబడ్డారు బోఖారోవు, శుఖోవులు. వారి వెనక దుబాసీ వొకడు వచ్చేడు.

"ఏం, ఎందుకువచ్చేరు?"

బోఖారోవు కంఠం సవరించుకున్నాడు.

"ఇతను శుఖోవు. నెవెస్కీ దళంలోనుంచి పారిపోయివచ్చేడు. పార్టిజాన్ దళంలోవాళ్ళలో అవినీతి, అధైర్యం కలుగచేసి విచ్ఛిన్నం చేస్తానంటున్నాడు. అందుకు సమర్థుడుకూడాను"

"నెవెస్కీ దళంలో నువ్వు అవినీతి, అధైర్యం ఎల్లా వ్యాపింపచెయ్యగలవు?" అని వెజినర్ శుఖోవుని అడిగేడు.

"మనం వాళ్ళ సప్లయిలు యెక్కడవున్నాయో తెలుసుకుని వాటిని నాశనంచేస్తే, అప్పుడు తిండికోరకు వాళ్ళే లొంగుతారు"

శుఖోవు తన ప్లానుఅంతా వివరంగా చెప్పసాగేడు. కాని వెజినర్ ఆతనిమాటలు వినడంలేదు. అతని దృష్టిచూస్తే, మరోవిషయం ఏదో ఆలోచిస్తున్నట్లుగావుంది. రెప్పవేనా వాల్చకుండా, కిటికీలోనుంచి వెలుపలికి చూస్తున్నాడు. బయట ఫ్లేర్సు బద్దలయినచప్పుడు వాటికాంతి కనిపిస్తోంది.

"వీళ్ళని తీసుకుపో. ఇప్పుడవేం ముఖ్యాలు చూడలేను నేను" అన్నాడు వెజినర్ కొంతసేపటికి.

దుబాసీ, బొఘారోవ్, షుఖోవ్‌లను బయటకు వెళ్ళమని సంజ్ఞ చేసేడు. అంతా బయటికి వెళ్ళేరు.

"ఆ పాకలో పడుకోండి. కెప్టెన్ వున్న యింట్లోకి వెళ్ళడానికి వీలు లేదు మీకు" అన్నాడు దుబాసీ.

"చిత్తం.....కొంచెం ఆకలిగా వుంది తినడానికి యేమైనా వుంటే యిప్పించాలి" అని బొఘారోవ్ వణుకుతూ అడిగేడు.

"అది మీరు చూసుకోవలసింది. నాకేమీ తెలియదు" అని దుబాసీ వెళ్ళిపోయేడు.

వాళ్ళిద్దరూ మాత్రం నెమ్మదిగా మాట్లాడుకుంటూ అక్కడే నిలబడ్డారు.

"కెప్టెన్ ఎల్లావున్నాడేమిటి!" అన్నాడు షుఖోవ్ "వెజిరక్ పిచ్చివాడులా వున్నాడే!"

"అవును, బాగా చేసేవున్నాడు. చాలా తెలివైనవాడు. ఈ మధ్య ఎందుచేతనో కొంచెం విచారంగావున్నాడు. వాళ్ళ మొహం కొంచెం ఆత్రుతగా వుంటే మనల్ని ఏమీ అనరు"

"మనకి అంత అవసరంగా వుండవలసిన పనేముంది!" అని అడిగేడు షుఖోవ్. "మన పని వాళ్ళకి కావలసింది కాని, వాళ్ళ పని మనకి లేదు"

"జన్మలకి నలుగురిలోను గొప్పవాడవనిపించుకోవడం సరదా" అన్నాడు బొఘారోవ్. ఆత్రుత కూడా చచ్చిపోయి చాలా కాలమయింది అతనిలో.

"వెజిరక్ వట్టి పిచ్చివాడు. మనం ఒకటి చెపితే వాడు మరొకటి చెబుతాడు. ఇప్పుడు కెప్టెన్ విషయం యేం చెయ్యాలో ఏమీ తోచడం లేదు. పావెల్ మీద ఆశపెట్టుకుని వున్నాను"

"వాణ్ణి మనం యెల్లాగయినా పట్టుకోవాలి. చులాగ్గా స్వాధీనం చేసుకోగలం వాణ్ణి"

"పావెల్ సహాయం లేకపోతే మనం ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేము" అన్నాడు షుఖోవ్. "ఏమిటి చేస్తున్నారు, రాత్రంతా లైట్స్ వెలిగిస్తూంటారా!"

“ వెలిచక్‌కి అస్తమానూ వెలుగుగా వుండాలి. మనకి కొత్తగానే వుంటుంది అలవాటుపడేవరకు. అవి బాంబులు కావు. మరేం ప్రమాదంలేదులే. ఇంకెందుకు; రా పోదాం. మిగిలినవిషయాలు వుదయం ఆలోచించుకుందాం ”

ఇద్దరూ గడ్డిపరచుకుని, పైన కొంతగడ్డి కప్పుకొని సుఖంగా నిద్ర పోయేరు.

* * * *

నవంబరు 6 వ తారీఖు. ఇది నవంబరు విప్లవదినం. కొవాల్స్కీ దళం నెవెస్కీ నాయకత్వాన పూర్వపు నివాసస్థలానికి 7 మైళ్ళ దూరములోనున్న పాడుపడిన బారకీసులలో మకాం చేసింది. ఆ ప్రదేశం అంత వీలయినది కాదు. రోడ్లుకూడా అట్టేలేవు. కాని ఆ వొక్క-రోజు మాత్రమే కనక, వారు అక్కడే ఆగడానికి సంకోచించలేదు.

సోవియట్లదేశంలో ఈ నవంబరు విప్లవదినాలు అతికులాసాగా వుంటాయి. ఈ రోజులలో సోవియట్టు పౌరులు వారి మాతృదేశానంచి యెంతదూరములోనున్నా సరే, వారు మాస్కోలో స్టాలినువద్దనున్నట్లు భావిస్తారు. మామూలు ఆచారానికి భిన్నంగా రాకుండా నెవెస్కీ పార్టిజాన్ దళసభ్యులందరకు సెలవిచ్చి, విశ్రాంతితీసుకుని, విప్లవదినోత్సవం జరుపుకోడానికి అంగీకరించేడు.

పార్టిజానులు స్టౌలు వెలిగించి, చుట్టుపక్కల పొలాలలోనుంచి బంగాళాదుంపలు తెచ్చి, అరుపచ్చగానున్న పసుపునీళ్లు కోస్తూన్నారు.

“ వలుసుకుంటే చిక్కగా ఈ నీళ్ళున్నాయి. వేరేఫ్రిలులను కాక్కరలేదు.”

నెవెస్కీ ఒక పెద్దగదిలో మకాం ఏర్పాటుచేసుకుని, పార్టిజానులందరు స్నానాలుచేసి, భోజనాలు పూర్తిచేసేక అందర్నీ ఒకచోట సమావేశపరచేడు.

“ మనమంతా యెవరిగదులలో వాళ్ళుంటుండే రాత్రి అవసరంవచ్చి నప్పుడు అంతా కలుసుకోవడం కష్టం. అందుచేత అంతా యిక్కడే వుందాం. అంతా నిద్రపోయేలోపుగా నవంబరు విప్లవదినోత్సవం జరుపుదాం ”

సరిగా అదే సమయంలో మాస్కోలో స్టాలిన్ ఉపన్యాసం ప్రారంభమయింది. బ్లాకౌట్ సంపూర్తిగా అమలులోవుండడంచేత చీకటిగావున్న ఆ నగరాన్ని సైరన్లు మేలుకొలిపేయి. విమానవ్యతిరేక శతఘ్నులు గుళ్ళను ఆకాశంలోకి విసరసాగేయి. శతృవిమానాల మోటారుధ్వనులు స్పష్టంగా వినబడసాగేయి. కాని, ఏ ప్రమాదాన్ని లక్ష్యంచెయ్యక ప్రజలు, అనేకమంది సోవియటునాయకులమధ్య నిలబడి స్టాలిన్ ఉపన్యాసమిచ్చే క్రెమ్లిన్ దగ్గరకి వెడుతున్నారు. ఈ యుద్ధం ప్రారంభము లగాయతు స్టాలిన్ చాలా చిక్కేడు. అందుచేత అతడు పూర్వంకంటె చిన్నవాడుగా కనిపిస్తున్నాడు. ఈమధ్యకాలపు నిరంతరపరిశ్రమవల్ల కలిగిన ముదిమిని వదిలి తిరిగి అంతర్యుద్ధపురోజులనాటి స్టాలిన్ ప్రత్యక్షమయేడా అన్నట్లువున్నాడు.

దేశాన్ని అనేక ప్రమాదాలు యెదుర్కొన్నాయి. లక్షలకొలది చదరపుమైళ్ళ వైశాల్యంగల ప్రదేశము జర్మనురాక్షసుల అధీనమై అందలిప్రజలు అనేకబాధల ననుభవిస్తున్నారు. సోవియట్ ప్రజలమనస్సులు రాత్రింబగళ్ళు దేశభవిష్యత్తుమీదే లగ్నమైవుంటున్నాయి. స్టాలిన్ కూడా ఒక్కక్షణమైన ఏమరియుండక, 'తప్పక జయంపొందాలి, పొందుతాం' అనే దృఢవిశ్వాసంతో వున్నాడు. స్టాలిన్‌లోని గాంభీర్యం ఒక్క చూపులకుమాత్రమే గాదు. ప్రశాంతమైన అతని విగ్రహము, నెమ్మదియైన హస్తసంచలనము, చిరునవ్వుచేత వెలిగే పల్చటి ఆ ముఖము అతనిలోనిశక్తిని చాటుతున్నాయి.

ఆ క్షణంలో అతనిలోని మహత్తరమైన మానసికశక్తి దేశప్రజలందరిలోను, మారుమూలప్రదేశాలకుకూడ వ్యాపించి, జయం తమదేననే విశ్వాసం కలిగిస్తూంది.

'రంయ్' మని వీచే మంచుతుపానులనుకూడా అధిగమించి అతని మాటలు కాకేషియా పర్వతసానువులలోకూడా ప్రతిధ్వనిస్తున్నాయి. నురగలు గక్కుతూ పరుగెత్తుకువచ్చిన గుర్రంనెక్కి ఒకరౌతు మునిక్రొళ్ళనిరాక యింట్లోకి పరుగెత్తి మాస్కోనుంచి వినవచ్చే ఆ ధ్వనిని నిశ్చలంగా నిలబడి వింటున్నాడు.

సముద్రపు ప్రహరీయను బద్దలుచేసుకుని మాస్కోనుంచి వినవచ్చే ఆ ఉపన్యాసం సబ్‌మెరైన్ నావికులలో ఉత్సాహం రేకెత్తించింది.

పరిసర ప్రాంతాలలో, గుండుగూన్న యుద్ధపు ధ్వనినికూడ అణగద్రొక్కి- వినపడుతూన్న స్టాలిన్ ఉపన్యాసం వింటూ శిథిలమయిపోయిన ఒక గ్రామంలోని బాలుడు గాయపడ్డ అతని తల్లితో రహస్యంగా:

" అమ్మా, మాట్లాడకు!......స్టాలిన్ మాట్లాడుతున్నారు. మూలగకమ్మా......అల్లా అయితే ఏమీ వినబడదు " అంటున్నాడు.

అది చాలా గడ్డురోజు. అనేక విషమసమస్యలు, యెదుర్కొన్నాయి దేశాన్ని. ఎక్కడచూసినా అపజయవార్తలే వినవస్తున్నాయి. ఒక్క స్టాలిన్ ఉపన్యాసం మాత్రమే ఆశాజ్యోతిగా వుంది.

ప్రక్కప్రాంతాలలో అప్పుడే చీకటిపడింది. కాని యుద్ధాలుమాత్రం నిర్విరామంగా జరుగుతూనే వున్నాయి. గాయపడ్డవారిని యుద్ధరంగం వెనుకకు తీసుకుపోవడానికి ఆ చీకట్లో వెతుక్కుంటూ వెళ్ళవలసివస్తోంది.

కటిక చీకటిగావున్న అరణ్యాలు మంచుతో నిండి, సైనికుల పెట్టుబూట్లలోనుంచి లోపలికిపోయి రక్తంకూడ గడ్డకట్టేలా చేస్తోంది.

విజృంభించు. ఓ వంచిత పౌరా, యింకా విజృంభించాలి! స్టాలిన్ సందేశాన్ని దేశ నలుమూలలకి వినిపించు! ప్రజల హృదయాలలో ఉత్సాహం రేకెత్తాయి. సైన్యము యుద్ధ-లోకికలు!

ఆరాత్రి ఒక్క ఇల్మెన్ సరస్సుప్రాంతపు అరణ్యాలలో మాత్రమే స్టాలిన్ పిలుపు వినబడలేదు.

" నేను చాలసేపు మాట్లాడవలచుకోలేదు " అన్నాడు నెవెస్కీ- స్కాట్జాన్‌లు అందరు సమావేశమయాక. " ఇప్పుడు మనం ఇక్కడ ఒక చారిత్రక దినాన్ని స్మరించడానికి సమావేశమయాము. [illegible]

కాని, అహర్నిశలు తీవ్రకృషి చేస్తేకాని అది సాధ్యంకాదు. మనకింకెంతలో కొనవూపిరి వున్నంతవరకు యుద్ధం చెయ్యాలి. మన స్వగ్రామాలనుంచి జర్మనులకు భయపడి పారిపోకూడదు. నామటుకు నేను యెవర్ని? ఒక సాధారణ అడవికాపలాదారును. 56 వ యేడు నాకు. అంతగా చదువుకున్నవాణ్ణి కాను; ప్రపంచానుభవంకూడా అట్టేలేదు. నా జీవితమంతా ఈ అడవులలోనే గడిచింది. కాని ఈ యుద్ధం నాలో నూతనచైతన్యం కలిగించింది. జీవితపరమావధి ఏమిటో గుర్తించేను. అదంతా యిప్పుడు నా కళ్ళకి కట్టినట్టుగావుంది. నాచేత పెద్ద ఆశ కోరికేమీలేదు. కాని, ఒక కమేండరు మాదిరిగానే నా జీవితాన్ని కడుపుతానని మీ అందరియెదుట అంగీకరిస్తున్నాను. మనకి యిక్కడ ఒక రంపపుమిల్లు అక్కడ ఒక హాస్పటలు కావాలి. ఆ సరోవరతీరాన చేపలుపట్టుకునేటందుకై అనువైన ప్రదేశం ఒకటి కావాలి. ప్రయాణానికి వెడల్పయిన మంచిరోడ్లు కావాలి. ఇవన్ని పూర్తి అయ్యేవరకు నాకు స్థిమితంవుండదు. ఎప్పుడు పూర్తిచేస్తామా అనివుంది. ఈ యుద్ధం పూర్తయితేగాని వాటి నిర్మాణవిషయం తలపెట్టడానికి అవకాశంలేదు. పూర్వపుమాదిరిగా మనం యింక జీవించలేము. అంతకంటె మంచి సౌకర్యాలు కావాలి. ఒక్కనిమిషంకూడా సోమరితనంగా గడపము......పూర్వంకంటె మనలో శక్తిసామర్థ్యాలు హెచ్చేయి......మన ఆశయాలకు అడ్డువచ్చే ఈ జర్మనులే మన శత్రువులు. వారికి సహాయం చేసేవాళ్ళు ఎవరైనాసరే మన శత్రువులే. అటువంటివాళ్ళకి మనం యేవిధమైన దాక్షిణ్యాలు చూపించకూడదు. శెడ్రోవ్, పొఘానోవ్ లు, జర్మనులకు సహాయపడుతున్నట్లుగా తెలిసింది. మన పల్లెవాసులకి ఈ పెద్దమనుష్యులెవ్వరూ దేశద్రోహులకన్న వేరుకాదు. వాళ్ళని తుడిచిపారెయ్యాలి. షఖోవ్, నా నోటీసులలో దొరకకపోతే, కాని పూర్తిబాధ్యులు వాళ్ళే. నేనే స్వయంగా వాళ్ళని చంపుతానని ప్రమాణం చేస్తున్నాను. ఎవరైనా మాట్లాడ్డానికుంటే మాట్లాడవచ్చు"

అల్జి నెస్కే ఉపన్యాసంతా పూర్తిగా విన్నాడు. [illegible] పడకూర్చు [illegible] తదేకదృష్టితో [illegible] చేసేడు.

ఆ రోజునుంచే క్షవరం చేయించుకోవడం చేత ముఖం తేటగా అందంగా కని పిస్తోంది.

“ఇంక నేను సైన్యములను పంపలేను. కానీ; ఇంతవరకు ఆ దేశమందు చి... చంపినందులకు గర్వపడుతూన్నాను. నిజం చెప్పాలంటే అందుకోసం క్షేమంగా [illegible] వాండ్లే జీవించారు. సైన్యంలో నిలబడి చూసేవాడికి సుఖంలేదు. సంఘంచేత వెలివేయబడ్డ వాని జీవితంవంటిది, వాని జీవితం. [illegible] తిరుగుతాడు. కుటుంబం కూడా వదిలేస్తుంది అతనిని. ఆఖరుకు భార్యకూడా అతనిని చేరనివ్వదు. కామ్రేడ్ నెవెస్కీ! మీరు చెప్పినవాళ్లలో గొప్ప సత్యం ఉంది” దగ్గుతెరవచ్చి ఇంక అతను మాట్లాడలేకపోయేడు. ఇంకా మాట్లాడాలని వున్నా మాట్లాడలేక వూరికే చెయ్యి వూపి వూరుకున్నాడు.

కొనోట్కీవ్ నెవెస్కీ వైపు చూసేడు.

“అతనిని మనం వెంటనే పంపించెయ్యాలి. లేకపోతే నిస్సారంగా చచ్చిపోతాడు.”

అతి శ్రమతో [illegible] దగ్గరపడుతూండటం చూస్తూ నెవెస్కీ:

“[illegible] వాళ్ళిద్దర్నీ [illegible] పించే ప్రయత్నం చేస్తాను. ......[illegible] కాలక్షేపం చేద్దాం...... [illegible] వస్తుంది. అమ్మా, [illegible], తే మరి” అన్నాడు.

“నిజంగా, నువ్వు చాలా [illegible]—నిజమేనా?” అని అడిగేడు నెవెస్కీ ఆశ్చర్యంగా కొనోట్కీవుని.

“ఎవరు, నేనా!” అన్నాడు కొనోట్కీవు ఆశ్చర్యంగా.

“అవును. నువ్వే, [illegible] చెప్పు!”

“[illegible]!”

"ఇల్లా కాదు. నేను అడిగిన ప్రశ్నకైనా సమాధానం చెప్పు. అదీగాక ఆ వేళ మనమంతా కులాసాగా కాలక్షేపం చేసే నిమిత్తం వచ్చాం. ఇంక మర్చిపోయేవు; నువ్వు పాడగలవో లేదో పరీక్ష చేస్తున్నాను నిన్ను"

"సరే, నన్ను పరీక్ష చెయ్యడానికయితే పాడడానికి నా అభ్యంతరం లేదు కాని, కొత్త మేలిపాటయ్యిందే పాటలందేస్తా"

"ఏంటో నువ్వొక పాటపాడు! గుండె దండుగ అవుతుందే వేగిరం పాట పాడేశావంటే"

"పాటసంగతి నేను చెప్పలేను కాని. విగ్రహపుష్టిమాత్రం వుంది" అన్నాడు మాసిన్.

కొవాల్‌స్కీ లేచి, స్టేజి ఆకారంలో నిలబడ్డాడు. "సుస్త్రీ మొగలు ఈ అడవిలోనుంచి వచ్చేటప్పుడు అంతా నిరుత్సాహంగా, నిస్త్రాణగా కనిపించింది. ......కాని నిండేటి ఈ రోజు వున్న ఆ చైతన్యం ఎన్నడూ లేదు........ అందం ఎవ్వరికీ తిండిపెట్టదు. ఈ విషయాన్ని గురించే నేను ఒక పాటపాడుతాను" అని ఒక పాట పాడేడు. పార్టిజాన్‌లు నిశ్చలంగా మెచ్చుకున్నారు.

"బాగా వుంది పాట. పరీక్షకి ఆగేటన్నమాట" అన్నాడు నెవెస్కీ, కొవాల్‌స్కీ పాట ముగించాక.

నటాలియా లేచి గ్లాసెడు [illegible] తీసుకువచ్చి ఇచ్చింది.

మాళ్ళడకు డా రెండు గుక్కల్లో అంతా తాగేసేడు.

తరువాత అంతా ఏదో గౌరవంగా చూస్తూన్నవాళ్ళని గుర్తించి, మళ్ళీ గ్లాసు దించకుండా పట్టుకున్నాడు.

అంతా పక్కున నవ్వేరు.

"తాగడంలోను, పాటలోనుకూడ అందెవేసిన చెయ్యే! చాలా సంతోషించాం!" అన్నారు.

నటాలియా అందరికీ ద్రాక్షరసము, ఫ్రాంక్‌ఫర్ట్ మాంసము తీసుకువచ్చి ఇచ్చింది.

"సరేనా, ప్రారంభానికి సిద్ధం అవండి" అన్నాడు నెవెస్కీ [illegible] "[illegible] ఆ [illegible] హాండ్ గ్రెనేడ్లు తీసుకువచ్చి [illegible]"

"నేను యెంత చెప్పినా అంగీకరించడం లేదు. మొండిపట్టుపట్టి కూర్చున్నాడు" అంది ఆమె.

"ఎల్లాగో ఒప్పించి పంపెయ్యాలి మరి"

నటాలియా అందరికీ వడ్డన అయ్యేక అలెగ్జీ దగ్గరికి వెళ్ళింది. కళ్ళుమూసుకునివున్నాడు. కాని నిద్రపోవడం లేదని ఆమెకు తెలుసు.

"అలెగ్జీ, నీతో మాట్లాడాలి"

అతను కళ్ళు తెరిచి చిరునవ్వు నవ్వేడు.

"నువ్వు వెళ్ళినప్పటినుంచి నాకు ఓవిధమైన బెంగపట్టుకుంది. రోజూ ఒక అంచెచొప్పున పదుఅంచెలు లెక్కపెట్టేలోపుగా రాకపోతే నువ్వు ఏదో ప్రమాదంలో పడివుంటావని నిశ్చయించుకున్నాను. 40 అంచెలు లెక్కపెట్టేలో లేదో అప్పుడే నువ్వువచ్చి నాపక్కన కళ్ళుమూసుకుని పడుకునివున్నావు"

"అలెగ్జీ, నాన్న నిన్ను హెడ్ క్వార్టర్సుకి తీసుకువెళ్ళమంటున్నాడు" అంది ఆమె.

అలెగ్జీ తలపంకించేడు.

"నేను అంత బరువుచేటయితే, నన్ను తీసుకువెళ్ళి అక్కడ దిగబెట్టడానికి ఇతరుల్ని శ్రమపెట్టడం ఎందుకు? కాలిగాయం మానుతూంది. దగ్గుకూడా కాస్త నయమైనాకే అప్పుడు ఆలోచిద్దాం ఏం చెయ్యవలసింది. మీ పనికి అడ్డుగావున్నానంటే నాఅంతట నేనే వెళ్ళిపోతాను"

"అదికాదు. నువ్వు మళ్ళీవద్దువుగాని" అంది నటాలియా సంకోచంగా. "ఆరోగ్యంపొంది మళ్ళీ రావచ్చు. మాకు సహాయకారివవచ్చు తిరిగివచ్చేక"

"నాకోసం కాలం వృథాచెయ్యవలసిన రోజులు కావివి......"

పార్టిజాన్లు అందరు ఏకకంఠంతో పాడడం మొదలెట్టించేరి ఇంక మాట్లాడుకోవడానికి వీలులేకపోయింది.

"నా రాష్ట్రా. ఇల్లూ [illegible], [illegible]"

"అయితే, అంతేనా !"

"ఆ, అంతే, కూర్చో, పాటవిందాం"

*   *   *   *

1941 వ సం॥ డిశంబరు నెల ఆఖరురోజులు. నెవెస్కీ పార్టిజాన్ దళం అనేకవిజయాలు పొందుతూ్వంది. జర్మనులు ప్రజలను తరిమేసి గ్రామాలలో వెచ్చగా స్థిరపడి కూర్చున్నారు. వారిని బయటికితోలడం కష్టమయింది. కాని పార్టిజానులు పూర్వంకంటె చాలా అనుభవం సంపాదించేరు. నిర్భయంగా జర్మనులున్న పూళ్లమీదపడి సరఫరాలు ఎత్తుకుపోయి, ప్రయాణ సౌకర్యాలు ధ్వంసంచేసి నానా భీభత్సం చేస్తున్నారు. అందుచేత జర్మనులు మంచులోపడి నెవెస్కీకోసం వెతకక తప్పడంలేదు

నెవెస్కీక్రింద యిప్పుడు 7 డిటాచ్మెంట్లు వేర్వేరు స్థలాలనుంచి పనిచేస్తున్నాయి.

ఆస్ట్రోవ్‌లోని జర్మన్‌గిడ్డంగులకు ఇక్కడే ఛుప్రాప్ నిప్పుపెట్టి. అక్కడ మరో 4 మైళ్ళలో రహదారిని పెడుతూన్న జర్మను దళాన్ని కొనోట్కోప్ చెల్లాచెదరుచేసి, మరోచోట నెవెస్కీ స్వయంగా ఒక రైలుబండిని ధ్వంసం చేసి, నానాతిప్పలు పెడుతున్నారు. నెవెస్కీ శక్తిసామర్థ్యాలనుగురించి ఆ ప్రాంతంలో అనేక కట్టుకథలు వ్యాపించేయి. జర్మనులు అతనిని పట్టుకున్నవారికి పెద్ద బహుమానం యిస్తామని ప్రకటించేరు.

ఒకసారి నెవెస్కీ దళం జర్మను యూనిఫారాలు ధరించి, జర్మను ఆర్మీకోటు తొడుగుకొనివున్న కొనోట్కోపు కాపలాక్రింద ఒకపట్టణంలో ప్రవేశించింది. రోడ్డులో కొంతమంది జర్మనులు కలిసేరు. అందులో ఒకడు ఇల్లా అడిగేడు :

"వీళ్ళెవరు ?"

"ఖైదీలు. పనిచేయించడానికి తీసుకుపోతున్నాను" అని సమాధానం యిచ్చేడు కొనోట్కోపు.

"బాగుంది నువ్వు ఎవరు, దొరా ?"

"ఆ—అవును; జెక్ నే" అన్నాడు కొరోట్కోవు అడుగగా.

"కొంతమంది స్లావులు, వారి స్వజాతిమీద కాపలా కాస్తున్నారు. బాగుంది. వెళ్ళండి"

కనుచీకటి పడే సమయానికి వారంతా ఆపట్టణం ప్రవేశించి, వాకబు చేసుకొని కమేండెంటు ఆఫీసుకి వెళ్ళేరు. లోపల ఖైదు చెయ్యబడ్డ 20 మంది ప్రజలను వదలివేసి, 100 మంది రెడార్మీ సైనికులనుకూడ తాళాలు బద్దలు కొట్టి తనుతో చేర్చుకొని. డ్యూటీమీదవున్న జర్మను సైనికులను, కమేండరును చంపి, అక్కడ దొరికిన ఆయుధసామగ్రితో పారిపోయేరు.

మరొకసారి కొరోట్కోవు ఒక వంతెన మరమ్మత్తుకి పూనుకున్నాడు. పట్టపగలు 30 మంది పార్టిజానులు పాతవంతెనను కూలకొట్టి అక్కడకు కొద్దిదూరంలో మరొకవంతెన నిర్మిస్తున్నట్లు నటించేరు. ఈలోపుగా రహదారి నిల్చిపోయింది. 150 కార్లు, బళ్ళు ఆగిపోయివున్నాయి. చీకటి పడగానే పార్టిజానులు తమ పనిముట్లు పారేసి, ఆయుధాలు తీసుకున్నారు. సుమారు 50 మంది జర్మనులను చంపి దగ్గరనున్న అడవిలో మాయమయేరు.

ఒకసారి మిషా బుర్యాయెవ్ ఒక రైలుస్టేషను ఆక్రమించి, ఆస్టేషను లోని ఖాళీపీపాలు, యితరసామానులు అక్కడక్కడ పారేసి మందు గనులు నాటినట్లుగా భ్రమింపచేసేరు. అక్కడ మందుగనులు తీసెయ్యడానికి ఒక జర్మను శాపరుదళం ఒకరోజంతా వెతికి ఖాళీపీపాలు వెల్లగించేరు. ఆ రోజంతా ట్రాఫిక్ ఆగిపోయింది.

ఫెడర్ ఫెంకో నాయకత్వాన షార్ప్‌షూటర్లు బయలుదేరి గొడ్డమొగలలో దాగి, విసుగులేకుండా గంటలకొలది ఆ మంచులో పడివుండి వచ్చిపోయే జర్మనులనందర్నీ చంపి, ప్రాణాలతో ఒక్కడుకూడ వెళ్ళకుండా చేసేరు.

కెప్టెన్ పెటిరోన్ను వెనుకకు పిలిపించి, ఆస్థానే వాన్ కోల్ బాక్స్ అనే బాల్టిక్ జర్మనును నియమించేరు. అతనికి రష్యనుభాష బాగా వచ్చును. సెవెర్కోతో సహకారం చేస్తున్నానని అనుమానంతోనే గానీ ఆతను గ్రామాలకు గాలింపులు పంపించడం మొదలెట్టేడు.

అందుచేత ఆ ప్రాంతంలోని ప్రజలంతా గ్రామాలువదలి అడవులలోకి పారిపోయేరు.

వెంటనే కొశ్ బావుస్ ఎత్తుగడలు మార్చేసేడు. ప్రజల్ని బాధించడం తగ్గించేడు. మాటలచేత వారిని లోబరచుకోవడానికి ప్రయత్నించేసేడు. కాని ప్రజలు అప్పటికప్పుడే సహనంతో వుండగల పరిస్థితులు దాటిపోయేరు. శత్రువని చంపడం, చావడం, రెండే వారు చెయ్యవలసింది. అందుచేత ప్రాణం వున్నంతవరకు శత్రువుమీద ప్రతీకారం చెయ్యాలనే నిశ్చయానికి వచ్చేరు. అవకాశం వున్నవారందరు నెవెస్కీదళంలో చేరేరు. మిగిలినవారు ఇళ్ళలోనే వుండిపోయి జర్మనులకు వీలయినంత అపకారం చేస్తున్నారు.

ఒక పిల్లవాడు మ్యాప్లుతోను, డాక్యుమెంట్లతోనువున్న ఒక ఆఫీసరు 'డిస్పాచ్ కేసు' తీసుకువచ్చేడు.

ప్రతివ్యక్తిలోను ద్వేషాగ్ని రగులుకొంది. నెవెస్కీ దొరికిన ఆయుధాలన్నిటిని ముందు అవసరంకోసం జాగ్రత్తపెడుతున్నాడు. ఆక్రమిత ప్రాంతాలలోని ప్రజలంతా ఒక్కసారి జర్మనులమీదకు తిరగబడ్డప్పుడు వస్తుంది, వాటి అవసరం.

ఒకరోజున, జర్మన్ ప్యూనిటివ్ దళం హెడ్ క్వార్టర్సువున్న ల్యుబావినోకు ఆయుధాలు మందుగుండుసామగ్రి సప్లయిలు వస్తున్నాయని తెలిసింది. నెవెస్కీ ఏవిధంగానయినా వాటిని లూటీ చెయ్యడానికి నిశ్చయించేడు.

సరిగా ఆదే సమయంలో ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగింది. జర్మనులు పార్టిజాన్ల రహస్యప్రతిష్ఠంకులను నాలుగింటిని పట్టుకున్నారు.

నెవెస్కీకి ఇదే మొట్టమొదటి అపజయం. ఇప్పుడు గత్యంతరం ఏమిటి? కొరోట్కీవుకూడా దగ్గరలేడు. అతడు దూరంగా ఒక ప్రభుత్వ వ్యవసాయక్షేత్రముకు వెళ్ళేడు. ఘుహోరివ్ యెగొర్యేవ్ వద్ద చాటుమాటు యుద్ధం చేస్తున్నాడు. ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా వెంటనే ఏదోవొకటి చెయ్యాలి.

"దీనికంతకు శత్రువే మూలకారణం, ఏమీ సందేహంలేదు" అనుకున్నాడు నెవెస్కీ, ఏమీ ఆలోచనలేక.

కాని, పరిస్థితులు నిరాశాజనకంగా వున్నప్పుడు, నిరుత్సాహంగా వున్నప్పుడు ఆశాజ్యోతి ఒకటి కనపడి ఆ అంధకారంలోనుంచి బయటపడే మార్గం చూపిస్తుంది.

అల్లాగే ఇప్పుడు జఖారిన్ మాటలు జ్ఞప్తికివచ్చేయి:

"ఏపనిలోనయినా సరే, సరియయిన దృక్పథంనుంచి చూడడం అన్నిటికన్న ప్రధానమయింది. అది లోపించిననాడు మనం తప్పటడుగులు వేసేమన్నమాటే".

నెవెస్కీకి దానిఅర్థం సరిగా తెలియకపోయినా ఈవిధంగా అర్థం చేసుకున్నాడు.

"దృక్పథం అంటే మనకి ఎదర కనపడేది. ఆమెదుట కనబడేవాటిని చూడాలి. అంతేకాని వెనకడుగు వెయ్యకూడదన్నమాట. ఎన్నికష్టాలు రానీ, ముందుకేపోవాలి"

ఆరోజునసే పార్టిజాన్ దళాన్ని జర్మను ఆక్రమితప్రాంతంలోకి యింకా లోపలికి నడిపించుకుపోయేడు. జర్మనులు ఎమెలోక్కా అడవులలో అతనికోసం వెతుకుతూంటే, నెవెస్కీ ఇంకా లోపలిభాగానికి తన దళాన్ని నడిపించుకుపోతున్నాడు.

* * * *

అలెగ్జి కాలిమీదిగాయం మానకపోవడంచేత, దగ్గుకూడ తెరలు తెరలుగా వస్తూండడంచేత, చాల బలహీనస్థితిలో వుండడంచేత అతనిని తీసుకు వెళ్ళడం పడిందికాదుయింకా. అస్తమానూ పడుకునేవుంటున్నాడు. కాని, నటాలియా ఇంకోగంటలో ప్రయాణంఅయేవాళ్ళు తొందరపడ్డట్లు ఆరావిడిగా సామాన్లు సర్దుతూంది.

"ఇంకానయమే" అనుకుంటూ ఖాళీగావున్న పెద్దదివాటి సళ్ళి, ప్రయాణానికి సర్దుబాటుచేసిన మూటలోనుంచి ఏదోలాగి బయటపడేసి, మరోవస్తువు దాన్లో కుక్కింది. ఇంతసేపుగా, ఆహారము, ఆయుధాలు ఏ యే స్థలాలలో పాతిపెట్టింది గ్రిష్కాకి తెలియచెయ్యడానికి కొంతసేపు తనతో పాలి పెట్టుకుని, నటాలియా తండ్రిని అడుగుతూనేవుంది.

ప్రయాణంలో నటాలియా అలెగ్జీకి సహాయంగా పావెల్‌ని పంప డానికికూడా నిశ్చయమయింది. తను కోరినట్లుగా జరుగుతూన్నందుకు పావె ల్‌కి ఎక్కడలేని వుత్సాహం వచ్చింది. ఉషారుగా చెల్లెలికి అన్నిపనుల్లోను సహాయపడుతూన్నాడు. నటాషా అతనిని ఫలానాచోట వున్న ఆవస్తువు తెమ్మని, ఈవస్తువు తెమ్మని పంపుతూంది. జర్మనులవద్దనుంచి పట్టుకొనితెచ్చిన వస్తువులు దాచడంలో ఆమెకి సహాయంచేస్తున్నాడు. ఈ ఆడావిడిలో అతను శత్రువువిషయం పూర్తిగామరిచిపోయేడు. మనిషిలో చాలామార్పువచ్చింది. గుర్నియా ఆమె మేనత్తని చూడడానికి వెళ్ళింది. కాని ప్రయాణం ముఖ్యంగా అలెగ్జీమూలంగానే వాయిదాపడుతూంది.

చివరకు ఆరోజు సాయంకాలానికి గుర్నియా వస్తూందని తెలిసింది. ఆమెవచ్చిన బండిమీదే ఆమరునాడు అలెగ్జీ, నటాలియా, పావెల్‌లు వెళ్ళ డానికి నిశ్చయమయింది.

ఈ పరిస్థితులలో అకస్మాత్తుగా పెద్ద పరివర్తన వచ్చింది.

వుదయం 10 గంట లయింది. క్రితంరాత్రంతా పార్టిజాన్ దళం స్టాఫ్‌కి మందుపాతరలువేస్తూ నిద్రలేకపోవడంచేత, గాఢంగా నిద్రపోతు న్నారు. హఠాత్తుగా వూరునుంచి ఒక గుర్రపురౌతు పరుగెత్తుకువచ్చేడు. డ్యూటీమీదవున్న పావెల్ వెంటనే తండ్రినిలేపేడు. కొత్తగాతెలిసినవార్త అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేసింది. ఒక రైలులో 15 టాంకులు వచ్చేయనిన్నీ అప్పుడే వాటిని దింపుకున్నారనీ, ఆ టాంకులు X అనే పట్టణానికి వెళతా యనీ, అవి వెళ్ళేమార్గము 12 మైళ్ళ ప్రదేశం ఎమిల్యానోవో అడవిగుండాపోయి వుందని, ఆ టాంకుదళానికి బొఘారోవు, షుఖోవులు నాయకత్వం వహిస్తూన్నారని తెలిసింది.

కొనొట్కోప్‌నికూడా లేపేడు.

"ఇటువంటి అవకాశం వదులుకోకూడదు" అంటూ నెజ్విస్కీ వేప్ నోకదానిని చేతులమీదపరిచి, కళ్ళజోడు తగిలించుకున్నాడు. కళ్ళజోడు పెట్టుకోవడం అతని మానసిక ఆందోళనకి బాహ్యచిహ్నం. మామూలుగా అత నికి జోడు అవసరంలేకుండానే స్పష్టంగా కనిపిస్తుంది.

"బుర్యాయెవ్ ఏడీ?"

"వోవకాస్తున్నాడు" అన్నాడు పాల్ అటెన్షన్‌లో నిలబడి.

"కొర్రోటిక్!"

"ఓక్జిన్‌స్కీయాకిచ్చిన్న టెలిగ్రాఫ్‌వైను తెగగొట్టడానికి షెపెక్ ఫెంకో దళంతో వెళ్ళేడు"

"గుబేవ్?"

"హాడ్ క్వార్టర్సుకి కాపలాకాస్తున్నాడు"

గుబేవ్ యిదివరకు కెడార్స్‌లో పనిచేసేడు. అందుచేత నెవెస్కీ అనేనిని, క్రాస్నోయార్స్కుకు తరలిరుయివ్వడానికి నియోగించేడు.

"సేపర్ ఏడీ?"

"గుర్రాలకి గడ్డివేస్తున్నాడు తనదళంతో"

"నెవెస్కీ, ఒక్కసారిప్రంతా" అన్నాడు కొర్రోట్కేవిచ్. "మన దళాలు ఏ ఏ ప్రదేశాలలో వున్నాయో గుర్తుపెట్టు. బుర్యాయెవ్ ఈ ప్రదేశంలో కాదు వున్నది! అంతే కాదు! కొర్రోటిక్ ఇంబామింబుగా ఈ ప్రాంతంలో వుండవుంటాడు. గుబేవ్ యిక్కడ, ఘుర్రోవు బహుశ ఇక్కడ......ఆ వెధవగడ్డి వద్ద మెట్రో అని ప్రాతిపాదేను"

పమిస్టిన్యవసాయక్షేత్రపు గుర్రాలను తోలుకువచ్చేక, హాటీకి సరిపడనంత గడ్డిగూడ బార్లు త్రిపొట్టాలని నిశ్చయించేడు ఘుర్రోవ్. గడ్డికావలసినప్పుడల్లా పూర్తిలోకి వెళ్ళడం చాలా ప్రమాదం. అతను వెళ్ళి ఇది మూడోసారి.

"మనం ఒకచోటికి వెళ్ళవలసివుంది. సావెల్! కొంత గుర్రాలు సిద్ధం చెయ్యి; కాదు, నువ్వుకూడా వస్తువ్వగాని మూడు సిద్ధంచెయ్యి" అన్నాడు నెవస్కీ.

"అనేకచోట్లు వున్నాయి వెళ్ళని—అందులో ఎక్కడికి?" అని అడిగేడు కొర్రోట్కేవిచ్.

"అంటొనెంకో ఘుర్రోవే గడ్డికు దగ్గరగావున్నాడు. అతనినిమాటా చేస్తుగాని మైనిగడ్డికార్యం........" వాస్తవేటడ్డిన అటెలవైపు ఉంగ

"కామేన్స్, నువ్వు వెనకతిరిగి వెళ్ళమ్మ. వీలయితే ఒక్కపనిచెయ్యి. వాళ్లు బయలుదేరేరో లేదో, బయలుదేరితే ఏవైపుకో కాస్త తెలియచెయ్యి..." అన్నాడు.

వెంటనే వాళ్ళు ప్రయాణానికి లేచేరు.

"అమ్మా, నటాలియా, ఒక్కసారి యిల్లారా. కొసాయిలచ్ దాటేక రోడ్డుదగ్గర ఏమైనా వుందా?"

"అదంతా వెల్లడిప్రదేశం. అక్కడదాగడం అసంభవం"

"పోనీ ఘుసోవ్ వున్న ప్రాంతంలోనో?"

"ఫిరక్ వున్న చోటుకి దగ్గరలోనే ఒక గోతులో అల్యూకాలు, రెండుపీపాల కిరసనాయిలు వున్నాయి, చిన్న ఓడ్డికి పక్కగా. గుర్తుకోసం అక్కడ ఒక క్రాసుపాతి దానిమీద ఒక జర్మన్ హెల్మెట్ పెట్టేను...... మళ్ళీ ఎప్పుడువస్తావు?"

"ఎంత — సాయంకాలానికి వచ్చేస్తాము"

* * * *

వారంతా రోడ్డువదలి, నటాలియా గుర్తుచెప్పిన ప్రదేశానికి వెళ్ళేరు. అక్కడనుంచి ఒక కాలిబాట అడవిలోకివుంది. నెవెస్కీ, కొరొట్కోవులు, ఘుసోవ్ గడ్డిపైని తీసుకువస్తున్న స్లెడ్జిలుచూసి వాటిని ఆపేరు. అక్కడికి కొద్దిదూరంలోవున్న ఘుసోవ్కి కబురుపంపేరు.

"ఏమాలోచించేవు?" అని అడిగేడు కొరొట్కోవు కమెండరును.

"ఇంకా ఏమీ ఆలోచించలేదు. ప్రయత్నాలు ప్రారంభించాలి"

ఘుసోవ్ జీనులేని గుర్రంమీద స్వారీచేస్తూ వచ్చేడు.

"ఇదిగో, నేను సిద్ధంగావున్నాను యుద్ధానికి" అని దూరంనుంచే కేకేసేడు.

నెవెస్కీ వాంకర్లసంగతి అతనికి తెలియజేసేడు. ఘుసోవ్ ప్రశాంతంగా విన్నాడు.

"నీతో ఎంతమందివున్నారు?" అని నెవెస్కీ అడిగేడు.

"సరిపడినంతమంది వున్నారు. టాంకుల్ని ధ్వంసంచెయ్యడానికి గ్రెనేడ్లుకూడా వున్నాయి. కాని కమేండర్, కాలం అనుకూలంగాలేదు, మనకి" ఘుప్రోవు ఆకాశంకేసి చూసేడు. "రెండుఝాము లవుతుంది యిప్పుడు, అవదూ ?"

కొశోట్కీవ్ర చేతిగడియారంకేసి చూసేడు. "× 1—10 లు అయింది"

"కాలంఅనుకూలంగాలేదు" అన్నాడు ఘుప్రోవు, మళ్ళీ. "టాంకుల్ని పట్టపగలు ఎదురుకోవడం చాల ప్రమాదం........కమేండర్, ఉండు చెబుతాను......అంద్రూష్కా, ఆ పైన్ చెట్టు ఎక్కు" అని తన దళసభ్యుల్లో ఒకనిని పిలిచేడు. "కొద్దిగా ఏదో ధ్వని వినపడుతూంది; టాంకులవి కాదుకదా ?"

ఆ యువకుడు చర చర చెట్టుచివరికి ఎక్కేడు.

"వాళ్ళు వస్తున్నారు" అని ఆ యువకుడు ఆందోళనతో కేకేసేడు.

"ప్యోటర్ సెమ్యనోవిచ్, లాభంలేదు. రోడ్డుమీదవున్నాయి స్లెడ్జిలు; వాటిని పక్కకి తీసెయ్యనీ" అని ఘుప్రోవు క్రిందికివురికి స్లెడ్జిలవైపు పరుగెత్తేడు.

"ఆగు"

అప్పుడు నెవెస్కీ మిలిటరీకమేండరు చూపే చొరవ, పట్టుదల ప్రదర్శించేడు.

"ఫేడక్! గడ్డి రోడ్డుమీద రెండువరసలుగా అడ్డంగా పడెయ్యి. నికిటా! త్వరగా బ్రిడ్జిదగ్గర పెట్రోలు, కిరసనాయిలు తెచ్చి తీసుకురండి"

అతని ఆజ్ఞల అంతరార్థం ఎవరికి బోధపడకపోయినా 'తు' 'చ' తప్పకుండా నెరవేర్చేరు.

ఆ స్లెడ్జిలమీది గడ్డి రోడ్డుకు అడ్డంగా రెండువరసలలో పడేసేరు. స్లెడ్జిలు సరిగ్గ వెళ్ళిపోతున్నాయి.

"స్లెడ్జిలతో ఉరుకుపోకండి; వాటినికూడా రోడ్డుకు అడ్డంగా గడ్డిపోగుల వెనక నిలబెట్టండి. త్వరగా వెళ్ళి కిరసనాయిలుపీపాలు తీసుకురండి. ఫేడక్! టాంకు విధ్వంసక గ్రెనేడ్లువున్న వారిని నువ్వు నడిపించు"

గడ్డికొట్టుమీద పడిచినవెంటనే, ఘుపోత్రివు ఒగరుస్తూ, చెమటలు కక్కుతూ బ్రిడ్జిదగ్గరికి పరుగెత్తేడు. నెవెస్కీ ప్లానుయింకా అతనికి బోధ కాలేదు. ముఖంమీది చెమట తుడుచుకుంటూ బ్రిడ్జిదగ్గరవున్న తన బ్రిగేడు దళందగ్గరికి పరుగెత్తుతూంటే కిరసనాయిలుపీపాలు దొర్లించుకువస్తూన్న పార్టిజాన్లను చూడగానే నెవెస్కీప్లాను మెరుపుమెరిసినట్లు మనస్సుకి తట్టింది.

"ఆ—అది సంగతి" అని అంతా గ్రహించేడు. ప్లానుఅంతా తెలియడంచేత మందుదెయ్యవలసినపని యెవ్వరు చెప్పనవసరంలేకుండానే స్వయంగా చేసుకుపోతున్నాడు.

కాని కొరోట్కోవు బ్రిడ్జిక్రింద వున్నాడు. బయట ఏం జరుగుతూన్నది అతనికి కనపడడంలేదు. అందుచేత ఒక చెట్టుమొదట నిశ్చలంగా నిలబడి అగ్గిపోయిస్తూన్న నెవెస్కీవైపు మాటిమాటికీ ఆందోళనగా చూస్తున్నాడు.

కిరసనాయిలుపీపాలు కొట్టుమీదికి దొర్లించుకుపోయి అక్కడ బద్దలుకొట్టడం ధ్వని వినబడుతూంది. అప్పుడు అవగాహనయింది ప్లాను అంతా అతనికికూడా.

"వ్యవధి ఏదీ?" అన్నాడు ఘుపోత్రివుతో.

"ఫిడర్! పగలు టాంకుల్ని ఎదుర్కోవడం సాధ్యమా?"

"వ్య[illegible] పోతేపోయినాసరే; పగలు అయినా, రాత్రిఅయినా సరే; [illegible] తీవలసిందే" అని పైనుంచి సమాధానం వచ్చింది కొరోట్కోవుకి. ఘ[illegible] తన మనుష్యుల్ని, పొదలచాటున మంచుమీద బోర్లాపడుకుని సిద్ధంగావుండమని ఆజ్ఞచేసేడు.

టాంకులు చాలదగ్గరకు వచ్చేసేయి.

పైన్ చెట్టుయెక్కి మొట్టమొదట టాంకులు వస్తున్నాయని చెప్పిన ఆంద్రూష్కా కెత్రిగాని టోపీ కిరోసిన్లో ముంచి గడ్డిమీద, బ్రిడ్జిమీద చల్లుతూన్నాడు. మరికొంతమందికూడా అతనిని అనుకరించేరు. నెవెస్కీ పరుగెత్తివచ్చి పీపా బ్రిడ్జికు గడ్డికి మధ్యగా దొర్లించేడు.

"అవతలలోకి పరుగెత్తండి. గన్నర్లని తోలుకుపొండి" అంటూ అగ్గి తగలగనీసి వణుకుతూన్న చేతితో గడ్డి అంటించేడు. "ఆండ్రీ! గుట్టమీద వెళ్ళి గుబకీవ్ ని తీసుకురా యిక్కడికి. ఈ మాదిరిగానే, 4, 5 మైళ్ళ ఎగువన ఇంకో అడ్డం వేద్దాం. పావెల్, నువ్వు మిహాయిల్యాయివిని తీసుకురా"

రోడ్డుకు అడ్డంగా గోడకట్టినట్లుగా బ్రహ్మాండమైన మంటలు లేచేయి.

"ముందుగా షాట్లు పేలుస్తూ, తరవాత గ్రెనేడ్లు విసిరేవారూను" అని నెవెస్కీ కేకేసేడు. గ్రెనేడు చేత పుచ్చుకుని అతను మంటల వెనక పడుకున్నాడు.

మొట్టమొదటి టాంకు పట్టుతప్పి తిరిగి మంటల దగ్గిరికి వచ్చి, అకస్మాత్తుగా బ్రేకులు వేసి ఆగింది. టాంకులోని మరతుపాకులు మంటల్లోకి, పక్కలకు, అవతలలోకి గుండ్లు వదలసాగేయి. దాని వెనక రెండు మూడు టాంకులు కూడ వచ్చి బ్రేకులు వేసి రోడ్డుకడ్డంగా ఆగేయి. ఆ వెనక ఏమీ కనపడడం లేదు. నెవెస్కీ కొద్దిగా తలయెత్తి చూసేడు. శత్రువు నిశ్శబ్దంగా చూస్తున్నాడు.

గాలివాత్తడికి మంటలు ఆరిపోతాయనే ఉద్దేశంతో మొదటి టాంకు రెండు కిరంగి గుళ్ళు వదిలింది మంటలలోకి. మండుతూన్న గడ్డి గాలిలోకి నలు మూలలకి ఎగిరింది.

"ఫీదర్ యింకా ఆలస్యం చేస్తాడేం!" అని అనుకుంటున్నాడు. ఇంతలో శత్రువు చిన్న మెషీన్‌గన్ల [illegible] గ్రెనేడ్లు పేలుస్తూన్న చప్పుడు, రోడ్డుమలుపు దాటి అవతల [illegible] పేలుస్తూన్న చప్పుడు వినబడ్డాయి.

నెవెస్కీ ఆకాశంకేసి చూసేడు. ఎండ బాగా కాస్తూంది. చల్లగా గాలి వీస్తూంది.

"పనిఅంతా యింకా ముందేవుంది"

మళ్ళీ తలయెత్తి చూసేడు. మొదటి టాంకు మండుతూన్న గడ్డిలోకి వరసగా గుండు వెనక గుండు పడుతూంది. గడ్డి గాలిలోకి ఎగురుతూ మిగిలిపోయి ఆ వెనక నిప్పులు కనిపిస్తున్నాయి.

"మతిలేదా నీకు!" అని ఉద్రేకంతో గట్టిగా కేకేసేను. "ఏమి నిన్నే" అంటూ తన రక్షణమాట ఆలోచించకుండా గభాలున రెండవ పీపా దొర్లించుకువస్తున్న కొర్నోట్యేవు వైపు పరుగెత్తేడు. కొర్నోట్యేవు ఆ పీపాను టాంకుదగ్గరకు దొర్లించి టాంకుకి నిప్పుపెట్టాలని చూస్తున్నాడు.

నెవస్కీ కొర్నోట్యేవుని బలంగా గెంటిపారేసి, పీపాను కాలితో ఒక్క తన్ను తన్నేడు. ఆ తరువాత పీపామీద రెండు గ్రెనేడ్లు పడ్డాయి.

టాంకు ముందసాగింది.

నలుమూలలా నల్లటిపొగ కమ్మేసింది. చెవులు చిల్లులుపడేలా ఒక దానివెనుక ఒకటి గ్రెనేడ్లు పేలుతున్నాయి. మరతుపాకులు గుండ్లవర్షం కురిపిస్తున్నాయి.

"బాగావుంది, కానియ్యండి" అంటూ నెవెస్కీ గుప్పెడుమంచుతీసి నోట్లోవేసుకున్నాడు. "నికీతా, నువ్వుచేసిన ఆ ద్రోహపనికి తగినశిక్ష అవ కలసింది"

"ఏం ద్రోహపని చేసేను?"

"అంత తెలివితక్కువపనికి"

"నాకు అర్థంకాలేదు, ఆ తెలివితక్కువపని"

"మరతుపాకులు కాలుస్తూంటే ఎవరేనా పీపా దొర్లించుకుని ఎద రకి వెడతారా?"

"నువ్వు ఎందుకువచ్చేవు?"

"నేనా? నిన్ను లాక్కురావడానికి"

టాంకులోని మంటలు యింకా విజృంభించేయి.

"అదిగో, అదే మన పార్టిజాన్ విజయభానుడు" అన్నాడు నెవెస్కీ మంటలకేసి చూపిస్తూ.....సాయంకాలానికి అయిదు టాంకులు చెడిపోయి, ధ్వంసంచెయ్యబడ్డాయి. మిగిలినవి యెవరికిపోయే ఆశవదులుకుని వచ్చినదోవ పట్టేయి.

"మిహాయిర్యాయిూవ్ ఏడీ? ఆర్డరయిచ్చేక వెంటనేరావాలని తెలి యదా!" అని అడిగేడు నెవెస్కీ, ఆ రోజు కలిగిన విజయానికి సంతోష

పడుతూ. కాని అటువంటిసమయంలో యింకా కేకలెయ్యడం మామూలు అతనికి.

"బుర్యాయియావ్ ఇప్పుడేవచ్చేడు" అన్నాడు సుజకోవ్. "అవును, ఆతనికళ్ళం, దుంపలు తవ్వుతున్నారు. నీ అడ్డు అతనికి అందిస్తుండేదను కుంటాను"

"పావెల్ లేడు, అక్కడ?"

"పీటర్ సెమ్యనోవిచ్, పావెల్ ఎక్కడికో పోయివుంటాడు..."

"దీన్లో శుఖోవు చెయ్యికూడా వుండివుంటుంది. పావెల్‌ని వాళ్ళు పట్టుకొనివుంటారు" అన్నాడు సెవెర్స్కీ. చేతిగ్లోవులు తీసేసేడు.

"మన రహస్యాలు బయటపెట్టుకదా !"

* * * *

టాంకులు పంటలయెదుట ఆగిపోగానే మరమ్మత్తునిమిత్తం విడి భాగాల్ని మోసుకువస్తున్న ఒక మయం,టాంకులోనుంచి శుఖోవు వురికేడు.

మొదటిటాంకు యింకా కాలుస్తూనేవుంది. పార్టిజానులు ఎక్కడా కనపడలేదు. అతను, బొఘారోవు, ఆ బ్రిడ్జిదగ్గర అడవిదాటి నాలుగుదార్ల మొగదగ్గరికి వచ్చేరు. అక్కడకూడా చాలాగడ్డి పడివుంది.

"ఇక్కడ మనకి ఎవరైనా దొరకొచ్చు" అన్నాడు శుఖోవు.

దూరాన్ని యుద్ధతీవ్రత అంతకంతకు హెచ్చుతూంది. కాని ఇక్కడ ఎవ్వరూలేరు.

"లాభంలేదు. మనం వెనకతిరిగి వెళ్ళిపోదాం" అని బొఘారోవు శుఖోవు చెవిలో చెప్పేడు, ఒక గంటసేపు చూసేక. అప్పుడే పావెల్ గుఱ్ఱం మీద వస్తూండడం కనిపించింది. వెంటనే యిద్దరూ వెళ్ళి అతనిని ఆపేరు.

"మాకోసమేనా నువ్వు వస్తూంటు!" అంటూ శుఖోవు అతని జేబులు వెతికేడు.

"అందుకు నువ్వు అంగీకరించేవన్నమాటే!"

"వాడితో అంత ఆప్యాయంగా ఆ మాట్లాడడం ఏమిటిది;" అంటూ బొఘారోవ నవ్వేడు.

"ఏం, మాట్లాడితేతప్పా? మేమిద్దరం కొత్తవాళ్ళం కాదు" అన్నాడు శుఖోవ్.

పావెల్ దగ్గర ఆయుధాలు తీసేసుకుని, చేతులు గట్టిగా కట్టేసి, ఫ్యాసిస్ట్ డిటాచ్‌మెంటు హెడ్ క్వార్టర్సుకి తీసుకుపోయేరు.

"నీ మూర్ఖపుపట్టుదల వొదిలెయ్యి" అన్నాడు శుఖోవ్. "నీ ప్రాణాలు దక్కుతాయి, మాకా—వుపకారం అవుతుంది. ఏమంటావు? దానికి అంగీకరిస్తే వొదిలేస్తాము"

పావెల్ మాట్లాడలేదు.

"ముందు మీ మూలమకాం ఎక్కడో చెప్పు. తరువాత నటాలియా ఎక్కడవుంది? నాన్నాను ఏమిటంటావేమో చెబుతావిను! జర్మనులకి పార్టిజాన్ల మూలమకాం ఎక్కడో చెప్పేస్తే, వాళ్ళనందర్నీ చంపెయ్యొచ్చు. నీతండ్రి ఈ ఆపదవదలి వెళ్ళిపోతాడు. మనం యుద్ధరంగం వెనక్కిపోదాం. నటాలియాని నేను పెళ్ళిచేసుకుంటాను. అల్లాగైయితేక నీతండ్రి నష్టం చేస్తాడు? దానివల్ల అతనికేం కష్టం"

"నాన్న సంగతి నువ్వెత్తకు" అన్నాడు పావెల్.

"ఒక్కొక్క విషయమే వద్దాం వుండు" అంటూ మళ్ళీ శుఖోవ్ అడ్డువచ్చేడు. "నువ్వు పార్టిజానుల మూలమకాం చూపిస్తావా?"

"చూపించను" అన్నాడు పావెల్ కోపంతో. "నటాలియాను ఒకరు వప్పించడం కాని, పార్టిజానుల మకాం తెలియచెయ్యడం కాని ఎన్నటికి జరగదు. నువ్వు మహాపాపివి. నువ్వు చేసే ద్రోహమంతా నాకు తెలుసు"

"అయితే నీచేత బలవంతంగా చెప్పించవలసి వుంటుంది"

"[illegible]! నీతోకలిసి ఈ దేశద్రోహానికి ఒడిగట్టేకంటె చావటం నయం"

"తొందరపడకు, ముందుముందు వ్యవహారం చూస్తా"

శుఖోవ్ చెప్పేడు. "ప్రస్తుతం నిన్ను జర్మనులకు కనపడకుండా దాచిపెడుతాము. మళ్ళీ ఆలోచించుకో ఇంకోసారి. మాకే ద్రోహం చేస్తే దానికి తలపెట్టినా చంపేస్తాను, జాగ్రత్త"

వాళ్ళిద్దరు పొలాలకి కొంచెం వెనకపడ్డారు.

"నే చెబుతా కాదు" అన్నాడు శుభోవ్. "మనం ఎల్లా చెబితే అల్లా వింటాడు. వట్టి పిరికివాడు"

"అయితే వీడిని జాగ్రత్తపెట్టాలంటావా?"

"ఆ—తప్పకుండా"

* * * *

ఆ మరునాడు నటాలియా, అలెగ్జీలు బాగక్ మలువదిలి మరొకచోట మకాం పెట్టేరు. ఈ ప్రదేశంకూడా దట్టంగా పెరిగిన అడవిమధ్యనే వుంది. పార్టిజాన్ డిటాచ్ మెంటు టాంకుల్ని నాశుచేసేక ఆ పక్కజిల్లాకి వెళ్ళిపోయింది.

"ఇప్పుడు పంపడం చాల ప్రమాదకరం" అన్నాడు నటాలియాతో, ఆమెతండ్రి "ఈ శుభోవ్ని చంపేదాకా మనం ఎక్కడికీ వెళ్ళడానికి వీలులేదు. మనల్ని చంపడానికి ఆ రాక్షసుడు రాత్రింబగళ్ళు ప్రయత్నిస్తున్నాడు. వాళ్ళవిషయం ఏదో తేల్చుకునివస్తాను. 10 గంటలకల్లా వస్తాను. జాగ్రత్తగా వుండండి"

నటాలియా తండ్రిరాకకోసం ఎదురుచూస్తోంది. ఆమె ధ్యాసంతా అలెగ్జీతో ప్రయాణంమీదే లగ్నమై వుంది. ఆమె జీవితసౌభాగ్యమంతా అతనిలోనే వుంది. అతనులేనిదే ఆమెకి ఈ ప్రపంచమే లేదు. నటాలియా ప్రతి క్షణం బయట ఎవరైనా వున్నారేమోనని జాగ్రత్తగా చూస్తూ స్టౌ వెలిగిస్తుంది. ఉప్పులో ఊరవేసిన పందిమాంసము, టీతో వుదయం భోజనం పూర్తిఅయింది. తరువాత ఆమె గొడ్డలితీసుకుని పుల్లలకోసం వెళ్ళింది. పుల్లలు తెచ్చేక తిరిగి స్టౌ వెలిగించి, బంగాళాదుంపలు కాల్చింది. పాలు పొయ్యి తక్కువఅవడంచేత రెండోసారి భోజనం అయ్యేటప్పటికి చీకటిపడింది.

కోట్లు దిట్టంగా కప్పుకొని అలెగ్జీ స్టౌ ప్రక్కన మంచంమీద పడుకునేవాడు. నటాలియా అతని పొగాకుగొట్టాన్ని కొంచెం నింపి, మరొకసారి ఏవో కబుర్లు— పాటి మాట్లాడి గడిపేది.

"అలెగ్జీ, నువ్వు వచ్చిన దేశంలోనూ చలికాలం వచ్చిందా అప్పుడే?"

"అక్కడకూడా శీతకాలమే. కాని అక్కడ చలిబాధలేదనుకో"

"చలిలేని శీతకాలం చూడాలనివుంది నాకు. అది ఈ మాదిరిగా వుంటుందని కూడా వూహించలేకుండా వున్నాను."

లేకపోతే అతని దేశంలోని పర్వతాలనుగురించి, నారింజలనుగురించి ద్రాక్షపళ్ళనుగురించి నవ్వుతూ వేళాకోళంగా అడుగుతూంటుంది. నిప్పుల వేడికి ముఖమంతా వేడెక్కినా ఆమె అక్కడనుంచి కదలదు. ఆ దక్షిణదేశపు ఎండన్నగురించి కలలు కంటూంటుంది.

"మన స్కేటుబూట్లు దోవలో పారెయ్యాలి" అంది ఆమె. "అంత ఎండలో ఈ స్కేటుబూట్లు, ఉన్నికోట్లు తొడుక్కొని తిరుగుతూంటే, అంతా చూసి నవ్వుతారుకూడాను!"

అలెగ్జీ మాటలు ఆమె స్వప్నసౌధాలన్నిటిని కూల్చివేశాయి.

"ఇప్పుడు యుద్ధం ఎక్కడజరుగుతూందో, మనం ఆ దేశం చేరడానికి ఎంతకాలంపడుతుందో ఏమీ యెరగం"

ఆమె ముఖం పైకెత్తింది. ఆ ముఖంలో ఆందోళనచిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అన్ని దిశలలోను యుద్ధం జరుగుతూంది. పెందరాళ్ళే పడుకుంటారు. రాత్రింతా తోడేళ్ళఅరుపులు వినిపిస్తుంటాయి. ఒకసారి పెద్ద తోడేళ్ళ గుంపుచేరి మనుష్యవాసనతగిలి తలుపులు బరుకుతూ, తెగఅరిచేయి.

రాత్రిలు ఎంతకీ తరగక విసుగుపుట్టేవి.

"నాన్న త్వరగావస్తే బాగుండును"

* * * *

కాని ఈ పర్యాయం అతనికి విధి ప్రతికూలం అయింది. మూడువారాల నుంచి శత్రువులమీద విజయాలు పొందుతున్నారు. ఇంతలో అకస్మాత్తుగా కెప్టెన్ కౌవ్‌బాస్సు ప్యూనిటివ్ డిటాచ్‌మెంటు వారిని చుట్టుముట్టింది. రాత్రిఅంతా యుద్ధం జరిగింది. ప్రతి పార్టిజాన్ కూడ ప్రాణాలకు తెగించి

మొండిగా పోరాడేరు. ఘుపోత్రివు ఒక్కడు 12 మందిని చంపేడు. గుళ్ళు అయిపోవడంచేత బుర్యాయీవ్ కత్తితీసుకుని అడ్డపడి జర్మనులను ఊచకోత క్రింద కోసేడు. గుబరీవ్ దళంలోనుంచి వచ్చిన వాసిల్యోవ్ అను పార్టిజాన్ యువకుడు టావిగాన్‌తో ఒక్కడూ జర్మనుల పార్శ్వభాగంలోకి వెళ్ళి మూడుగంటలసేపు గుళ్ళవర్షం కురిపించేడు. శత్రువులు తల యెత్తడానికి కూడా భయపడి కందకాలలో దాగి దెబ్బతీసే అవకాశం చేతులారా పోగొట్టుకున్నారు. పార్టిజాన్‌లను రెండువైపులనుంచి మూసుకువస్తున్న అడకత్తెర వ్యూహాన్ని ఛేదించేరు. గుబరీవు 34 చోట్ల గాయపడ్డాడు. అతని జేబులోని పార్టీ మెంబర్‌షిప్ కార్డు 8 చోట్ల తూట్లుపడింది. రెండుగాయాలతో బాధ పడుతూనే గ్రున్యా ఘుపోత్రివా ఆ మంచులోపడుకుని గాయాలు తిన్నవారికి కట్లుకడుతూంది.

ఈ యుద్ధం లుబానో ప్రాంతంలో జరుగుతూంది. యుద్ధానికిపూర్వం ఆవూరు సర్వసంపదలతో తులతూగుతూండేది. అటువంటి అవూర్లో ఈరోజున తిండిలేక అనేకమంది చస్తూన్నారు రోజూ. కోల్‌బాస్క హెడ్‌క్వార్టర్సు యిక్కడేవుంది. ఇంక అక్కడ జర్మనుల దారుణాలకి మితిలేదు.

వేగుచుక్క పొడిచేవేళకి బుర్యాయీవ్ జర్మనుల చుట్టుముట్టడిని ఛేదించేడు. అతని ననుసరించి మిగిలిన పార్టిజాన్‌లు ఆ గండిని మరింత పెద్దది చేసేరు. అప్పటికి నెవెస్కీ భుజంమీద గాయపడ్డాడు. బాగా అలసి పోయేడుకూడాను. అయినప్పటికి లుబానినోకి వెళ్ళడానికే నిశ్చయించేడు.

"మనవాళ్ళంతా యింత అలిసిపోయిన పరిస్థితులలో తిరిగివెళ్ళడం అసంభవం. అనేకమంది గాయపడివున్నారు" అన్నాడు కొరొట్కోవ్‌తో "నువ్వు, ఘుపోత్రివు చెరికొంతమందిని తీసుకుని, జర్మనులను చుట్టుతిరిగి వెళ్ళి లుబానినో ఆక్రమించండి. తెల్లవారవస్తూ [illegible] వెనకభాగంనుంచి [illegible] లయ్యండి. ఈ పరిస్థితులలో మనం [illegible]మే. కానీ కాదుకొన జర్మనులకు అంతకంటె 100 రెట్లు కష్టం. వెనకనుంచి దెబ్బకొడితే వాళ్లు ఇంక ఆగలేరు"

" అయితే నీమాట ఏమిటి ? "

" నేను గాయపడ్డవాళ్ళతో ఆ అడవిఅంచున జర్మనులను అటకాయిస్తాను. ఎటువంటి పరిస్థితులలోనయినాసరే చీకటిపడేవరకు అక్కడే నిలబడతాము. మీరు లుబావినో ప్రవేశించగానే మేము తప్పుకుంటాము "

" ఈ ఆలోచన బాగానేవుంది. అంతకంటె వేరుమార్గం లేదు " అన్నాడు క్రొరోట్కోవు ఘుప్రోవువైపుచూస్తూ.

ఘుప్రోవుకూడా అంగీకరించేడు.

" మీరు వూళ్ళోకి వెళ్ళగానే శుఖోవ్, బోఘాకోవులను వెతికి పట్టుకోనండి......పావెల్ నిమయంకూడా వాకబుచెయ్యండి......చచ్చిపోతే సరేసరి......బ్రతికివుంటే మాత్రం నేవచ్చేవరకు ఆపివుంచండి "

ఘుప్రోవు పెద్ద నిట్టూర్పువిడిచేడు.

" అంతా అలిసిపోయిఃమాట నిజమే. ఈ కాల్ బోర్సని ఆఖరు చెయ్యాలి. వాణ్ణి చంపేస్తే జిల్లాఅంతా సుఖపడుతుంది. అప్పుడు మనకి అడ్డేదీవుండదు ఇక్కడ. నికీటా, లే, వెలుగువస్తొంది "

* * * *

లుబావినో సెప్టెంబరులోనే జర్మనుల చేతిక్రిందికి వచ్చింది. యిప్పుడు యుద్ధరంగం చాలా దూరికిపోయింది. ఫిరంగిచప్పుడుకూడా వినపడడంలేదు. వూరుకూడా అట్టే పాడవలేదు. అల్లాఅని ప్రజలు సుఖంగావున్నారని అనుకోడానికికూడా వీలులేదు. ప్రతియింటియెదుట యుద్ధభీభత్సం తాండవిస్తూంది.

ఒకడు పోస్టేజిస్టాంపు తీసుకుని ఆలోచిస్తాడు—ఇది ఎందుకు, దీని వుపయోగం ఏమిటి ? అదీకాక మనం వుత్తరాలు ఎక్కడికిరాస్తాము ? మరియొకడు ప్రభుత్వ అప్పుపత్రాలుతీసి, లాటరీకలపడం ఏ తారీఖునో అని ఆలోచిస్తాడు. ఫలితాలు తెలుసుకోవడానికి అతను గ్రామ సోవియటు ఆఫీసుకి వెళ్ళాలా ! వెంటనే అతనికి గ్రామసోవియటు, లాటరీలు, పోస్టాఫీసులు, కొడుకు (అతను ఎక్కడో రెడార్మీలో యుద్ధంచేస్తున్నాడు) ఏవీ లేవని జ్ఞప్తికివచ్చి నిలువెల్లా కంపించిపోయేడు. లేకపోతే అతని జంనవుల్ని

ఎవరినైనా చూసివద్దాం అని అనుకుంటాడు. కాని, బంధువుల్ని చూడడంకూడ నిషేధించబడింది. రేడియోవార్తలు వినాలనుకుంటే రేడియోలేదు, ఇదివరకు అతను జీవితావసరాలు అనుకున్నవన్నీ కూడా పోయేయి.

పెద్ద రైలురోడ్డు అతని యింటిమెదనుంచే పోంది. కాని దానిప్రయోగం ఏమీలేదు. ప్రజలకోసం ఒక్క ట్రైనుకూడ నడవడంలేదు. ఇదివరకు వార్తలుఅందించే గాలికూడా నిస్తబ్ధ వహించింది. అన్నిటిలోనుకూడా చైతన్యం నశించిందా అనిపిస్తూంది.

స్కూళ్ళులేవు; దుకాణాలులేవు; క్లబ్బులులేవు. ఎక్కడికివెళ్ళ డానికి వీలులేదు. కొనడానికి సరుకులులేవు. క్యాలండరువుపయోగంకూడా కనిపించదు. ఆఖరుకు 'ఇప్పుడు ఎన్నిగంటలయింది' అన్న అవసరంకూడా లేదు ఎవరికీ. నిర్జీవంగా, ఖాళీటేబులుయెదుట కూర్చుంటాడు అంతే. శాంతి అంటే యిదేనా ! ఈ జర్మనులను పిండిక్రింద తొక్కేస్తూ టాంకులువస్తే బాగుండును !

జర్మను ఆక్రమిత దేశాలలోని అందరిప్రజలవలెనే లుబావినో పౌరులు కూడ యుద్ధంకి పూర్వం తాము అనుభవించిన జీవితసౌఖ్యం ఎటువంటిదో ఇప్పుడు అర్థంచేసుకున్నారు.

అప్పుడు జీవితంఅంటే ఆనందం, స్వేచ్ఛ, ఉత్సాహం, భాగ్యం కొంతమంది ఈ మాదిరిగా అనుకుంటూండేవారు — ఏమిటి ఈ గొడవంతా ? ఎవరికి కావాలిది ? ఈ ఎగ్జిబిషన్లు, సోషలిస్టు కాంపిటీషన్లు, క్లబ్బులలో ప్రదర్శనాలు ఎందుకు ?......వెర్రి ఆలోచన. కాదు ! ఈ జర్మను శాంతి భద్రతలకంటె యుద్ధమేనయం. యుద్ధం, యుద్ధం !......ఈసారి జీవన్మరణ యుద్ధం ఇది !

ఒకసారి వూళ్ళో పిల్లలందరు వీధులలో ఆడుకుంటూ పరుగెత్తుతూన్నారు.

“ అదిగో తుపాకులచప్పుడు వినపడతూంది. పార్టిజాన్లు వస్తున్నారు ” అని కేకలు వేసేరు.

"భగవంతుడు రక్షించాలి వాళ్ళని" అంది బొఘార్కోవు తల్లి, తలుపు తీసుకుని వీధులోకి వస్తూ "మా వాడు ఎక్కడా కనపడలేదుగదా నాయనా, మీకు?"

"కనిపించలేదు. కాని, గాయపడ్డ జర్మను సైనికులు కావలసినంత మంది కనిపించేరు. చూడు! ఎల్లా మోసుకువస్తున్నారో వాళ్ళని"

కొద్దిగా గాయపడ్డవాళ్ళు నడిచి, బాగా గాయపడ్డవాళ్ళు స్లెడ్జిలమీద జర్మను సోల్జర్లు వూళ్ళో ప్రవేశిస్తున్నారు. స్లెడ్జిలమీద 30 మందివరకు చావడానికి సిద్ధంగావున్నారు.

"భగవంతుడు వాళ్ళని రక్షించాలి" అనుకుంది బొఘార్గోవు తల్లి పార్టిజానులనుగురించి ఆలోచిస్తూ.

ఇళ్ళలో జనంఅంతా పరుగెత్తివచ్చి, గుమ్మాలలోనుంచి, కిటికీలలో నుంచి చూస్తున్నారు.

"ప్రారంభం అయింది" అనుకున్నారు ప్రతివాళ్ళు. ఆ పార్టిజాన్లలో తమ ఆత్మబంధువులు ఎవరో కనిపిస్తారనే ఆలోచనకలిగి వారి హృదయాలు వేగంగా కొట్టుకున్నాయి.

* * * *

నెవెస్కీ దళం వెళ్ళినదోవ స్పష్టంగా కనిపిస్తూనేవుంది. అతన్ని అనుసరించడం అంతకష్టం కాదు. కాని, అతనిని ఆపడంకూడా ఎవరికీ సాధ్యం కాదు.

వెజినర్ స్థానే వచ్చిన కెప్టెన్ వాన్ కోల్ బాయ్స్ పుట్టుకచేత బాల్టిక్ జర్మను. పూర్వం రష్యన్ జమీందారు. ఇప్పుడు అతను ఎదుర్కొనేవారి శౌర్యధైర్యాలు అతనికి తెలుసును. ఆఖరిపర్యాయం శఖోవ్, బొఘార్కోవులను నెవెస్కీ స్థానాలు తెలుసుకురమ్మని పంపేడు అతను. ఎల్లాఅయితేనేమి, తెల్లవారేసమయానికి, వాళ్ళిద్దరూ పార్టిజానులు మూడుభాగాలుగా విడిపోయి, వేరు వేరు మార్గాలలో పోతున్నారనే వర్తమానం తీసుకువచ్చేరు. అన్నిటి కంటె చిన్నదళంతోపాటు నెవెస్కీ వున్నాడనీ, అతను బాగా గాయపడ్డాడనీకూడా తెలియచేసేరు.

ఎవరో ఆడవాళ్ళ గుడ్డలు చెరిపించి కుట్టించుకున్న బాపతు తోలు జాకెట్టు తొడుక్కుని, కెప్టెన్ కాల్ బాస్సు వెసిసర్‌తో కూడా యుద్ధరంగానికి 2, 3 ఫర్లాంగులదూరంలో ఒక చెట్టుక్రింద కూర్చునివున్నాడు. పట్టలేనంత సంతోషంగా బోభారోవు గుండుదెబ్బలు తగులకుండా పాకుతూ వచ్చేడు.

"హాక్ కెప్టెన్, నెవెస్కీరోసే. భగవంతుడికి వందనాలు!...... స్వయంగా చూసేను. ఆ పదినాటి ఆపవులలోకి పోతూన్నాను"

"వెజినర్, అస్వస్థుడవుతున్నా నేను" అన్నాడు కాల్ బాస్సు. "నా కారులో యెక్కి రెడ్ క్రాస్ ఆస్పత్రికి వెళ్ళు నువ్వు. నెవెస్కీని పట్టుకొన్నది 'నేనంటే నేనని, మనిద్దరికి పేచీ రాకూడదు"

"ఓ, మరీమంచిది" అంటూ వెసిసర్ పరధ్యానంగా జేశేసు. "పట్టపగలే దాడులు చెయ్యటం ఆశ్చర్యంగావుంది"

ఆపోయిన తుపాకిమోతలు మళ్ళీ ప్రారంభమయి అంతకంతకు హెచ్చుగా వినబడుతూన్నాయి.

"అయితే, నేను ఇప్పుడే వెళ్ళిపోవటం మంచిదంటావా, నువ్వు?" అన్నాడు వెసిసర్ సగం అనిచ్చైప్రశ్న. కాని సమాధానం రాకపోవటం చేత, చరచరా నడిచి కారుదగ్గిరికి వెళ్ళిపోయేడు.

"అవును. బహుశా వెళ్ళిపోతేనే బాగుంటుంది" అనుకున్నాడు తనలో తనే. మళ్ళీ కాల్ బాస్సుతో "గ్లాసు ఇక్కడేవదిలేసి వెళుతున్నాను. చీకటిరాత్రిలలో వాటిఅవసరం చాలావుంటుంది" అన్నాడు.

కాల్ బాస్సు మాట్లాడలేదు. 'ఫీల్డు-గ్లాసెస్' లోనుంచి పరీక్షగా చూస్తూ. తుఖోవు, బోభారోవులను దమ్మని సౌంజ్ఞ చేసేడు.

"అంబులెన్సువచ్చేవరకు పారిపోకుండా ప్రతి 10 నిమిషాలకు పరిస్థితులు ఎల్లావున్నాయో తెలియచేస్తూండండి. మీ భుజాలమీది తెల్లటిపట్టీలు నాకు కనబడేటట్లుగా ఎగిరించండి"

వారిద్దరు భుజాలమీది స్వస్తికగుర్తు పట్టీలు సరిచేసుకుని, ఆ మంచులో పడి పాకుతూ వెళ్ళిపోయేరు.

"ఈ పావెల్‌ని ఏం చేద్దాం ఇప్పుడు ?" అని బోఘారోవు శుఖోవుని అడిగేడు.

"తోవలోకి వొస్తాడు ; తొందరపడకు"

"వాడిమూలంగా మనకి ఏదైనా చిక్కువస్తుందేమోనని భయంగా వుంది. నెవెస్కీకొడుకు అనే సంగతి జన్మలో చెప్పకుండా దాచేము కూడాను. ఏమంటావు ?"

"మరేమీ భయంలేదు"

"శుఖోవు, జాగ్రత్తసుమా"

"ఈవేళ ఆ ముసలాణ్ణి చంపేస్తాము. దాంతో అన్నీ సక్క బడతాయి"

"ముసలాడు మహాక్రోధంగావున్నాడు. మొదటికే ఎసరుపెట్టేడు" అన్నాడు పడిపోయిన చెట్లలోనుంచి జాగ్రత్తగా పాకుతూ.

అప్పుడే బయలుదేరబోతూన్న కోటదగ్గర కాలికి గుండుదెబ్బ తగిలి బాధపడుతూన్న వెజినర్ కేసి చూస్తూ బోఘానోవు "చూడు వెజినర్‌కి గాయంతగిలినట్టుంది" అన్నాడు.

"ఈ ముసలాడు ఏదో పెద్ద పన్నాగం పన్నుతూన్నాడు. మిగిలిన రెండుదళాలు పార్శ్వభాగాలనుంచి దొంగదెబ్బ తియ్యడానికి వెళ్ళలేదు కదా......" అన్నాడు శుఖోవు.

* * * *

ఈ మూడువారాలలో పార్టిజాన్‌లు అనేక విజయాలు పొందేరు. ఒబావినో తనుదూఫ మేరలోవుంది. కాల్ బాన్స హెడ్ క్వార్టర్సు చేజిక్కే స్థితిలోవుంది. ఇటువంటి స్థితిలో నెవెస్కీ వెనుతిరిగివెళ్ళడం అసంభవం.

కాని, తను ప్రమాదంలో చిక్కుతూన్నానని, బహుశ అందులోనుంచి బయటపడలేకపోవచ్చునని కూడా అతను ఎరుగును.

"బయటపడేమార్గం ఒక్కటేవుంది" అనుకున్నాడు నెవెస్కీ, తన తోవున్నందుగురు పార్టిజానులతోను సినాప్ కానకాటి ఆవలవున్న అడవిలోకి

వెళుతూ “ కోర్సోట్సేవ్స, ఖుపోస్రివులు బయటపడ్డారు. నేను చీకటిపడేవరకు వాళ్ళని ఆపగలుగుతే......”

నెక్రసోవ్ దళం జర్మనుల తుపాకిగుళ్ళ వర్షంలోనే సిన్యవ్ కానది దాటింది. ఫెనర్ ఫెంకో మంచు మీదే దెబ్బతిని పడిపోయేడు. నదిదాటేక నెక్రసోవ్ రెండోసారి మళ్ళీ గుండుదెబ్బ తిన్నాడు. గుండు గుండెలలోనుంచి దూరి పొట్టలో చిక్కుకుంది. కాళ్ళు బిగువెక్కేయి.

“ ఇంక నా పని అయింది ” అనుకున్నాడు ఆందోళనతో. “ ఇల్లాంటి సమయంలో గాయపడటం మన దురదృష్టం. చీకటిపడేవరకు జర్మనులను నిలవరించడం కష్టం ”

గాయపడ్డ పార్టిజానులు నది ఆవల. అవతలి మొగలో పడుకునివున్నారు. జర్మనులు స్పష్టంగా కనిపించినప్పుడే కాలుస్తున్నారు అప్పుడప్పుడు. కాలాన్ని ఎదరికి గెంటడానికే కాలుస్తున్నారా అన్నట్లు ఎప్పుడో కాని కాల్చడంలేదు.

జర్మనులు నెమ్మదిగా, అజాగ్రత్తగా ముందుకి వస్తున్నారు. ఎదరకి రావడంలో వారు చేస్తున్న జాప్యానికి నెక్రసోవ్‌లో నూతనోత్సాహం కలిగింది.

అతనికి చావు సమీపించింది. కాని అందుకు అతను భయపడలేదు. అతనిలోని అసాధారణ శారీరబలం లోపించిపోయింది. ఒక్క యుద్ధపర్యవసానం కోసమే ఎదురుచూస్తున్నాడు. అదికూడా పాస్యవాసాలు చెయ్యడానికి వెళ్ళిన కోర్సోట్సేవ్స, ఖుపోస్రివులమీద ఆధారపడి వుండడంచేత అతనికి ఏ బెంగ లేదు. విజయవార్త ఎప్పుడు వింటామా అన్న ఆలోచనే కాని, గాయాల మీద, చావుమీద అతనికి ఆలోచనే లేదు.

సాయంకాలం 5 గంటలయింది. సూర్యాస్తమయం అయింది. తూర్పు నుంచి చీకటి రేఖలు, పశ్చిమాన అరుణకాంతులను తరుముకుపోతున్నాయి. ఆకాశంలో అక్కడక్కడ నక్షత్రాలు మినుకు మినుకుమంటున్నాయి.

ఇంక కొద్దిసేపటికి ఆ కొద్దివెలుగు కూడాపోయి పూర్తిగా చీకట్లు అలుముకుంటాయి. ఆ చీకటితోటే కోర్సోట్సేవ, ఖుపోస్రివులు లాభానోలో పరిగెత్తిస్తారు.

ఆఖరుకు చీకటిపడింది. నెవెస్కీ దళంవున్న ఆనవి అంచుకు రావడానికి వెరచి, జర్మనులు ఆటోమేటిక్ తుపాకులతో గుళ్ళవర్షం కురిపిస్తున్నారు.

గాయాలుతగిలి చాల బలహీనస్థితియందుండి యుండకపోతే, ఆ శీత కాలపు దీర్ఘరాత్రి నెవెస్కీకి ఎంతో వుత్సాహంగా వుండివుండును.

"తెల్లవారేటప్పటికి పూర్తిఅవచ్చు" అనుకుని, కొరోట్కోవు, సిడక్‌లు ఎక్కడవున్నారోగానీ, నిరాటంకంగా వార్తాలాపం సాగుతుందో లేదో ఆలోచించుకుంటూన్నాడు. వాడున్న దిక్కునుంచి తుపాకీచప్పుడు ఏమీ లేక పోవడంచేత, ఆ పొట్టిజానులు జర్మనుల కనుగప్పి జాగ్రత్తగా పురోగమిస్తున్నారని అనుకున్నాడు. బుర్యాయీవ్ అతనిని పిలిచేడు. వెంటనే నెవెస్కీ నుంచి సమాధానం రాకపోవడంచేత బుర్యాయీవ్ అతనిని బుజంపట్టుగుని వూపేడు.

"పీటర్ సెమ్యొనోవిచ్, చలికి కొంకరించుకుపోలేదుకదా?" అని అడిగేడు.

"లేదు సుఖంగావున్నాను"

"వాళ్లు నిన్ను ఎన్నిసార్లు పిలిచినా నీ దగ్గరనుంచి సమాధానం లేక పోవడంచేత, ఏమయేవోనని భయపడ్డాను"

"ఎవరు పిలుస్తున్నారు?"

"జర్మనులవైపునుంచి ఎవరో పిలుస్తున్నారు. బహుశః శుఖోవు అయి వుంటాడు. అదిగో విను మళ్ళీ పిలుస్తున్నాడు"

నిశ్శబ్దంగావున్నారు.

"ఏయ్, ఎవరక్కడ? నె-వె-స్కీ! లొంగిపో!" అన్న శుఖోవు కేక వినిపించింది

"సమాధానం యిద్దామా?" అని అడిగేడు బుర్యాయీవ్.

"వద్దు" అన్నాడు నెవెస్కీ రహస్యంగా. "మనం మాట్లాడి అనవ సరంగా మనంవున్న స్థలం వెల్లడించడం ఎందుకు? వాళ్ళని వెతకనీ"

ఎన్నికేకలువేసినా సమాధానం రాకపోవడంచేత, శుఖోవు మరికొంత మంది జర్మనులు పాకుతూ అడవిదగ్గరకు వస్తున్నారు. బుర్యాయీవ్ నెవె

స్కీని కొంతమేరం వెనక్కి తీసుకుపోయి, మరియొక కొత్తస్థానంనుంచి తన ఆటోమేటిక్‌తో మీదికివస్తూన్న జర్మనులమీదికి కాల్చేడు.

ఆ మంచుమీద విల విల ఎవరో తన్నుకున్న ధ్వని, మూలుగులు వినపడ్డాయి. కొంతసేపటికి నల్లటి నీడలమాదిరిగా వస్తూన్న జర్మనులు, కొయ్యబారి పడిపోయేరు.

“వెలుగులు, వెలుగులు వెయ్యండి!” అన్న సుఖోవు మాటలు వినపడ్డాయి.

“పీటర్ సెమ్యోనొవిచ్, ఏం చేద్దాం యిప్పుడు?” అని అడిగేడు బుర్యాయీవ్.

“ఆ వెలుగులు ఎల్లావుంటాయో చూద్దాం ప్రెండు” అన్నాడు సెవెస్కీ ప్రశాంతంగా.

“మిషా. ఇప్పుడు కాల్చు; గురితప్పకూడదు”

“కాలుస్తే తగిలితీరవలిసిందే” అన్నాడు బుర్యాయీవ్.

నది అవతలివొడ్డునుంచి కౌల్‌బార్స్ మాటలు వినబడుతూన్నాయి. జర్మనుభాషలో ఏదో అంటున్నాడు.

ఆ కటికచీకటిని చీల్చుకుని, పసుపు తెలుపు కలిసిన కాంతితో ఆకాశంలో ఏదో వెలుగు కనబడింది. క్రమంగా అది భూమిమీద పడిపోతూంటే మరియొకటి దానిస్థానం ఆక్రమిస్తూంది.

వెలుగులతో ఆప్రాంతమంతా పట్టపగలులాచేసి జర్మనులు అన్నివైపులనుంచి ఎదరకు కమ్ముకువస్తున్నారు. తనో, బుర్యాయీవో కాల్చిన తుపాకిధ్వని వినపడింది సెవెస్కీకి. ఆ తరువాత ఏం జరిగింది అతనికి తెలియదు. శరీరం స్వాధీనం తప్పింది.

ఆ వెలుగుల కాంతిలో స్పష్టంగా కనపడుతూన్న మంచుమీద, రక్తంతో తడిసిన తెల్లటిచొక్కాతోవున్న ఒక విగ్రహం కనపడుతూంది. శరీరంపై సగంభాగం మాత్రం తుపాకిని ఆనుకుని నిలబడివున్నట్లు కనపడుతూంది.

“అడిగో, వాడే!” అంటూ బోధారోవు, సుఖోవులు అరిచేరు. “ఏమీ అనుమానంలేదు. సెవెస్కీయే!”

"పట్టుకుని వూళ్ళోకి లాక్కురండి" అన్నాడు కాల్ బారస్. "ఓ యిల్లు అంటించి ప్రజల్ని అందర్ని అక్కడికి తీసుకురండి" మిగిలిన విషయాలు ఏవి ఎల్లాజరిగినా తనకి అవసరంలేనట్లు మొఖంమీది చిరుచెమటలు తుడుచుకుంటూ వూరివైపు తిరిగేడు.

నెవెస్కీ విగ్రహంలా అల్లాగే నిలబడివున్నాడు. క్రితంరోజు వుదయంవరకు తెల్లగావుండి ఇప్పుడు రక్తపుముద్దలతో అతనిచొక్కా చివరలు గాలికి అల్లలాడుతూన్నాయి. ముఖంమీదినుంచి రక్తం కొంచె కారి చివరకు గడ్డకట్టిపోయింది. మంచుతోను, గడ్డకట్టిన రక్తంతోను అతనిగడ్డము, చొక్కా రంగులు రంగులుగా వుంది.

కాని అతడు యింకా చచ్చిపోలేదు.

"పరిస్థితులన్నీ మళ్ళీ చక్కబడతాయి. మన నూతనజీవం మనకి వస్తుంది" అనే సంధ్యాయిచ్చేపాట అతని చెవులలో ధ్వనిస్తూన్నట్లుగావుంది. అంతులేని అడవులలోను పరిశాంతమైన నదులమీద, ఎటుచూచినా కనుచూపుమేర అంతులేని పచ్చికబయళ్ళమీద, సోవియట్ భూమి అంతటా అశేషజనం ఈ పాటనే పాడుతూన్నట్లుగా కళ్ళయెదుట స్ఫురించింది.

"మన జీవితంలోని ఆనందము, సుఖము మనకి తిరిగివస్తాయి. మన నాగరికతను నశింపలేరు. మన ఆత్మలకి. నాశానికి చావు అనేది లేనేలేదు"

పాట యింకా సాగుతూనేవుంది. ప్రకృతి కూడా నిశ్శబ్దంగా వింటూంది. నెవెస్కీ కూడా వింటున్నాడు. ఇంకెవ్వరూ లేరు. వారిద్దరే.

సిపాయిలు కేకలువేస్తూ దీపపుకాంతులు అతనిమీదికి ప్రసరింపచేస్తూ దగ్గిరికివచ్చేరు. కళ్ళుతెరిచి చూసేడు నెవెస్కీ.

అయిదుగురు మనుష్యులు మీదపడి పట్టుకుని లాక్కుపోయేరు అతనిని.

వూరిచివర యిల్లు అప్పుడే తగలబడుతూంది. ప్రజలు మనసులలో భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, వెనకనుంచి జర్మను సైనికులు తుపాకులతో పొడిచి తరుముతూంటే అక్కడికి చేరుతున్నారు. రావడానికి యిష్టంలేనివాళ్ళని సైనికులు సంప్రతాపుని ఈడ్చి లాక్కువస్తున్నారు.

కాలుతూన్న ఇంటిదగ్గరవున్న గోడకి జారవెట్టి నిలబెట్టేరు, నెవెస్కీ శరీరాన్ని. ప్రార్థిస్తూ మోకరిల్లేడా అన్నట్లు, నెమ్మదిగా మోకాళ్ళమీదకి వంగి ముందరికిపడిపోయేడు. రక్తంతో తడిసిన ముఖం మంచులో కూరుకుపోయింది.

స్త్రీలు హాహాకారాలు చేసేరు.

“నిశ్శబ్దం! లేవతియ్యండి వాణ్ణి” అని ఒక ఆఫీసరు ఆజ్ఞాపించేడు. “ఇతణ్ణి ఎవరు ఎరుగుదురు? ఎవరైనావుంటే ఎదరికి రండి”

చుట్టూవున్న జనంలోనుంచి, పాలిపోయిన ముఖంతో, పెదిమలు బిగబట్టి, బొఖారోవు ఎదరికివచ్చేడు. నెవెస్కీవైపు పరీక్షగా చూసి తలవూపేడు.

“ఇతను నెవెస్కీయే. అనుమానంలేదు.” అతని వెనకే—తద్దినంపెట్టే వాడి తమ్ముడిమల్లే శఖోవు వచ్చేడు.

“ జైలుముట్టుకుని ప్రమాణంచేసి చెపుతున్నాను—ఇతడు నెవెస్కీయే” టోపీతీసి చేతపట్టుకుని ఆఫీసరుకు వంగి సలాముచేసేడు.

“ఇంకా యెరిగినవాళ్ళు ఎవరైనా వున్నారా?” అని అడిగేడు కాల్బాన్స్. “వుంటే యెదరికివచ్చి చెప్పండి.” కేబుసుమూలలతో నెద తుకుచుకుంటూ కుబానీనికోలచి, గ్రామసమావేశాన్ని గురించి, నెవెస్కీని పట్టుకొని గుర్తించడాన్ని గురించి ఏకీవరాట్ తయారుచేస్తున్నాడు.

ప్రజలంతా నెవెస్కీని గుర్తుపట్టగలవారు, అతనితో పరిచయం వున్న వారు చాలమంది వున్నా యెవ్వరూ మాట్లాడలేదు.

అకస్మాత్తుగా ప్రజల వెనుకభాగంలో ఒకమూల సంచలనం బయలు దేరింది. స్త్రీలను తోసుకుంటూ దూసుకువస్తూ ఘాస్త్రగాత్రీస్తలు పావెల్ లోపలికివచ్చేడు. పాలిపోయి ముఖం భయంకరంగావుంది. సోర్బ్జాన్ లతో యుద్ధం జరుగుతూన్న ఆరోజంతా అతను ఒక్కడూ ఒక మూడవబడ్డిలో బంధింపబడ్డాడు, బొఖారోవు, శఖోవులచేత. కాపలాకూడా ఎవరూలేరు. ఎట్లాగయినా బయటపడాలని విప్రయత్నించేడు చివరకు ఇప్పటికి తప్పించుకు రాగలిగేడు.

“నెవెస్కీని నేను ఎరుగుదును”

"నువ్వా?" అన్నాడు కాల్ బాయ్స్ ఒక్క అడుగు వెనక్కి వేసి ఆశ్చర్యంగా "ఎవరునువ్వు?"

"నేను అనాధకొడుకుని! ...వాళ్ళు నన్ను దాచిపుంచేరు" అంటూ పావెల్ బొఘారోవు, శఖోవులకేసి చూపించేడు.

"హెర్ కెప్టెన్, తమకి చూపించడానికే వాణ్ణి దాచి అట్టేపెట్టేము" అన్నాడు యెదురకువచ్చి. "నెవెస్కీ కొడుకేనండీ వాడు"

"బాగుంది; బాగుంది; కానీ! అల్లాచూడు.........అతను నీ తండ్రేనా?" కాల్ బాయ్స్ అడిగేడు.

"చూడనవసరంలేదు. అతడు నాతండ్రి కాడు" అన్నాడు పావెల్ తాగివచ్చినవానికిమల్లే నిర్లక్ష్యంగా.

జనంలోనుంచి గుసగుసలు బయలుదేరేయి. ఒకరినొకరు తోసుకుని ముందుకు రాసాగేరు.

"కామ్రేడ్స్. నెవెస్కీ వీళ్ళకి దొరకకుండా తప్పించుకున్నాడు" అన్నాడు పావెల్.

"అరి వెధవా!" అన్నాడు ఆఫీసరు.

"ఏయ్, బొఘారోవు! శుఖోవు! వీడు ఎవడికొడుకు? ఎక్కడినుంచి వచ్చేడు! నిజంచెప్పండి!"

పావెల్ పరిస్థితుల తీవ్రత గుర్తించేడు. అతనిలోని పూర్వపు పిరికితనం మచ్చుకికూడా లేదు యిప్పుడు. మొండిధైర్యం, నిర్లక్ష్యం అతనిని పూర్తిగా ఆవహించేయి. చావుకోసం యెదురుచూస్తూ కూర్చోలేక అతిసాహసంతో మృత్యువుకి యెదురువెళ్ళేడు.

"ఒరేయ్, మట్టిబుర్రా. వాళ్ళు యింట్లో వున్నారురా!" అన్నాడు ఆఫీసరుతో.

"పావెల్, ఇలాంటి వెర్రివేషాలు వెయ్యకు!" అంటూ శుఖోవు ముందు అడ్డంవచ్చేడు.

"పోరా" అని పావెల్ నిర్లక్ష్యంగా చెయ్యివూపేడు.

“మేమంతా నెచెవెస్కీ పార్టిజాన్ దళంలోవాళ్ళమే” అకాస్మాత్తుగా అతని మనస్సుకి ఒక ఆలోచన స్ఫురించింది. “నేను — బోఘారోవు — శుఖోవు అందరం నెచెవెస్కీ ఏజంట్లుగా పనిచేస్తున్నాము. ఒరేయ్, జర్మన్ పందీ! ఈ విషయం నీ వెనవపేడబుర్రకి తట్టిందికాదు! నెచెవెస్కీ నీపని పడ తాడు, తొందరపడకు”

అంతవరకు బోఘారోవు, శుఖోవులు చేసిన ద్రోహానికి ప్రతిక్రియ చేస్తున్నామనే సంతృప్తి అతనికళ్ళలో ప్రతిఫలిస్తూంది. జర్మనులు ఆ నిని క్షమించేమని అనివున్నట్లయితే, నిలువునాకూలి చచ్చిపోతాడు అతను.

పావెల్ శుఖోవువైపు తిరిగి ఇవతలకిరమ్మని తలతో సంజ్ఞ చేసేడు.

“పావెల్, నీకు మతిపోయిందా, ఏమిటిది!” అంటున్నాడు. అంతలో జర్మను సైనికులు అతనిని రెండుజబ్బలు పట్టుకున్నారు.

అప్పటికప్పుడే బంధింపబడ్డ బోఘారోవు విస్తుపోయి చూస్తున్నాడు.

“ఏయ్, వెధవా!” కొల్‌బార్సు నోటినుంచి వెలువడ్డాయి. “తలుచుకోవడానికికూడా తగని కుత్సులు మీరు. అందరు ఒక్కటేరకం. పందులునయం మీకంటె. అందర్ని చంపి పారెయ్యాలి”

సన్నంగా, పొడుగుగా జువ్వలావున్న ఒక జర్మన్ కళ్ళజోడుగా అతనూ, గిఫాలున యెదుటికివచ్చి, బోఘారోవు చెవిలోంచి ఒక గుండు వద లేడు. తరువాత శుఖోవువైపుతిరిగి, తన ఆశ్చర్య ముఖంకేసిచూసి, అతనిని కూడా చంపేసేడు. అతని శరీరంమీదనుంచి దాటి పావెల్ దగ్గరికి వచ్చేడు.

చుట్టూవున్న మూక రెచ్చింది. ఎవ్వరూ మాట్లాడకపోయినా, వారి సకిలింపులలోను, గుప్పెళ్ళు ముడవడంలోను వారి మానసికోద్రేకం వెల్ల డవుతూంది.

అప్పుడే నెచే— ఒక్కసారి కళ్ళుతెరిచి చుట్టూవున్న జనంకేసి చూసేడు. అంతా నిశ్శబ్దం. అతని చూపులలో ఎందుకో కోపం వెలువడుతున్నట్లు ద్యోతకమవుతూంది. సాధారణంగా ఎవరైనా ఒక గొప్పవారి కోసం, మాటలు కాని జాగ్రత్తగా వినడానికి ఎల్లాగే పట్టాలని, కొంచెం ఓరగా చూస్తారు. అతను

నిరీక్షిస్తున్న కొలోట్స్కీవు తుపాకిచప్పుడు వినబడకపోవడంతో, చుట్టూవున్న వారిని తిరిగి మరొకసారి పరిశీలనగా చూసేడు. పావెల్ కనబడ్డాడు. నిర్జీవంగావున్న అతనికళ్ళలో నూతనకాంతి ప్రతిఫలించింది.

"బాగాజరిగింది!" అన్నాడు హీనస్వరంతో.

"ఇద్దరం ఒకేసారి చచ్చిపోదాం......ఒకే కుటుంబంలోవాళ్ళం... ఒక్కసారే వెళ్ళిపోదాం"

అతనికళ్ళలో నీళ్ళు గిఱ్ఱున తిరిగేయి.

హఠాత్తుగా పెద్దధ్వని వినిపించింది. వెంటనే పార్టిజాన్ల ఆటోమేటిక్ తుపాకులు కాలుస్తున్నధ్వని మరొకవైపునుంచి వినవచ్చింది. దగ్గరలో మళ్ళీ తుపాకులు పేలేయి. నెవెస్కీదగ్గరికి జనంరాకుండా గెంటుతూన్న జర్మనులు ప్రజల్ని వెళ్ళిపొమ్మని హెచ్చరిస్తున్నారు.

ప్రజలలో ఒక్కడుకూడా కదలలేదు.

"ఇదే ఆఖరుపర్యాయం! నీవు నెవెస్కీవేనా?" అని అడిగి పావెల్ వైపు తుపాకి బారుచేసేడు కార్ల్ బార్స్.

"కాదని ముందే చెప్పేను"

"నీ వుద్దేశం ఏమిటి, నెవెస్కీని మేము ఎరగం అనా?" అన్న కేకలు వచ్చేయి ప్రజలలోనుంచి. "హెర్ కెప్టెన్, నెవెస్కీ అదిగో అక్కడేవున్నాడు" అని తుపాకిచప్పుళ్ళు వినవస్తూన్నవైపు చూపించేరు. తుపాకులధ్వని అంతకంతకు హెచ్చుతూ దగ్గరకు వస్తూంది.

"నెవెస్కీ పార్టిజాన్లనుంచి నువ్వు అంతకంటె ఏమీ తెలుసుకోలేవు" అన్నాడు పావెల్. అకస్మాత్తుగా కార్ల్ బార్స్ రివాల్వరులో గుండు తగిలి పడిపోయేడు. చుట్టూవున్న సైనికులతో కార్ల్ బార్స్ ప్రజలలోనుంచి, దోవచేసుకొని హెడ్‌క్వార్టర్సుకి వెళ్ళిపోయేడు.

పావెల్ తల్లి పాదాలదగ్గర పడిపోయి రెండుచేతులలోను అతని కాళ్ళు చుట్టివేసేడు. చచ్చిపోతూ జీవితంలో అతను జీవితపరమావధి పొందేడు. పోరాటం అయితే చిన్నదే— అల్లాగే అతని జీవితంకూడాను.

ప్రతీకార జ్వాలలు

వణుకుతున్నా పావెల్ శరీరం క్రమంగా చల్లబడిపోయింది. చేతులు మాత్రం తండ్రికాళ్ళని చుట్టుకుని అలాగేవున్నాయి.

పావెల్ స్వతహాగా పిరికివాడు. ఈ చిక్కులలో తగులుకోకుండా ప్రశాంతంగా జీవితం గడపడానికి ఎంతో ప్రయత్నించేడు. కాని పర్యవసానం మరొకటైఅయింది.

తండ్రికాళ్ళదగ్గర ప్రాణాలువదిలి, తగినకొడుకు అనిపించుకున్నాడు. చచ్చిపోయేముందు ఆఖరిక్షణంవరకు బ్రతికి చేతనయినంతపని చేసేడు. చావు కోరితెచ్చుకున్నాడు; కాని పోయేటప్పుడుకూడా యిద్దరు దేశద్రోహుల్ని సమాజద్రోహుల్ని కూడా లాక్కుపోయి, వారసులకు తన ప్రతీకారం ముట్టచెప్పేడు......

ఇప్పుడు యుద్ధం ఊళ్ళోనే జరుగుతూంది. పార్టిజాన్ ఆటోమేటిక్ రైఫిళ్ళు ఇళ్ళవెనకకూడా మ్రోగుతున్నాయి.

కాని నెక్లీవ్, పావెల్ ల చుట్టూ మూగినజనం అలాగే నిలబడ్డారు. ఆఖరుకు ఒకడు అన్నాడు;

“ ఇలా, ఎందుకు నిలబడటం ?...ఎవరైనా కంబళి ఒకటి తీసుకురండి. ఇతనిని తీసుకుపోదాం ”

ఎవరో వచ్చి తొడుగుకొన్న పాతుగాటి కోటువిప్పి మంచుమీద పరిచేరు. భద్రంగా అతనిశరీరం లేవతీసి దానిమీద పడుకోబెట్టేరు.

“ ఆ ఆఫీసరుపుండే యింటికే నడవండి ”

“ యుద్ధం పూర్తి అవనీ ”

“ ఎందుకు ! ఇది మనకి కొత్తేమునా ! ”

* * * *

నికిటా కొనొట్కోవ్ ఊళ్ళో కొంతమంది యువకులతోపాటు ఇం టిలో పనిగట్టుకుని వచ్చేడు.

“ ఎలావున్నావు ? ” అని అడిగేడు ఎదురుగా కనిపించిన స్త్రీని.

“ చావు బ్రతుకులమీద వున్నాము, చాలాకష్టంగా యుంది ” అంటూ పక్కకి తప్పుకుని ఆమెకి దారియిచ్చేడు.

ప్ర తీ కా ర జ్వా ల లు

ఎదరికివెళ్ళి, రక్తహీనంగావున్న నెవెస్కీ ముఖంకేసిచూసి, అతని చెయ్యిపట్టుగుని మీదకివంగి చెవులోచెప్పేడు.

" పీటర్ సెమ్యనోవిచ్ నన్ను యెరుగుదువా ?......మనం నెగ్గేము"

నెవెస్కీ మాట్లాడలేదు. బహుశా ఆ మాటలుకూడా వినపడివుండవేమో అతనికి. కాని అకాత్తుగా అతనిముఖంలో మార్పు కలిగింది. అతిప్రయత్నంమీద నెమ్మదిగా కళ్ళువిప్పి చూసేడు. పెదవులమీద కొద్దిగా చిరునవ్వు వచ్చింది.

మరణశయ్యమీదవున్న వృద్ధవీరుని ఆకారం స్థిరంగా మనసులో నాటుకోనడానికి అల్లాగే మరికొంతసేపువుంచే బాగుండుననుకున్నాడు. కాని మనుష్యులకోసం కాలం ఆగుతుందా ! నెవెస్కీ నుదురుమీద చెయ్యి పెట్టిచూసేడు. అప్పటికే చల్లబడింది. చెయ్యి క్రిందపెట్టి వెళ్ళిపోయేడు.

గుమ్మందగ్గర ప్రజలు చూస్తున్నారు.

" ఎవరుమీరు ? " అని అడిగేడు కొరోట్కోవు.

" పార్టిజాన్ దళంలోచేరి, నెవెస్కీకోసం ప్రతీకారం తీసుకునేటందుకు వచ్చేము"

కొరోట్కోవు టోపీతీసి చేతపుచ్చుకున్నాడు.

" నెవెస్కీ కోసమా !......బాగానేవుంది...కాని మీ సర్వస్వం ధారపొయ్యాలి "

" తీసుకోండి...అవసరమయితే మా ప్రాణాలుకూడా యిచ్చేస్తాము"

" ఎటువంటి సుదినం ! "

* * * *

నటాలియాకి నెవెస్కీ మరణ వార్త చాలరోజులవరకు తెలియలేదు. ఎన్నిరోజులుచూసినా, ఎవర్ని అడిగినా లాభంలేకపోయింది. చిరపరిచితమైన స్వరం ఏదైనా వినబడుతుందేమోనని నటాలియా అనేకరాత్రులు నిద్రలేకుండా గడిపేది. ఎక్కడనూ రాలేదు.

ఆఖరుకు ఆమెకు ప్రాణం విసిగింది. తండ్రికామెండంగారే అలెక్సీని తీసుగుని వెళ్ళిపోవడానికి నిశ్చయించింది.

నూతన సంవత్సరం వచ్చింది. అడపాదడపా ప్రయాణ సన్నాహం చేస్తూంది. అతని శరీరారోగ్యం అంతకంతకు మెరుగవుతూంది. శైత్యం క్షీణించింది.

నటాలియా షుపోవ్ ఇంటికి వెళ్ళి కట్టా మెడ్డి తీసుకురావడానికి నిశ్చయించింది.

ఆ సాయంత్రమే బయలుదేరింది. బయట మనుష్యుల అలికిడి అయింది. ఆగింది. మూగాన వాసిల్లోవ్ కనిపించేడు. అతనిని కేకేస్తూనే [illegible] కాల్చడానికి సిద్ధంగా పట్టుకుని నిలబడింది. అతనుకూడా [illegible] చేత [illegible] నవ్వించేడు.

"విశేషాలేమిటి!"

"నటాలియా, చెడువార్త తీసుకువచ్చేను. [illegible] చచ్చిపోయేడు"

వణుకుతూన్న వేళ్ళతో పక్కనున్న పైన్ చెట్టు ఆగుతుందో లేదో అని కదిపిచూస్తూండగా అన్నట్టు పట్టుకుని, దానికి చేరబడింది.

"అతనో [illegible] ఒక్కసారిగా [illegible] పడ్డాడు. ఒక్కగంట ఆలస్యమయింది. లేకపోతేనా! అయినా ఫరవాలేదు — ఒక్క [illegible] కూడా దీసుకోకుండా చంపేసేరు" అన్నాడు వాసిల్లోవ్ ఉత్సాహంగా.

వెంటనే అక్కడ 18 మంది యువకులతో సమిష్టి వ్యవసాయ క్షేత్ర కులు దళంలో ఏమాత్రం ఆలస్యంగా చేరేరు కూడా చెప్పేడు.

"'సెవోక్‌ని చంపినందుకు పగతీర్చుకుంటాం,' అన్నారు వాళ్ళు. యెగొరోవోనుంచి 9 మంది, అక్సెన్స్కొయెనుంచి 15 మంది వచ్చేరు"

"ఊఁ...ఇంకా ఏమిటి......"

"మనవాళ్ళ [illegible] నీకు తెలియనిదేమిటి. వీలయింతవరకు తప్పుకు తిరగడానికి [illegible]. కాని, కర్తవ్యం తీరింతే ఒకసారి రంగంలోకి దిగేక ఇంక వెనక్కి [illegible] పెట్టరు. [illegible] మాట చెవినిపడగానే ప్రజలు [illegible] దళం ఏర్పరచమని అడుగుతూన్నారు"

"నువ్వు ఏమన్నావు?"

"నేను 'కార్లోట్టీవు వచ్చేవరకు ఆగండి మీకు ఆయుధాలు, తిండి విషయం చూడాలి; మిమ్మల్ని ఎవరెరుగుదురు' అన్నాను......ఏం అల్లా చూస్తున్నావు, నాకేసి"

"ఏమీలేదు"

"నీ ప్రయాణం ఎప్పటికి? నిన్ను, అల్జీని నేను తీసుకుపోయి దిగబెడతానంతే, భయంలేదు" అన్నాను.

తండ్రి మరణవార్త వినగానే కటారీనా మనస్సు చలించిపోయింది. ఆక్షణంవరకూ ఆమె తండ్రిలోనున్నదే, ఇచ్చిపోదామనుకుంటూ హృదయంలో వెలుగొందినదే, ఆ కోరిక ఆమెలోనుండి ప్రకోపించింది. ప్రతీకారవాంఛ రేకెత్తి మనిషిని ప్రోత్సహించింది. ఆమె యిప్పుడు పూర్వపు కటారీనా కాదు.

"ఎక్కడికిపోయింది నాకు వెళ్ళడానికి?" అని అడిగింది. "తండ్రిని విడిచి వెళ్ళడానికి నాకు చేతనవుతుందేమో. స్వంతయిల్లువదిలి పారిపోతానా?"

"నువ్వు చెప్పింది నిజమే కాని.........పోయిన తండ్రి తిరిగిరాడు. నీ సుఖం నీవు చూసుకోవద్దా!"

"చాల్లే, ఫ్రాయిన్డో. నేను లేనిదే మీరు ఏం చెయ్యగలరు? సప్లయిలు అన్నీ ఎక్కడున్నాయో నాకేగాని ఎవ్వరికి తెలియదు"

"అదీ నిజమేననుకో"

"మనం ఒక్క క్షణంకూడా వృధాచెయ్యకూడదు. నువ్వు వెళ్ళి లక్ష్మి సాయంత్రానికి అందర్నీ చేరి జోనాయితో కాలానికి రమ్మని చెప్పు. కార్లోట్టీవు కోసం ఎవరినైనా పంపాలి"

"అది అంత పెద్దపనికాదు కాని, ఆయుధాలు ఏవీ?"

"కావలసినన్ని వున్నాయి"

"తిండిమాట ఏమిటి?"

"తిండికీ లోటులేదు"

"తొందరపడకు. మళ్ళీ ఆలోచించుకో. వెళ్ళిపోవలసివుంటే నేను తీసుకువెళతాను. ఏమంటావు?......అదే తుదినిశ్చయమా ?"

"నీతో బాహాటానికి నాకు తీరిక లేదు" అని మైన్ పెట్టుమీద చరి చిందిది. "అంతా ఆలోచించి చెప్పినదే అది" అని వెనక తిరిగింది.

"లక్ష్మివారమేనా !"

"ఆ"

"మధ్యాహ్నమా"

"అవును"

మంచుతుపాను చెలరేగింది. ఆకాశమంతా మసకమసకం అయిపోయింది. మంచు వొంటికి తగులుతే సూదులతో గుచ్చినట్లు బాధ పెడుతూంది. తుపాను ఉద్రుతం అంతకంతకు హెచ్చింది.

"ఒక్కసారి ఆగు...తుపాను గురించి అరిచే పాటేమ ఏమిటది?" అని కొరోట్యేవు నవంబరు విప్లవపు 'శిలఫ్రాంతంలోని' పాటను జ్ఞప్తికి తెచ్చుకోడానికి ప్రయత్నించింది.

"తుపానునిసరే...కాదు, అదికాదు. కాని చాలాబాగా పాటేది 'నీవు రెక్కలమీద కొనిపొమ్మన్నా' అదేగాదు పోనీలే ఏదో ఒకటి"

మంచులో జారుతూ కొండమీద యింటికి చేరింది. అలెక్స్ గుమ్మంలో నిలబడివున్నాడు.

"అంతా విన్నావా నువ్వు ?" అని అడిగింది. సమాధానం యివ్వకుండా ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"నటాలియా, నిన్ను నేను పూర్తిగా అర్థంచేసుకున్నాను. బందువంటి [illegible]మంటూంటే నీ స్వాతంత్ర్యం గుర్తించగలను. ఎంతమంది నవ్వుతున్నా అందులో నీ వదన్నవనికూడా పోగొట్టుకోలేను. నన్ను యిక్కడే ప్రతిష్ఠించడానికి నన్ను యించేవని కోరుకున్నాను"

"ఆలోక్, అంతకంటె గత్యంతరం లేదు" వారి యిద్దరి పరిస్థితిని అతనితో ఆలోచించకుండా తనే నిశ్చయించేసినందుకు క్షమాపణ వేడుకుంటున్నట్లుగా అంది.

"క్షమించు. అంతకంటె చేసేది ఏమీలేదు. మా కుటుంబానికంతటికీ యిప్పుడు నీ సహాయం మినహా లేదు"

ఆలోక్ ఆమెకేసి దయగా చూసేడు. "మంచులో నిలబడ్డావు, జలుబు చేస్తుంది, త్వరగా లోపలికి రా, మాధు"

లోపలికి వెళ్ళేముందు బయటంతా జాగ్రత్తగా పరిశీలించి చూసింది. మంచు సన్నంగా కురుస్తోంది. చెట్లన్నీ గాలితాకిడికి వూగిపోతున్నాయి. తండ్రి, అన్న జైలుపాలై పోయినందుకు ఆమె హృదయంలోకూడా పెను తుపాను రేగింది.





మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPL A113B194
పుస్తకం పేరు	[illegible]
తారీఖు	30/10/24
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	123
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	C/1, BC
లేని పేజీలు	10
తయారు చేసినది	Sumitha
పేజీలు విడదీసినది	Sushmitha
స్కాన్ చేసినది	Sandhya
పరీక్ష చేసినది	prathyusha
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good